**Website:** www.saravanabhavan.co.uk **Email:** hsblondon@saravanabhavan.co.uk **Website:** www.saravanabhavan.com

INDIA | U.A.E | U.S.A | U.K | CANADA | FRANCE | MALAYSIA | SINGAPORE | BAHRAIN | OMAN | QATAR | KUWAIT | GERMANY

Cakes & Treats
Enjoy the Moment...



## BESPOKE CAKE SPECIALISTS

For Birthdays, Weddings and All Your Special celebrations.

20 Kingsley Road,
Hounslow East, TW3 1NP

020 8572 7722

cakesandtreats4u@gmail.com

cakesandtreatsuk/

# HESTON SCAFFOLDING AND CONSTRUCTION LTD

- Planning
- Design
- New Build
- Extensions
- Loft Conversions
- K Rendering

07578426726 - 07878410676
Sukhsingh2405@gmail.com

**All Sizes of Domestic & Commercial Scaffolding Solutions.**






HDFC
WITH YOU, RIGHT THROUGH

The key to your home in India is with us.

Your dream of owning a home in your homeland comes true with HDFC. Talk to us at our **Trafalgar Square office,** our expertise will help you to take the right decision and fulfill all your requirements of owning a home back in India.

HDFC HOME LOANS
*apni jagah banao*

**403, Northumberland Avenue, Trafalgar Square, London – WC2N 5BW Tel: +44 (0) 20 7872 5542/45/47/62 Email: hdfclondon@hdfc.com**

**Disclaimer:** Please note that the contents herein are for informative purposes only for NRI's/PIO's/OCI's and do not constitute or purport to constitute any form of advice, recommendation or offer or invitation to offer or inducement or solicitation to buy or sell, or subscribe for any property/product/s and/or loan or financial activity by HDFC Ltd., London Branch and/or HDFC Ltd. having its Registered Office at Ramon House, HT Parekh Marg, 169, Backbay Reclamation, Churchgate, Mumbai 400 020, India. *Terms and conditions apply.* CIN:L70100MH1977PLC019916.

NETWORK HDFC1651-15

# Sathyam
supermarket

2-3 Central Parade,
Ley street, Ilford, IG2 7DE
www.sathyamlocal.com
order@sathyamlocal.com

**020 8518 3355**

**Fresh vegetables, Fruits,**
**Asian groceries - all brands**
**Butchery & Fresh Fish**

Free Marked Customer Parking
Bays at rear

## SPECIAL DISCOUNT FOR TAL MEMBERS

*Please collect Club Card from TAL / Sathyam




*Conditions apply

- **Total Property Management**
- **Residential Lettings**
- **Residential Sales**
- **Mortgages & Protection**

# Josh
Properties





5 Central Parade, Ley street, Ilford, IG2 7DE
020 8518 0444 • www.joshproperties.co.uk
lettings@joshproperties.co.uk | sales@joshproperties.co.uk



# రామ్ మిరియాల

## ఆధునిక తెలుగు ఫోక్‌కు స్వరం

రామ్ మిరియాల తెలుగు సంగీత రంగంలో తనదైన ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ప్రాచీన ప్రజల పాటలను ఆధునిక బీట్స్‌తో కలిపి, సామాజిక సందేశాలతో నిండి ఉన్న పాటలతో కొత్త ధోరణిని ఏర్పరచారు. రేడియో జాకీగా కెరీర్ ప్రారంభించిన ఆయన, తర్వాత ప్రకటనల రంగంలో పనిచేసి చివరకు చౌరాస్తా అనే బృందాన్ని స్థాపించారు. ఈ బృందం రా సంగీతం, జనభావాలను ప్రతిబింబించే పాటలతో యువతలో విపరీతంగా ప్రాచుర్యం పొందింది.

చౌరాస్తా పాటలు యూట్యూబ్‌లో వైరల్ కావడం ద్వారా సినిమారంగం కూడా ఆయన ప్రతిభను గుర్తించింది. ప్రాంతీయ భాష, పల్లెటూరి వాద్యాలు, సాధారణ జీవితం నుంచి వచ్చిన కథనాలను మిళితం చేస్తూ వినోదాత్మకంగా మారుస్తూ పాటలు రాశారు.

'జాతిరత్నాలు'లోని 'చిట్టి' లాంటి హిట్స్‌తో సినీ రంగంలో కూడా ఆయన గొప్ప గుర్తింపు పొందారు. క్రమంగా ప్రముఖ సంగీత దర్శకుడిగా మారినా, తన మూలాలకు నమ్మకంగా ఉండటం ద్వారా ప్రజల మనసులు గెలుచుకున్నారు.

అందుకే రామ్ మిరియాల పాటలు వినడానికి మాత్రమే కాదు, భావాలను, భావోద్వేగాలను అనుభవించడానికి మార్గం అవుతాయి.

KINGS™
PREMIUM PICKLES
FEEL THE Royal TASTE




VEG & NON-VEG
PICKLES

Available Now in UK

Our Certifications
FDA REGESTERED
HALAL
CERTIFIED ISO 22000:2018 COMPANY
HACCP CERTIFIED
fssai 13622013001081

REACH US ON

www.kingspremiumpickles.com

Whatsapp Orders
INDIA +91 9991 299 299
USA +1 571-523-8494
UK +44 79279 67899

Follow us on: kingspremiumpickles



# భానుశ్రీ రెడ్డి

## యాంకర్

భానుశ్రీ రెడ్డి గారు తెలుగుతెర పైన విరిసిన, వెలుగుతున్న మంచి తెలుగు తార. 2016 లో తన నటనా జీవితాన్ని మొదలు పెట్టిన ఆమె 30 కి పైగా సినిమాలు, 150 కి పైగా ప్రదర్శనలతో తెలుగు సినిమా, టీవీ రంగాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి తెలుగు వారి అభిమానాన్ని పొందారు.నటిగా, యాంకర్ గా, రంగ ప్రదర్శనల్లోనూ తన ప్రతిభను చాటుతూ ముందుకు వెళుతున్నారు.

అనేక తెలుగు సినిమాల్లో కథానాయికగా తన నటనతో ఆకట్టుకున్నారు. ఉదాహరణకి: బాహుబలి, కాటమరాయుడు, యెవడు, నల్లమల, EMI, బ్రేకింగ్ న్యూస్, కలశ ...
ఆలాగే స్టేజి షోస్ లొ ప్రపంచ వ్యాప్తంగా అమెరికా, ఆస్ట్రేలియా, యు కె ఇలా అనేక దేశాల్లో ప్రదర్శనలిచ్చారు. టీవీ రంగంలో, అదిరింది, ఫామిలీ స్టార్ షో, బిగ్ బాస్, నీతోనే డాన్స్ షో, జబర్దస్త్, కాష్ ఇలా అనేక షోస్ లో తెలుగు వారికి సుపరిచితులు.

వారు మన తాల్ ఉగాది వేడుకలకు యాంకర్ గా వ్యవహరించడం చాలా సంతోషదాయకం. తన అందచందాలతో, మాటలతో మన ఉగాది వేడుకలకు మరింత  శోభనివ్వగలరనడంలో సందేహం లేదు. లండన్ తెలుగు వారందరు భానుశ్రీ గారిని చూడటానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

VIREKA™
GROUP OF COMPANIES

NAMASTE INDIA
TO CELEBRATE

WWW.NAMASTEINDIA.LONDON



# Writing in a Second Language

- Hema Macherla

Writing in a second language. What does it entail?

In today's world, and for many reasons, many people are opting to leave their home country and embark on a new life in a foreign land. But one burning question remains: what tools do they use to convey the hurdles they encounter, express their unique voices, advocate for themselves, and effectively communicate their identity to connect with their new communities? I think, one of the most effective tools to connect different communities through communication and conveying messages is to write in the second language.

To begin with, the question is whether writing in a second language can be a daunting task.
Of course, it is. Many people agree that expressing yourself in a different language, claim that to begin to write in a second language can be a daunting task and the biggest challenge in anyone's life. The difficulty comes when constructing sentences properly and colloquially. It is not only just words, but one also needs to become familiar with the people, the customs, and the ways of life. Then only you will have the advantage of being able to compare the two cultures and write about both - their similarities and differences.

A few may argue why one should take the difficult challenge of writing in a second language when one can write in one's language.

I was also asked this question many times. Yes, one can write in one's native language but there could be many reasons and benefits to writing in a second language. However, I could only speak from my experience. The themes, or topics, especially of my first book, demanded to reach not only Indian communities but also the British. There are fourteen different languages in India. The only universal language for us is English. So, despite my limited vocabulary and poor sentence construction, I plucked up the courage to write it in English.

A further point they make is that the thoughts in the original language can't be effectively translated when it is done word for word. One needs to write from scratch in a language that isn't native tongue.
To me, this makes sense because, when translating, it's important to consider different perspectives. However, when it comes to creative writing, things can get a little tricky.

For example, when I was working on my first novel, I tried to translate word for word from Telugu to English in my head but pretty soon I realised that this approach wasn't working. I was missing too many cultural nuances and there were too many inconsistencies. So, I started to practice thinking in English as I wrote. Even then, it wasn't easy, far from it. You need to understand that you are learning much more than a new language. You are learning a whole new culture and must adapt your writing to incorporate that knowledge. Writing is not just about words. It's about words that reflect a whole range of cultural perceptions, ideas, and ways of behaving.

You may lose your culture and authenticity while writing in a second language is another counter argument.

I don't think that happens. No one will lose their culture or authenticity. It always remains with us no matter in what language we write.
Furthermore, it opens new avenues for the writer to explore ways of life and to write about the best of both worlds. The language of human feelings and stories is universal too.

What is the role of considering both perspectives and writing in translation?
It is important to consider both perspectives and writing in translation of course has its place. In terms of creative writing, my experience was approaching this in two ways. Firstly, understanding the cultural elements and learning the related colloquial language to give the story authenticity. Secondly, stick with simplicity and brevity. In my case, the dictionary and thesaurus both became my best friends. We need to take care with tenses and prepositions - common areas where we, non-native English writers may make errors. In the end, I am sure it is worth writing in a second language.

Having said this, once you master the art of writing in both languages, it becomes second nature to write in a second language.
Ultimately, the key is to discover your unique voice, be original, and write in a second language. It may be difficult, but it isn't impossible.

# Enduring

- Surya Enjam

"Arnav, get up… Arnav!"

Her voice sharpens, cutting through the morning quiet. Outside, rain taps gently against the window. A lawnmower hums from the neighbour's garden, its rhythmic drone blending with distant bird chatter.

Arnav, eleven years old and dreading another day of preparation for his grammar school entrance exam, groans. One eye peeks open. Mum looms over him. He turns, buries his face into the pillow. Maybe if he stays still, she'll think he's vanished.

Two taps on his shoulder. "Look at me. You have maths tuition at nine."

"Uhh…"

She picks up his alarm clock, winds it back, then forward. The wretched beep shatters his dream of scoring the winning goal against Oakwood Primary. The distant barking of a dog adds to his misery.

He stumbles to the bathroom, slams the door. The chill of the tiled floor seeps through his socks. Water runs from the tap, the pipe groaning slightly as it does.

"Brush your teeth! And—" Tap on. Tap off. Face wet. He slumps in front of Dad's laptop, the screen's glow the only light in the dim room. The aroma of fried onions drifts in from the kitchen, clashing with the damp morning air sneaking in through the window left ajar.

"Come downstairs, I'll make dosa," Mum warns.

"Mum…" He gestures. Bring it here.

She exhales. "Fine. But remember, your swimming is at 10:15." She checks her watch, the ticking second-hand loud in the quiet house.

He doesn't react. Click. Zoom opens. Minimise. His fingers find his favourite game's controls. Footsteps fade downstairs. Then: voices.

Louder this time. Sharper.

"Why didn't you charge the car?" Mum.

"I thought you did." Dad.

"We've got 5% battery! Swimming, taekwondo, birthday party—how are we going to manage?"

"Let me check.."

"Always checking. Never acting. Never fixing anything!"

A thud, then a sharp crack. Dad throws the TV remote hard against the far wall in the lounge. The plastic shatters. Arnav hears the pieces scatter across the floor.

Silence. Then Mum's voice, quieter but cutting. "Real mature."

Arnav grips his pencil too tightly, his knuckles whitening. His pulse drums in his ears. Thump. He taps the pencil on the table. Thump. Thump. Thump. Maybe if he broke something, too—something small, something silent—he could fight back in his own way.

His fingers press harder. Snap.

A sharp pain.

The pencil's lead snaps into his palm. A slow, warm trickle of blood seeps out. Drop by drop.

He stares at it.

For a moment, the house vanishes. The argument downstairs, the rain outside, the glowing screen—they all blur into the background. It's just him and the wound. His wound. His own small rebellion.

A moment later, Teacher Varsha's voice crackles through the weak connection. "Good morning, Arnav. Are you there?"

Click. He turns on his Zoom camera.

Arnav lifts his bloodied right hand into the camera frame, watching the red streak down his fingers.

A sharp intake of breath from Varsha. Then, a softer, concerned voice:

"Arnav! What happened?" He doesn't answer.

"Beta," she says gently, "please go to your mother and get that cleaned first."

Arnav doesn't move. The rain outside thickens, drumming harder against the glass. The smell of dosa turns heavy, almost burnt.

The weekend begins. Again. But this time, Arnav breaks it with his blood.



- రవికిషోర్ పెంట్రాల
లాంగ్లీ, యు.కె.




మంచి నడతకు శక్తినివ్వు
కలల వయసుకు నింగినివ్వు
బెరుకు సొగసుకు ధైర్యమివ్వు
గడుసు మొరటుని బెదరనివ్వు!

బక్కప్రాణికి ఆయువివ్వు
పదును చేనుకు పంటనివ్వు
మకిలి మేనుకు బుద్ధినివ్వు
మంచి మనిషికి మేథనివ్వు!

సంశయ బ్రతుకుకు దారినివ్వు
ఒంటరి నడకకు తోడునివ్వు
బడుగు హెచ్చునకు నిచ్చెనవ్వు
తలచిన గమ్యం చేరనివ్వు!

ఎదద కలతలని తరగనివ్వు
మనసు మమతలని పెరగనివ్వు
ఎదల వగపులని తొలగనివ్వు
జనుల సమతలని ఎదగనివ్వు

ఆపన్నుల కన్నీటికి కట్టవవ్వు
సౌభాగ్యాల ఆనందపు సంద్రమవ్వు
ముంచుకొచ్చు ప్రళయాలే భస్మమవ్వు
సౌజన్యుల జీవితాలు ప్రదీప్తమవ్వు!

# చిత్తకన్నె

- సాహితి
యునైటెడ్ కింగ్‌డమ్

జోరుగా, హోరుగా అలరిస్తోంది
జలకన్నియ మేఘమాల
సిగగంగ ముడువీడి,
దివిని భువిని
ముత్యాల సరాలతో ముడివేస్తూ,
తడిపేస్తూ జలజల జారుతూంది.

నిండిన నీటి గుంటలలో,
తప్పతాగిన కప్పలు
జలకాలాడుతూ పిట్టలు,
పటపటా తాటాకుల చప్పుళ్ళు
విరిగి తెప్పలుగా తేలుతూ ఆకులు

చిత్తడిగా మారిన నేల,
గుభాళింపు మెత్తటి మట్టి
నోరెండిన విత్తుల దాహం తీరుస్తూ,
ధారాపాతంగా జల్లులు
జీవం పోసుకుంటూ
చుక్కల పమిట చాటు
పురిటి బిడ్డలుగా మొలకలు

చెలి పన్నీటి హస్తం పట్టుకుని
చైత్రరథాన్ని స్వారి చేస్తూంది
వసంతరాణి భూకళ్యాణి!

# యుగాది

చైత్రమాస కోకిలమ్మ - కూజితాల సరాగాలు
ముత్యమల్లె మెరిసిపోయె - వేపపూత సోయగాలు
తీపి చేదు పులుపుకార - ముప్పు వగరు మిశ్రమాలు

లేతమావి తోరణాలు - తెలుగుదనపు ఆనవాలు
గారెబూరె దప్పళాలు - నోరు ఊరె పాయసాలు
పెద్ద చిన్న పేద గొప్ప - తేడాలేని సంబరాలు

పంచాంగ శ్రవణాలు - విశ్వావసు తెచ్చు సంతసాలు
వానజల్లు పుడమిజేర - అన్నదాత పరవశాలు
తొలిపండుగ ఎగరవేయు - భవిత విజయ కేతనాలు

- లక్ష్మి రామచంద్రుని
ఇండియా.

**ఈ యుగాది చింతదీర్చి చెంతజేర్చు వసంతాలు!!**

# క్రాంతి కిరణం

- డా॥ మూర్తి జొన్నలగడ్డ
సౌత్‌పోర్టు, యునైటెడ్ కింగ్‌డమ్



ఉక్కు పిడికిలి వేళ్ళ సందుల్లోంచి
జాలువారిని ప్రాత:కిరణం నీకు తెలీలేదూ?
జొనులే నువ్వు కళ్ళు తెరిచేసరికి అది
చరిత్ర పుటల్లో సిరా చుక్కైపోయింది

ఆ సమయంలో నువ్వుకూడా
కళ్ళు తెరిచి ఉండుంటే బాగుండేది
నీ శక్తి నీకు తెలీదు కానీ
నీ లాంటి వేల మంది కళ్ళల్లో

ప్రతిఫలించిన ఆ వెలుగు కిరణం
వాడిగా వేడిగా ఉక్కు పిడికిళ్ళను
ఊకలాగ దహించి వెయ్యడం
కూడలిలో శిలనై నిలిచిన నేను

తరతరాలుగా చూస్తూనే ఉన్నాను
తళుక్కుమన్న నవాల్నీయ్ లాగానే
ఒకనాడు నేనూ ఒక పిడికిలి నుండి
బయటపడ్డ కాంతి పుంజాన్నే

అరచేయితో సూర్యోదయాన్ని ఆపేదెవరు?
వెలుగు చూడలేక చెయ్యి అడ్డు పెట్టుకున్న
చీకటి మూకను చూసి నువ్వు బెదరకు
అందమైన ఆ వెలుగు మనందరి కొరకూ!

# వసంత ఋతువు

- సి. జానకి



ఇది వసంత ఋతువని
వన్నెలెన్నో విరబూసి,
ప్రతి కొమ్మ ప్రతి రెమ్మ పరవశించి
వెదజల్లెను పరిమళములు!!

కొమ్మ మాటున కోయిలమ్మ
కొసరి కొసరి కూసిందమ్మ
గూటిలోని గోరువంక
పరువశించి పలికిందమ్మ!!

చిరుగాలికి ఎండుటాకులు
గలగలమని సవ్వడి చేసెనమ్మ
చల్లగాలికి ఏటి అలలు
కదలి నాట్యమాడేనమ్మ!!

అకాశమార్గాన జంట పక్షులు
బారుబారులుగ సాగేనమ్మ
అహో ఏమి ప్రకృతి సౌందర్యమని
సాగలేక భానుడు ఆగిఆగి చూస్తాదమ్మ!! 2 !!
తొందరున్న జాబిలమ్మ తొంగి తొంగి చూసిందమ్మ!!

# ఉగాది వస్తోంది..

- రాజేష్ తోలేటి



వెన్నెల రేయిలో, వెలుగుల నీడలో...
పువ్వుల పరిమళం, గాలిలో తేలుతూ....
చిరునవ్వుల సవ్వడి, హృదయం నింపుతూ...
జీవిత మధురిమ, ఆనందం పంచుతూ...
నదులు ప్రవాహం, పాటలు పాడుతూ...
కొండల శిఖరాలు, ఆకాశం తాకుతూ...
పక్షుల కిలకిలలు, ఉదయం పలుకరిస్తూ...
సూర్యుని కిరణాలు, చీకటిని తరిమేస్తూ...
స్నేహ బంధం, జీవితం నిలుపుతూ...
కలల ప్రపంచం, మనసును దోచుతూ...
జ్ఞాపకాల మధురిమ, మనలను కలుపుతూ...
శాంతి సందేశం, లోకాన్ని నింపుతూ...
సహన గుణం, మనలను మారుస్తూ...
కరుణా హృదయం, అందరినీ చేర్చుతూ...
ఆశల దీపం, భవిష్యత్తు చూపిస్తూ...
నమ్మకం బలం, గమ్యం చేరుస్తూ...
కాలం ప్రవాహం, కథలు చెబుతూ...

ఉగాది
వస్తోంది..

# ఉగాది ఉషస్సు

'ఋతువులరాణి' ఆగమనం
ప్రకృతిలో ప్రభవించె సుమధుర పరిమళం.
చిగురుటాకులలో పుట్టె చిద్విలాసం..
మనిషి తనువులను తట్టె మానసికోల్లాసం.
కుసుమాల మనసుల్లో.. పరిఢవిల్లిన పరిమళం
ప్రకృతి హృదయాల్లో.. ప్రజ్వరిల్లిన ఆనందతాండవం
చైత్ర శుద్ధమా ఇది? చైతన్యపు సిద్ధ రూపమా?
ఏ ఏటికాయేడు వింతైన అనుభవాలు,
లోతైన అనుభూతులు.
అవునవును.. జీవితమంటే అనుభవాల సంగమమే !
సందేహమేముంది అందులో!?

విజయాలు 'తీయ'గా నను పలకరించినా..
అనుభవాల మలుపులు 'పులుపు'లై నాలో పులకరించినా,
అహం'కారం'తో అలుపెరగని పోరాటం నే కొనసాగించినా..
నిరాశ, నిస్పృహలు 'చేదు' అనుభవాలనే మిగిల్చినా,
చెక్కుచెదరలేదెన్నడూ నేను.
బతుకు సంద్రంలో రుచిచూసిన 'ఉప్పు'దనాన్ని విసర్జించలేదెప్పుడూ
జీవితాన అది సమతుల్యతా సాధనమని స్వీకరించడం తప్ప.
పొగరులోని 'వగరు'ని సైతం నే ఒడిసి పట్టుకున్నా
జీవితాన అదీ నూత్న ప్రారంభ సూచికని.

సరిగ్గా ఇలాంటి షడ్రుచుల సమ్మేళనమే
నేడు నాకు ఆహ్వానం పలుకుతోంది.
'ఉగాది ఉషస్సు'లో ఊయలూగమంటోంది.
జగాన వెలుగుకాంతులను ప్రసరించమంటోంది.
విశ్వాన వెలుగొందే శక్తిగా.. అదే ...
'విశ్వావసు' గా అవతరించమంటోంది.



- మొరుమూరి శేషాచారి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయిత
గుంటూరు. ఇండియా



- కౌండిన్య
రమేష్ కలవల

# రామచిలక

సూర్యోదయ సమయం. ఎర్రటి సూరీడు కిరణాలు పచ్చటి పైర్ల పక్కన ఉన్న కాలవ నీళ్ళలో పడుతూ బంగారంలా మెరుస్తూ కన బడుతున్నయి. ఆ గట్టు పైన, చుట్టుపక్క పరిసరాల్లో పెరిగిన లేత గడ్డి కోస్తున్నాడు రంగడు. తన కట్టల్లో వెతికినా ఒక్క ముదురు గడ్డి కనబడదు. ఆకోసిన గడ్డిని ఓ మూట కట్టి, ఆ దగ్గర్లో ఉన్న బావిలో మొహం కడుక్కొని గడ్డి మూటని నెత్తిమీద పెట్టుకొని బయలుదేరాడు.

ఆ ఊర్లో రామాలయం ప్రక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో గడ్డి రాసులుగా పోసి అమ్ముతారు. రంగడు తప్ప మిగతా అమ్మే వారంతా అక్కడ ఆడవాళ్ళే. ఈ పని నీకెందుకయ్యా అంటూ అక్కడ ఉన్న వాళ్ళు ఎగతాళి చేసినా పట్టించుకోకుండా రోజూ అక్కడ కూర్చుంటాడు. డబ్బులు ఎంత ఇస్తే అంత తీసుకొని పొలం పనులకోసం బయలుదేరుతాడు. కనీసం తన బీడీలకు అయినా పనికి వస్తాయని ఇలా చేస్తుంటాడు రంగడు. ఆరోజు తను అమ్మిన గడ్డి తీసుకెళ్ళి యజమాని బండిలో పెట్టి పొలం పనికి బయలు దేరాడు. దారిలో ఆగి బడ్డీ కొట్టులో బీడీలు కొనుక్కొని ప్రక్కనేవున్న పురికొసతో బీడీ వెలిగించి తన పనికి బయలుదేరాడు.

దారిలో కనకాంగి ఎదురై, నెత్తినఉన్న బుట్టదించి, చీర సరిచేసుకుంది "ఏంది మావా ! పొలం పనికా? అంది. కాదే పట్నం పోయి ఏ ఉద్యోగమో వెతుక్కుందామని బయలుదేరాను." అన్నాడు వెటకారంగా "నన్నొదిలి ఏ ఊరు ఎల్లమాకు మావా" అంటూ "బీడీ కాల్చితే నా మీద ఒట్టు " అంది. సగం కాల్చింది ఆ ప్రక్కన కాల్వలోకి విసిరాడు ఇందా, ఓ నాలుగు జాంపళ్ళు తీసుకో" అంటూ దోరగా ఉన్నవి ఏరి ఇవ్వబోయింది. "రెండు చాల్లేవే..." అంటూ తోసి సిగ్గుపడుతూ బయ లుదేరుతూ నను కట్టుకుంటే కట్నం క్రింద మీ గౌరిని ఇస్తానన్నాడు. ఇక నీ ఇష్టం. ఈ పొలం పనులు మానేసి పాలు వ్యాపారం చేసుకొని బతకవచ్చు" అంది. 'చూద్దాంలేవే' అంటూ ముందుకు నడిచాడు. ఇద్దరూ ఒకరినొకరు మరొకసారి చూసుకొని ఎవరిదారిన వారు బయలుదేరారు.

రంగడు కనకాంగిని తలచుకుంటూ పొలం చేరుకున్నాడు. సాయంత్రం పని ముగించుకుని ఆ బావి దగ్గర మొహం కడుక్కొని తన కండువా తీసాడు. కనకాంగి ఇచ్చిన పళ్ళు తినలేదు. వాటిని కూడా నీళ్ళతో కడిగి ఆ గట్టు వైపుకు నడిచాడు. తన కాలు పడే లోగా లేత పచ్చగడ్డిమీద అదే రంగులో పడి ఉన్న రామ చిలకని చూశాడు. చేతిలో ఉన్నపళ్ళను మళ్ళీ కండువాలోకట్టి రెండుచేతులతో జాగ్రత్తగా ఆ రామచిలకని తీసి బావి దగ్గరకు తీసుకు వెళ్ళాడు. దోసిళ్ళతో నీరు త్రాగించి తనతో ఇంటికి తీసుకువెళ్లాడు.

తన గదిలో ఉంచి తన దగ్గర ఉన్న జామకాయలు ఉంచి, అలసిన ఒంటితో అక్కడ ఉన్న మంచం మీద వాలాడు. తెల్లారి లేచి చూసే సరికి తన గది చిందర వందర చేసింది. ఆరోజు సాయంత్రం పని నుండి తిరిగి వస్తూ ఒక పంజరాన్ని కొని తీసుకువచ్చాడు. తనలో ఒక్కోసారి పొలానికి ఆ పంజరంతో తీసుకువెళ్ళేవాడు. ఒక్కోరోజు కనకాంగి ఎదురుపడితే తనతో తీసుకువెళ్ళేది. ఇద్దరి పేర్లు ముద్దుగా పలకడం నేర్చుకుంది. రంగడు కనకాంగి పేరు పలికించుకొని మురిసిపోయేవాడు.

రోజూ ఎదురొచ్చే కనకాంగి రెండు రోజులుగా ఎదురుపడలేదు. ఆ రోజు సాయంత్రం పని ముగించుకొని కనకాంగి ఇంటికి చేరాడు. బయటనుంచి కనకాంగిని పిలవమన్నాడు. దాని పలుకులు విని గుమ్మం దగ్గరకు వచ్చింది. మావను చూసి దిగులుగా ఎదురుకట్నానికి ఆశపడి అయ్య వేరేసంబంధం కుదిర్చాడు అంటూ ఏడ్చింది. కనకాంగి మొహం చూడదలచుకోలేదు రంగడు. వెనక్కి తిరిగి చూడకుండా వడివడిగా ఇంటికి చేరాడు.

రంగడుకు ఏంచేయాలని అనిపించడం లేదు ఏం తిన్నా సహించడం లేదు. కనకాంగి రోజూ ఇచ్చే జామపళ్ళు ఆ రామచిలకకు పెట్టడం లేదు. వారాలు గడుస్తున్నాయి. ఆ రామచిలక కనకాంగి పేరు పలికి నప్పుడల్లా చిరాకు అనిపించేది. మళ్ళీ పాత గురుతులు మదిలో మెలిసి అలజడి రేపేవి. అది తట్టుకోలేక ఓ రోజు రామచిలకను పంజరంలో నుండి వదిలేసాడు. అది అలా గాలిలోకి ఎగిరిపోయింది.
వారాలు, నెలలు గడుస్తున్నాయి. కనకాంగి ఊరులో ఉండటంలేదని తెలిసింది. రంగడు కొన్ని రోజులు పనికి వెడుతున్నాడు, కొన్నిరోజులు ఏ పని చేయలేక ఇంటిపట్టునే ఉంటున్నాడు. ఒకరోజు పొద్దున్నే పక్షుల కిలాకిలారావాలతో మెలుకువచ్చింది. ఇంటి బయటకు వచ్చాడు తన ఇంటిపైన వందలసంఖ్యలో రామచిలకలు వాలి ఉండటం చూశాడు ఆశ్చర్యం వేసింది. వాటిలో ఓ రామచిలుక వచ్చి భుజం మీద వాలింది. ముద్దుపలుకులతో కనకాంగి అంటూ పలుమార్లు పలికింది. గాలిలోకి ఎగిరింది, దానితో పాటు మిగతా పక్షులు అన్నీ గాలిలోకి మాయం అయ్యాయి.

రంగడు కనకాంగి ఇంటివైపుకు బయలుదేరాడు. అక్కడకు చేరగానే ఆశ్చర్యంగా చూశాడు. ఇందాక ఇంటిపై వాలిన రామచిలకలు కనకాంగి ఇంటిమీద వాలి ఉండటం చూశాడు. అవి చేసేశబ్దానికి బయటకు వచ్చింది. అయ్య ఈ మధ్యనే పోయాడని తెలిసి తిరిగి వచ్చానని చెప్పింది కనకాంగి. రంగడుని తప్పి నేను ఎవర్నీ పెళ్ళి చసుకోనని ఊరు విడిచి వెళ్ళానని చెప్పింంది. కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. రామచిలక వచ్చి రంగడు భుజంమీద వాలింది. "కనకాంగి" అని పలికింది, తుర్రున ఎగిరి కనకాంగి భుజంమీద వాలి "రంగడు" అని పలికింది.గాలిలోకి ఎగిరింది. మిగతా చిలకలు కూడా పెద్దశబ్దంచేస్తూ ఎగిరాయి. ఇద్దరూ ఆకాశం వైపు చూశారు. ఆ పెరట్లో ఉన్న గౌరి రంగడు దగ్గరకు రావడంతో దానిని నిమిరాడు, సంతోషంగా కనకాంగి వైపుకు నడిచాడు.



# అవ్వ తప్పిపోయింది...

దేవులపల్లి కృష్ణశాస్త్రి



మా అవ్వ నెరగరూ మీరూ, అవ్వని అయ్యో! సుబ్బమ్మవ్వని మావూళ్లో అవిణ్ణి యెరగని వాళ్ళు లేరే! అసలు వూరంతా అవ్వనే పిలుస్తారావిణ్ణి. కొద్ది మంది 'సుబ్బమ్మవ్వగారూ అని కూడా అంటారు. ఆవిడికి కోపం వచ్చి నప్పుడు, 'ఆఆఆ! యెవర్రా అవ్వ! నువ్వు నా కేవవుతావురా చస్తే దెయ్యవవుతావుగాని' అని గద్దిస్తుంది. అప్పుడు చటుక్కున్న సర్దుకుని 'సుబ్బమ్మగారూ అంటారు. ఒక్కొక్కప్పుడు, 'సుబ్బమ్మగారూ' అని పిలిస్తే 'హోరి గాడిదా!' వేలెడంతలేవు, బొడ్డు కోసి పేరెడతావురా నాకూ!" అని దులిపేస్తుంది. వెంటనే

దిద్దుకొ'ని 'అవ్వగారూ!' అంటారు. ఏవయితేనేం ఆవిడంటే అందరికీ యిష్టవే, అవ్వంటే.

అవును. అందరికీ యిష్టవే మరి! వాళ్ళకేం పోయింది యిష్టం గాక! యెప్పుడో కనిపిస్తుంది వాళ్ళకి, కనిపించినప్పుడు యంచక్కా కుశల ప్రశ్నలూ అవీ వేస్తుంది. సావెతల్తో సాతాళించి కబుర్లూ కథలూ చెపుతుంది. మాంచి ఫారమ్లో వుంటే- అంటే వొడుపులో వుంటే పాటలు పాడుతుంది. పావు పాటా అవీ. ఆ కాస్సేపూ వాళ్ళకి కులాసాగా వుంటుంది. వింటారు. పోతారు. వాళ్ళకేం! రాత్రీ పగలూ ఆవిడతో యింట్లో వుండే వాళ్ళం. మేం వేగలేక చస్తున్నాం గాని!

అన్నట్టు- అవ్వంటే మీరెరగరన్నారు కదూ సుబ్బమ్మవ్వని- ఆవిడ సుమ్మల్నెలా యేడిపిస్తుందో చెప్పే ముందు, ఆవిడ రూపు రేఖలూ ధోరణీ మీకు తెలియద్దూ అసలు మా అవ్వంటే, మా నాన్న గారి మేనత్త. ఆయన్తాలూకు అయిదెకరాల పొలవూ, అప్పారం లోగిలి వగైరా ఆస్తితో అవ్వ కూడా నాకు సంక్రమించింది. మా నాన్న మేనత్తంటే దాదాపు డెబ్బై పై మాట గదా. అయితే నడుం నిటాగ్గా కదురులా నిలబెడుతుంది. యిష్టం లేనప్పుడు మాత్రం తెలుగులో 'ఐ' అక్షరం లేదూ 'ఐ' దానిలాగా వొంగిపోతుంది. తరుచు కంఠం రైలు గంటలాగా గణగణా మోగించేస్తుంది. యిష్టం లేనప్పుడు పీలగా మూలుగుతుంది. ఈ మధ్య కొంచెం చెడ్డా, గెద్ద చూపులాంటిది అవ్వ చూపు. అయితే పళ్ళుమాత్రం తీయించెయ్యడవో రాలిపోవడవో జరిగింది. వొకటే వొక్క పై పన్ను మాత్రం- ముందుది- కింది పెదిమ మీదికి వొంగి, అక్కడ కాలూది, మాట్టాడుతున్నప్పుడు రవ్వంత తలాడిస్తూ వుంటుంది. అది అందానిక్కాబోలు వుంచేసిందవ్వ, మా యింటికొచ్చిన వో పెద్ద మనిషి-అప్పన్న శాస్తుర్లని మాంచి కవి గూడా- ఆయనొకసారన్నాడూ చెమత్కారంగా ప్రపంచంలో యే ప్రభుత్వవూ చెయ్యలేని పని సుబ్బమ్మవ్వ గారు చేసిందండీ నొకేవొక్కటి తప్ప యేపన్నూ లేకుండా చేసిందీ!"

అని. అయితే, అవ్వ మాట్లాడుతుంటే మాత్రం అతి స్పష్టంగా తెలుస్తుంది.

కొందరు పళ్ళు లేని వాళ్ళ నోరు లక్క పిడతలాగా డొల్లగా వుంటుంది. మాట్టాడుతుంటే యేవీ తెలీదు. రొచ్చులో నడుస్తున్నట్టు పుసుకూ పుసుకూ గాలిపోసుకుంటుంది. అంతే, పాత రబ్బరు బొమ్మ కడుపు నొక్కితే చప్పుడై నట్టు. అవ్వలాగాదు.

అయినా వో లోపం వుంది. అవ్వ మాటల్లో 'ప' 'ఫ' అని పలుకుతుంది. 'తఫ్ఫూ, వఫ్ఫూ, చెఫ్ఫూ' అంటుంది, ఈ వొంటిపన్ను వల్ల.

అసలు అవ్వదీ- మా సుబ్బమ్మవ్వదీ పెద్ద జాతీయ నాయకుడి వుపన్యాస ధోరణి. అయితే అవ్వ తెలివిగా మాట్టాడుతుంది. వోసారీ, వుపన్యాసాల్తో దేశాన్నంతనీ తలదిమ్మెక్కించే వో పెద్ద మనిషి మాయింటి కొచ్చాడు. ఆయన సభలోనే గాక సభ యివతల కూడా సభలో అంతా మాట్లాడతాడు. మా యింటి కొచ్చిన పది నిమిషాల్లో మొదలెట్టాడు ప్రసంగం. మరి పది నిమిషాల్లో అవ్వ కలుగజేసుకుని రంగస్థలంలో విరగబడింది. ఆయనగారు తోక జాడించి, నాటికీ నేటికీ అవ్వకి 'నమస్తే'. అంతే! ఆవిడ సన్నిధానంలో నోరు విప్పడు.

వెనకటికి వో కవిగాడు చెప్పినట్టు 'నిప్పుల, నీళ్ళను, చప్పిదుప్పిళ్ళను, తీర్థాల, తిరునాళ్ళ త్రిప్పటలను, గడిదేరి గడ్డకట్టిన ఘటం అవ్వ. పెళ్ళికి కాస్త ముందో వెనకో పోయాడు పెనివిటి. డెబ్బై యేళ్ళ పైని యేకధాటిగా అంటే యేక టాకీని వైధవ్య రాజ్యాన్ని పరిపాలించి పారేసిన రాణీ బహద్దర్, గడ్డు బ్రహ్మచారిణి, యాక్సిడెంట్, అంటే ఏ కారో రైలో కలగజేసుకుంటే తప్ప మార్కండేయాది చిరంజీవుల లిస్టులో మనిషి మా అవ్వ.

నాలుగ్గంటలకే లేచి తొలి కోడిని లేపడం, తలుపులన్నీ తెరిచి పారేసి పాచి పనులు అవీ చెయ్యడం, చెంబులూ, గిన్నెలూ చప్పుళ్ళు చెయ్యడం, స్నానం చెయ్యడం, పత్తిరాట్టం లాంటి కంఠవెత్తి 'ప్రాత స్మరామి' వగైరా శ్లోకాలు చదవడం, మా నిద్దర తగలెయ్యడం- ఇలాగ రోజంతా జరిగే తంతుని గూర్చి అట్టే చెప్పడం నాకిష్టం లేదు. ఈ వివరాలు కూడా మీకు చెప్పకపోదును. కాని మీ కోసమే చెప్పా యిదంతా. అవ్వ ధోరణిలో చెప్పవలసి వొస్తే యెప్పుడైనా అవ్వ యెదురయితే చప్పున తప్పుకుని మీరు దాటిపోవచ్చని! అంతేగాక, ఇవన్నీ చెస్తేగాని, మేవావిడతో యెలా వేగిపోతున్నావో మీకు తెలీదని గూడా యిన్ని

వివరాలిచ్చా మీకు. ఇంట్లో మమ్మల్ని ప్రతిఘడియా యేడిపించే పనుల్ని గూర్చి నేను చెప్పనే లేదు. హయ్యో బాబో! యేనవ్వండీ బాబూ! కోటయ్య గారు క్లీన్గా భోంచేసిన విస్తట్లోనే కొత్తదనుకున్నానని, మా శాషమ్మ దొడ్డమ్మకి మళ్ళీ వొడ్డిం చడం, నీళ్ళనుకొని చెంబెడు సామర్లకోట పప్పు నూనితో చెయ్యి కడుక్కో వడం, యెంగిలి విస్తళ్ళన్నీ కట్టగట్టిగోడ మీద నుంచి వీధంట వెళ్తున్న మేజిస్ట్రేటు వీర్రాజు గారి తల మీద పడేటట్టు విసిరివేయడం- ఈ గొడవలన్నీ ముందు ముందు మీకు తెలుస్తాయి. అలాగే సినిమాకు వెళ్ళడం, సర్కస్ వాళ్ళ బోనుల దగ్గిర కదలకండా నిలబడి అక్కడ జెంతువుల్తో జత కట్టడం, శాసన సభ సీటు కోసం మావూళ్ళో చేసిన పెద్ద ఎన్నికల సభలో రభస చెయ్యడం- యిలాంటి వన్నీ కూడా యిప్పుడు కాదు, తర్వాత చెప్తా.

అయితే, వో చిన్న సంగతి చెప్పి, అది చెప్పి తీరాలి ఆవిడ తిర్నాళ్లలో తప్పిపోవడం దగ్గరకొస్తా,

అప్పన్న శాస్తుర్లు గారని చెప్పానే ఇందాకా. కవిగారు, ఆయన వోసారి అవ్వ మీద పంచరత్నాలు చెప్పాడు భోజనాల దగ్గిర సరదాకి!

"సుగుణమణిగణ నికురుంబ సుబ్బమాంబ"

అనిన్నీ. అనిన్నీ.

'సుజన సేవావలంబ గం, సుబ్బమాంబ

"గం' అంటే గంగా భాగీరథీ సమానురాలట.

ఆయన పద్యాలు చెప్తుంటే, అవ్వ ముసిముసినవ్వుల్తో అటూ యిటూ తిరుగుతూ, ఏదో తన గొడవ కాదన్నట్టూ నిర్లక్ష్యంగా పట్టించుకోనట్టూ విననట్టూ అంతా విని, "అది వో కాయితం మీద రాసిపారెయ్యండి బాబూ, మా నాన్నిగాడికివ్వండి" అంది. నాన్నిగాడంటే మా పెద్దబ్బాయి. వాడంటే మా అవ్వకిష్టం. మా నాన్న పేరని! వాడూ గడుసురాస్కెల్, యేం చేశాడూ! ఆ పద్యాలు తీసుకుని, వల్లించి, అడపా తడపా పెద్ద రాగవరస పెట్టి అవ్వ దగ్గిర చదవడవూ, ఆవిడ దగ్గిరేదేనా కొట్టేడవూ. ఈ పద్యాల వెర్రి అవ్వ నెంతదాకా పట్టుకుందీ అంటే, వో సారి నాతో అంది- "వొరే అబ్బాయీ! నేను పోయాక పదకొండో రోజున యీ కవుల్నందర్నీ పిలిపించి నా మీద పజ్యాలు చెప్పించరా" అని.

ప్రస్తుత మేవిటంటే, నాన్ని గాడు శివరాత్రి తీర్థాని కెళ్లామని అవ్వని రెచ్చగొట్టాడు. నాకిష్టం లేదు. "తీర్థములు మానసములు ముక్తి ప్రదములు" అంటూ "సత్యము తీర్థము" అంటూ కవి చెప్పిన మాటల్లో నమ్మకం వున్న వాణ్ణాయెను. అయితే యేం జెయ్యను అవ్వా వాన్నిగాళ్ళల్లో యే ఒక్కళ్ళనీ లొంగదీయడమే కష్టం! యిద్దరూ పట్టుకున్నారాయె!! పోనీ యిల్లేనా ఆనాటికి విశ్రాంతిగా ఉంటుందనిన్నీ దారి పొడుగునా అస్తమానవూ అవ్వ కోసం పంచ రత్నాలు పద్యాలు చదివి నాన్నిగాడి తెగులు కుదురుతుందనిన్నీ సరేనన్నాను, చివరికి.

ఆ తీర్థానికే వెళ్తున్న రావయ్య కాపుని బతిమాలుకొని, అతని రెండెడ్ల బండిలో మా వాళ్ళనీ కుక్కాను. తోవలో అవ్వ కునికి పాట్లు పడి కిందపడ కుండా రావయ్యకాపు పెద్ద కొడుకుని బండి చివర బిరడాలాగా బిగించాను. ఈ బిరడా సంగతి తర్వాత చెప్తా.

వాళ్ళు తెల్లారగట్టే వెళ్ళారు. సాయంకాలవో, రాత్రి పడుతుంటేనో రావాలి. మూడు నాలుగ్గంటలకి యేదో పనివుండి వీధిలోకి వచ్చా. వీథరుగు పక్కని బిక్క మొహం వేసుకుని, యేడిచి యేడిచి వాచిన యెర్రకళ్ళూ వాడూ, నాన్ని గాడు వొదిగి నిలబడి వున్నాడు.

"ఏమిరా అవ్వేదిరా" అన్నాను.

"త-త-త-" అన్నాడు.

" ఏమిట్రా తతత తప్పి పోయిందా ఛఛఛకాదుగదా, అంటే చచ్చిపోలేదు గదా" అనడిగాను.

"తీర్థంలో అవ్వ కనబళ్ళేదు" అన్నాడు వాడు మెల్లిగా.

'ఆ' అన్నాను. నా గుండె గుబేలుమంది. గోదార్లో పడిందేవో! కారు కింద పడిందేవో"! గుండె ఆగిపోయిందేవో, ముసల్ది నాకు మహ జాలీ, దుఖం వేసుకొచ్చాయి. అసలు అవ్వంటే మా అందరికీ యెంత యిష్టవో అప్పుడు తెలిసొచ్చింది నాకు. అవ్వని తీసేస్తే లోకం యెలా వుంటుందో మాకు తెలియదు. పాపం ఆవిడ కెవరున్నారు నిజానికి నాకు ముసలాళ్లను జూస్తే ఎంతో దిగులు. ముందుకు చూసుకుంటే నోరు తెరుచుకుని దగ్గరగా వొచ్చే చీకటి భూతం గాక వాళ్ళకే వుంది!

మా అవ్వ చూపులు వొక్కొక్కప్పుడు, దూరాన ఆకాశాన పోయే పక్షు ల్లాగా వుంటాయి. యెక్కడికో యెక్కడికో పోతూన్నట్టు, అప్పుడు నాకు భయం వేస్తుంది. అవ్వ వొక్కొక్కప్పుడు పొడుగ్గా నిట్టూర్చేది! ఆ నిట్టూర్పు చిన్నతనం నుంచీ యెనభై యేళ్ళ దార్లోబడి పాకివచ్చినట్టుండేది. ఇప్పుడు ఈ మాటలన్నీ స్తిమితంగా అంటున్నాను గానీ అప్పుడు...

"యేవిట్రా, యేం జరిగింది" అని నాన్నిగాణ్ణి అడిగాను. గోదావర్లో స్నానం చేసొచ్చారట. గుళ్ళోకూడా వెళ్లొచ్చారట. స్వామి

దర్శనమయ్యాక, గుళ్ళో మండపం మీద కూచుని వాడి చేత సరదాగా పంచ రత్నాలు గూడా చదివించుకుందిట. తర్వాత యివతలికి వొచ్చాక, రంగుల రాట్నం దగ్గిరికొచ్చేటప్పటికీ నాన్ని గాడు అదెక్కుతానన్నాట్ట. వాడు కాస్సేపు దాని మీద తిరిగొచ్చేసరికి అవ్వక్కడ లేదు. వాడు మొదట యిక్కడా అక్కడా చూసి, కనబడకపోతే కంగారు పడి, "అవ్వా, అవ్వా" అని పిలుస్తూ తీర్థవంతా తిరిగీ, బళ్ళు విప్పిన చోట దగ్గిరికొచ్చి అక్కడ కూడా ఆవిడ కనబడకపోతే అయిదు మైళ్ళూ నడచి యింటికొచ్చేశాడు. యిదీ కథ.

వెంటనే రావయ్య కాపొచ్చాడేమో వాళ్ళింటికబురు చేశాను. కానిగాణీ గోవిందునీ తిర్నాళ్ళకి పరిగెత్తించాను. అవసరమైతే పోలీసుల్తో గూడా చెప్ప మన్నా. ఇంట్లో మా ఆవిదా పిల్లలూ నిశ్శబ్దంగా కూచున్నారు, కుక్కిన పేనుల్లా. నేను శివ స్మరణ చేస్తూ బయటికెళ్తూ, లోపలికొస్తూ మతిపోయినట్లు తిరగడం మొదలెట్టాను.

రాత్రి పదయింది. అవ్వ లేకుండా రావయ్య కాపు బండి వొచ్చేసిందట. కావిగాడూ గోవిందు వట్టి చేతుల్తో, అంటే అవ్వ లేకుండా వొచ్చేశారు. ఇహ వూరుకుంటే బావుండదని, మా ఆవిడ లోపల్నుంచి కొంచెం కూనిరాగం యేదుపు ప్రారంభించింది. చంటి పిల్లాదు గూడా యథాశక్తి వాళ్ళమ్మకి తోడ య్యాడు. చూద్దానికీ, ఉబుసు పోకా, సాహం గ్రామం మా యింటి దగ్గిరచేరి, అవకాశం రాగానే సరదాగా పరామర్శలోనూ, అవ్వ దివ్య స్మృతుల్ని నెమరు వేసుకోడంలోనూ, అప్పుడే పడిపోయారు.

ఇదీ తీర్నాళ్ళ రోజున అర్ధరాత్రి మా స్థితి.

అంతలో "సన్యాసిరాజుగారిల్లిదేనా అని దూరాన్నుంచి గద్దిస్తున్న మాటలు వినబడ్డాయి. అందరూ అటు తిరిగి చూశారు.

"యెవరు బాబూ, యేవిటి" అని గావుకేక పెట్టాన్నేను.

చీకట్లోంచి వొస్తూ పోలీసు జెవాను కనబడ్డాడు. కూడా తీరిగ్గా నడుస్తూ, చీకట్లో దీపస్తంభం లాగా, జెవాను కంటే ధాటీగా అవ్వ సాక్షాత్కరించింది. "అవ్వొచ్చింది" అని కేకేశాను. లోపల్నించి అందరూ "ఘల్లు" మని యివతలికి వొచ్చారు. కొందరు మాత్రం 'అరెరే! అవ్వ అప్పుడే దొరికేసిందే. నాల్రోజుల పాటు సరదా పోయిందే' అని దిగులు మొహం వేశారు.

పోలీసు జెవాన్, 'యిదుగోనండీ ముసలావిడ. నా ప్రాణాలు తోడేసిందీ ఈవిడే! తిర్నాళ్ళకీ తీర్థాలకీ పంపి, దేశం మీద వొదుల్తారేవిటయ్యా యీవిడ కంటే మా సూపరెంటు నయం" అని చీదరించుకుంటూ అన్నాడు.

"పోరా! నే సూఫరింటునే. నాకేంరా బహద్దర్ని! శెలవిచ్చాను ఫో" అంది అవ్వ. వాడు పళ్ళు బిగించి కొరకొర చూసి, చీకట్లోకి నడిచి, అక్కడ ఖాండ్రించి వుమ్మేసి చక్కా పోయాడు.

ఇహ తీర్థంలో జరిగిన కథేమిటంటే...

నాన్ని గాడు రంగులరాట్నం ఊగుతూంటే పిల్లలందరికీ జీళ్ళూ, జంగిడీ మిఠాయీ, తొక్కుడుండలూ కొందామని, ఆ కొట్లకెళ్ళి నొక్కొక్కళ్ళకి పేరు పేర్నా వొక్కొక్క పొట్లాం కట్టించిందట అవ్వ. అక్కడ చిల్లర విషయంలో కొట్టువాడితో పేచీ వొచ్చి, వాణ్ణి భూశెయనం చేసి పారేసి, దమ్మిడీలతో సహా వాడి దగ్గర్నుంచి రాబట్టి, పాత్ర సామాను దుకాణం వైపు దండ యాత్ర మళ్ళించి, అక్కడ ఆ దుకాణం మీద పడిందట. అక్కడ రాగి చెంబూ గరిటా బేరం తేల్చదానికి రావరావణ యుద్ధం చేసి, రాచ్చిప్పల కొట్టువైపు ద్రుష్టి తిప్పి, అటు దాడి చేసింది. దారిలో డక్కీ దమడమలబండీ వాడు తారసిల్లితే, అన్నీ వాయించీ, నడిపీ చూసీ, అమ్మేవాడు బారుమని యేడ్చేదాక వాణ్ణి ఆపి, అంతలో వుప్మాకయ్యగారి కుటుంబం కనబడితే వాళ్ళతో వూసులాడి, అట్టే నాలుగడుగులేసే సరికి నాన్ని గాడు గ్యాపకానికొచ్చాడు. అప్పటికప్పుడే పొద్దు వాస్తోంది.

"నాన్నిగా నాన్నిగా" అని తీర్థవంతా తిరగడం మొదలెట్టింది. బళ్ళ దగ్గిరి కొచ్చి చూస్తే, రావయ్య కాపు బండీ వెళ్ళిపోయంది. మళ్ళీ తీర్థంలోకి వొచ్చింది. "నూ నాన్నిగాడు కనబడ్డాడా" అనడుగుతూ, ఎవళ్ళ నడిగినా వాళ్ళు పట్టించు కోలేదు. అప్పటికి కంగారు పడ్డం మొదలెట్టిందవ్వ. ఇంతలో కనబడిన పోలీస్ జెవాన్ని కూడా అడిగింది. వాడు వూరూ పేరు అన్నీ అడిగి పోలీస్ స్టేషన్ దగ్గిర కూచోబెట్టాడు.

"అమ్మా! బైపడకండి. ఇంటికి తీసికెడతాం" అని పోలీసు వాడంటే, "ఎవరికిరా భయం" అని ధీమాగా మొదట అన్నప్పటికీ, నాన్నిగాడి కోసం లోపల్లోపల కంగారు పడిపోయింది. అవ్వ పోలీస్ స్టేషన్లో కూర్చున్న సమయం లోనే కావిగాడూ గోవిందూ అవ్వ కోసం గాలించిపోయారు.

యిదంతా చెప్పాక యిలాగంది అవ్వ: 'ఆ రాచ్చిప్పల దుకాణం దగ్గిరాలస్యవయి పోయిందర్రా! అక్కడే వొళ్ళు మరిచిపోతుంటాను. ఏవిరా నాన్నిగా! శివరాత్రి గూడాను. అప్పన్నశాస్తుర్లు గారి పద్యాలు నా మీద రాసినవి చదవరా" అంది. అందరూ పకకా నవ్వారు. నాకు మాత్రం వొళ్ళు భగ్గుమంది. ఆవిడ గొంతుక పట్టుకుని ఆ రాత్రి ఆవెని శివసాయుజ్యం పొందిద్దావనుకున్నాను. దిక్కుమాలిన పాప భయవో, దండన భయవో వొచ్చిపడి మళ్ళీ తమాయించుకున్నాను. అంతకంటే గూడా నా లోపల పిచ్చి యిష్టం గూడా యేడిసిందాయెను అవ్వమీద, మా సుబ్బమ్మవ్వ మీద!

# YOUR SECRETS ARE SAFE WITH ME



- డా॥ వివేకానంద మూర్తి

వాన దంచేస్తోంది. టాపు మీద పడే ధారల శబ్దం సిట్యుయేషన్ మ్యూజిక్ లా ఉంది. కారు దీపాల వెలుగులో ప్రహరీగోడ ప్రస్ఫుటంగా కనపడుతోంది.

అగ్గిపుల్ల వెలగ్గానే గీసిన శబ్దం. కాంతి కంటే ధ్వని లేటయింది. సిగరెట్టు తుదముట్టించి పుల్లని తుది ముట్టించేడు. ఒక్కసారి దమ్ము లాగేడు. కాస్త వంగి స్పీడో మీటరు లైటు వెలుగులో మణికట్టు చూసుకున్నాడు ఫణి. పదకొండున్నర. నుదురు బిగించి రెప్పలు పైకి విప్పి చూశాడు. వాన వినిపిస్తోంది. చూపు కదిపి ముందు లైట్ల కాంతిని చూశాడు. కిరణాలింకా ధారల్లో తడుస్తున్నాయి. వాన కన్పిస్తోంది. సీట్లోంచి హేండ్గన్ చేతికి తీసుకున్నాడు. నల్లగా మెరిసింది. ఒకసారి ప్రహరీకేసి చూసి ఇంజన్ హెడ్ లైట్స్ తో సహా ఆఫ్ చేసి డోర్ తెరిచేడు. వాన ఉధృతి శబ్దం ఒక్కసారి వాల్యూమ్ పెంచినట్టయింది. తలకి కేప్ తగిలించుకుని, వొంటి మీద రైన్ కోటు సర్దుకుని సిగరెట్ గట్టిగా ఒకసారి పీల్చిపారేసాడు. కారు దిగి డోర్ వెనక్కి తోసేడు. జుబ్ మని పడింది. మెల్లగా ప్రహరీ వైపు నడిచేడు.

గేట్ దగ్గరకి వెళ్ళి జేబులోంచి టార్చి తీసి దాని వెలుగుతో నేమ్ ప్లేట్ వెదికాడు. అనుమానం లేదు. అదే యిల్లు. వానలో స్తంభంలా తడుస్తూ క్షణం అలాగే నిలబడ్డాడు. వర్షాన్ని లెక్కచేసే దృష్టి అతడికున్నట్లు లేదు. మెల్లగా గేటు తీసి లాన్లో ముందుకి నడిచేడు. యిల్లు దగ్గరవుతోంది. అద్దాల వెనుక లైట్ల కాంతి తెలుస్తోంది.

తలుపు సమీపించి ఏదో మేజిక్ చేసేడు. కాస్త తోసి సన్నటి సందులోంచి చూశాడు.

లోపలికి ఓ మూలగా డైనింగ్ టేబుల్. అతను భోంచేస్తున్నాడు. ఆమె వడ్డిస్తోంది. తుశ్రీన ముందుగా ముగించినట్టుంది. తలుపుని పూర్తిగా తోసేడు. చప్పుడవలేదు. కుడిచేత్తో గన్ పట్టుకుని వారివైపు నిదానంగా నడిచాడు! కొన్ని గజాల దూరంలో ఆగేడు, యిప్పుడతని ముఖం మీద లైటు పడి గుర్తు తెలుస్తోంది. వాళ్ళిద్దరూ గమనించలేదు.

""ఇది ఎన్నో సారో చెప్పటం. ఎంత టైము. ఎంత చెప్పినా ఎక్కువగా చెప్పటమే కనిపిస్తోంది. పులుసులో దుంప ముక్కలు కనిపించటం లేదా? ఆ చక్రవర్తి మాత్రం కనిపించడు. రోజూ నన్ను బోర్ చేయడానికి మీకు మరో పద్దతి తెలీదులాగుంది."

"నీ ముఖం! చక్రవర్తి పులుసులో కనిపిస్తాడా, పూరీలో ఉంటాడు గానీ, పూరీ నుంచి కల్కటా ట్రానస్ఫర్ కావచ్చుని రాశాడు. ఏమయిందో! మజ్జిగ వెయ్యి, వాడు పెరుగు తప్ప వేసుకోడు." తెలుసు. చాలాసార్లు తోడెట్టమని నా ప్రాణాలు తోడేడు. అంత స్నేహితుడైతే అర్జంటుగా ఓసారి వచ్చి మీ విరహవేదన తీర్చ..."సడెన్ గా ఆగిపోయి, శపిస్తే బొమ్మయిపోయినట్టు దిమ్మెరబోయింది ఫణిని చూడగానే ఉమాదేవి. పార్థసారథి తలతిప్పి చూసేసరికి ఫణి చేతులు పైకెత్తి చిరునవ్వుతో కనిపించాడు. పార్థసారథి హఠాత్సంతోషంతో లేచి "ఒరే చక్రవర్తీ" అంటూ ఫణి చక్రవర్తి దగ్గరికి వెళ్ళి భుజం మీద ఎడమచెయ్యి వేసి భార్యకేసి తిరిగాడు. "నే చెప్పలేదూ ఉమా! థింక్ ఆఫ్ ది డెవిల్! వీడే చక్రవర్తి గాడు. ఎలా ఊడిపడ్డాడో చూశావా! రారా. ఓ టవలియ్యి, తల తుడుచుకుంటాడు. కాళ్ళూ చేతులూ కడుక్కురా- మరో ప్లేట్లో అన్నం వడ్డించు" అంటూ డైనింగ్ టేబుల్ దగ్గరకి నడిచేడు.

ఫణి "నమస్తే" అంటూ టవల్ అందుకున్నాడు. కేప్, గన్, రైన్ కోటు తీసి సోఫా అంచున ఉంచాడు.

ఉమాదేవి ప్రతి నమస్కారం. నోట్లో నలిగిపోకపోయినా అతడు పట్టించుకొనేలా లేదు.

పార్థసారథి పిలిచేడు. "రారా, వడ్డిస్తోంది."

"రాత్రిళ్ళు అన్నం మానేశాను." అని ఉమాదేవిని చూసి జేబులోంచి సీసా తీస్తూ సోఫాలో కూర్చున్నాడు ఫణి.

నేప్ కిన్ తో కడుక్కున్న చెయ్యి తుడుచుకుని, మూతి అద్దుకుంటూ "ఇదో కొత్త ఇంప్రూవ్ మెంటన్నమాట" అంటూ తనూ వెళ్ళి సోఫాలో కూలబడ్డాడు పార్థసారథి.

ఫణి సీసా మూత విప్పుతున్నాడు.

"నన్ను చూడకుండా చచ్చిపోతావనుకున్నాను" సీసాకేసి దీనంగా చూస్తూ అన్నాడు పార్థసారథి.

"యింకా మధ్యాహ్నం భోజనం మానలేదు... గ్లాసు!"
ఉమాదేవి ఐస్ వాటర్ సీసా, ఖాళీ గ్లాసు తెచ్చి, టీపాయ్ మీద పెట్టింది.
"నా అలవాటు క్షమించక తప్పదు అందామనుకున్నా, కానీ తేలిగ్గా క్షమించేశారు" అన్నాడు ఫణి ఉమాదేవిని క్రీగంట చూస్తూ, ఉమాదేవి ఆ చూపుని కలుపుకోలేక తన చూపు తిప్పి ఆధారం కోసం భర్తని చూస్తే పార్థసారథి తలవంచి సిగరెట్టు వెలిగించుకుంటున్నాడు. ఆమె వెనక్కి తిరిగింది.
ఫణి గ్లాసులో విస్కీ వంపి, నీళ్ళు కలుపుకున్నాడు. పార్థసారథి పిలిచేడు. "రా! ఉమా!- కూచో!"
"గిన్నెలు సర్ది వస్తా!" ఆమె తిరక్కుండానే చెప్పి కదిలింది.
పార్థసారథి మాటలు మొదలెట్టాడు -
"ఊ. అసలేమిట్రా నీ ఉద్దేశం? మా పెళ్ళికెలాగూ రాకుండా సాకుచెప్పి తప్పించుకున్నావు. అన్నిసార్లు వస్తానని చెప్పి అరవైసార్లు మానేశావు. నీ గురించి తల్చుకోని రోజు లేదు."
"యిప్పుడేనా యిలా కల్పినందుకు సంతోషించు. అసలు నే వచ్చిన పని వేరు. గిన్నెలు సర్దడం ఆగింది. వేటకని వస్తే పిడకల వేటలా నువ్వు తగిలావు."
సర్లే వెధవ జోక్స్, నన్ను వెతుక్కోవాలని అనిపించకపోతే రాగలవా చెప్పు! ఉమకి చాలాసార్లు చెప్తున్నా నీ గురించీ, నీ తత్త్వం గురించి, వాసలాగో, వరదలాగో ఎప్పుడో ఒకప్పుడు వచ్చి పడతావని,
పార్థసారథి సిగరెట్టు దమ్ము లాగేడు. "అది సరే గానీ ఏవిటీ రావటం? సామానేది? విలన్లాగా ఆ గన్ చేత్తో పట్టుకు తిరగడమేవిటీ, ఆహా, వేట నీ
హాబీ కదూ, ఏ అడవికైనా పోయి తిన్నగా ఇటే వస్తున్నావా?"
ఫణి నవ్వేడు. "నువ్వున్న ఈ ప్రదేశం అడవి కాదూ?"
"అంటే వెధవా? నీ ఉద్దేశం నేను జంతువుననా?"
"కాదు. అయినా నాకిప్పుడు జంతువ్వేట కాదు. వెన్నెల వేట. అడవికాసిన వెన్నెల వేట. ఐ మీన్ అడవిలో కాసే వెన్నెల వేట.
ఉమాదేవి టాబ్లెట్ మింగినట్టు గుటక మింగి గొంతు తడిచేసుకుంది.
"నిజమేరా చక్రీ. మనిద్దరం బాగా దూరమయిపోయాక మన స్నేహం అడవికాచిన వెన్నెలే అయింది. దాన్నెలాగైనా వేటాడాల్సిందే. భోజనం అయిపోయింది. కానీ లేకపోతే నేనూ ఓ పట్టు పట్టేవాణ్ణి- ఊ.. యింతకీ యిదేనా రావటం!"
"లేదు. ఉదయం వూళ్ళో టి.బి.లో దిగా ఉద్యోగరీత్యా, యివాళా రేపు కేంపు. నీ ఎడ్రస్ రేపు కనుక్కుందామనుకున్నా. రేపు కాస్త ఖాళీ. చాలా రోజులైంది షికారీ చేసి. సాయంత్రం సరదాగా బైల్దేరితే వాన ముంచుకొచ్చింది. కారు కూడా కాస్త ట్రబులిచ్చేసరికి చీకటి పడిపోయింది. నేను నీ దగ్గరకొచ్చిపడ్డాను."
"ఒరేయ్! ఈ వూళ్ళో నేనున్నానని తెల్సు. నీ కోసం కనిపెట్టుకున్నానని తెల్సు. తిన్నగా ఇంటికి రాకుండా టి.బి.లో దిగుతావా?" ఆగి అన్నాడు. "వెధవా కనీసం నా తృప్తి కోసమన్నా నీ కోసమే వచ్చాన్రా అని అబద్ధం చెప్పొచ్చుగా."
ఉమాదేవి వచ్చి భర్త పక్కన కూర్చుంది.
ఫణి అన్నాడు. "అబద్ధం దేనికిరా ఫూల్" ఉమాదేవి కేసి చూస్తూ, "నే వచ్చింది నీ కోసమే. ఉద్యోగం నెపం మీద వచ్చాను. అందుకే అక్కడ దిగాను. లేకపోతే..." ఉమాదేవిని సనసన్నగా చూస్తూ - "నిన్ను చూడ్డమే వీలుపడేది కాదు."
ఉమాదేవి ముఖంలో నెత్తురుచుక్క లేదు.
"ఏరా! నువ్వింక పెళ్ళిచేసుకోదల్చుకోలేదా?" పార్థసారథి అడిగేడు.
"డ్రాప్ట్! నా సంగతి అలా వదిలేయ్. మరికాస్త తాగి, అడగడం మరిచా, నీకెంత మంది పిల్లలు?"
"ఏదీ! ఎక్కడా?"
"యిదుగో యిక్కడా" అంటూ పార్థసారథి ఉమాదేవిని భుజం తట్టి చూపిస్తూ నవ్వేడు. ఫణి పగలబడి నవ్వేడు. ఉమాదేవి నవ్వలేదు.
ఫణి గ్లాసు ఖాళీచేస్తూ లేచాడు. ఆమెని చూసి "వస్తా! ఎడ్రస్ తెల్సిందిగా! రేపంతా కలుద్దాం" అతని మీద పూర్తి చేసాడు.
పార్థసారథి "ఎక్కడికోయ్! నీ ముఖం?"
"లేదురా వెళ్ళాలి. ఎర్లీ మార్నింగ్ ఎంతో ముఖ్యమైన పని ఉంది."
"టెన్-టెన్ థర్టీకి ఫ్రీ అవుతా. ఆపైన అంతా ఖాళీ. రేపంతా నీతో ఉండి ఎల్లుండి తెల్లారకట్టే వెళ్తా. సరేనా?"
" !"
"రెయిన్ కోటుంది. కారుంది పర్లా. నన్నింక చంపకు. పొద్దుటే అఫీషియల్ వర్క్ చూసుకుని వస్తా. నువ్ ఆఫీసుకి సెలవు పెట్టి వచ్చేయ్. పగలూ, రాత్రీ మజా చేద్దాం- వస్తా మరి."

"సరే మరి."
"అయినా వెధవ కొంప. ఈ మూల అడవిలో ఒంటరిగా ఏడవకపోతే కాస్త టౌన్ దగ్గరగా తీసుకోవచ్చుగా!"
"ఏం చేస్తాంరా. నాకు ఎలాట్ చేసిన క్వార్టర్స్. నా ఆఫీసుక్కూడా దగ్గర. "సరే ఉండు మరి. గుడ్ నైట్."
ఫణి కదిలాడు. ఉమాదేవి కదలకుండా చూస్తోంది. తలుపు దగ్గర ఆగి తల తిప్పి, ఆమెను చూసి మరోసారి "గుడ్ నైట్" అని కదిలేడు.
కాని తనకీ రాత్రి గడ్డు రాత్రిగా మారుతుందనుకోలేదు ఉమాదేవి.

***
***
***

పార్థసారథి ఆఫీసుకి తయారవుతున్నాడు. ఉమాదేవి డ్రస్సు వగైరా సర్దిపెడుతోంది. ఆమె ప్రతి కదలికలోనూ కంగారు కనబడుతోంది. చీటికి మాటికి వీధి వైపు చూసే ప్రతి ఎదురుచూపు బెదురుచూపే అవుతోంది.
పాంటు మడత విప్పుతూ పార్థసారథి "వీడింకా రాలేదే." అన్నాడు. ఉమాదేవి ఏమీ అనలేదు.
ఆఫీసుకి బయల్దేరుతూ, "వాడొస్తే లంచికి ఉంచెయ్యి. నే వచ్చేదాకా ఉండమను. సెలవుపెట్టి వచ్చేస్తా. వాడు పుస్తకాల పురుగు, నవల్సు పడేయ్. నే వచ్చేదాకా తింటూ ఉంటాడు" అని చెప్పి వెళ్ళాడు.
ఉమాదేవి సోఫా అంచు పట్టుకుని అలాగే నిలబడింది. ఉదయం ప్రశాంతంగా ఉన్నా ఆమెకు ఉత్పన్నమవుతున్న ప్రళయంలా ఉంది. రేడియో ట్యూన్ చేసి, నెమ్మదిగా ఆలోచిస్తూనే కిచెన్ లోకి వెళ్ళింది. స్టౌ వెలిగించి కాఫీ తయారుచేసుకుంది. కప్పులో పోసుకుని స్టౌ ఆర్పేసి మళ్ళీ హాల్లోకి వచ్చి సోఫాలో కూర్చుంది. ఆగి ఆగి రెండుసార్లు సిప్ చేసింది. ఆ సిప్ చెయ్యడంతో కాఫీలో ఏదో కలపడం మరిచిపోయానన్న భావం కనబడుతోంది. అగి ఆలోచించింది. అంతుబట్టలేదు. అరక్షణం తర్వాత హఠాత్తుగా స్ఫురించినట్టయి తలతిప్పి రేడియోకేసి చూసింది. అది పలకట్లేదు. తలెత్తి చూసింది. ఫ్యాన్ ఆగిపోలేదు. తిరుగుతోంది. చేతిలో పేపర్లో కప్పు శబ్దం చేస్తోందిప్పుడు. టీపాయ్ మీద పెట్టేసి భయంగా లేచి నిలబడింది.
"భయపడకు ఉమా! నాకా పాట నచ్చలేదు" బుక్ షెల్ఫ్ దగ్గర మోడా మీద కూర్చుని, ఏదో పుస్తకం తిరగేస్తూ అన్నాడు ఫణి చక్రవర్తి.
ఉమాదేవి ఉలిక్కిపడింది. కాస్త తేరుకుని "ఎప్పుడొచ్చావ్?" అనగలిగింది.

ఫణి లేచి ఆమె దగ్గరకు వస్తూ 'ఏవన్నావ్? నాకు వినబడలేదు" అన్నాడు. అతను మరీ దగ్గరయితే, ముఖం పక్కకు తిప్పుకొంది.
ఫణి తాపీగా కూర్చుని, ఇంకా తాపీగా జేబులోంచి బాటిల్ తీసి టీపాయ్ మీద ఠక్కుమనిపిస్తూ పెట్టేడు.
ఉమాదేవి తలతిప్పుకోకపోయినా, అతను టేబుల్ మీద బాటిల్ పెట్టాడని ఆమె చూపు మార్పులో రిజిస్టరయింది.
"ఖాళీగ్లాసు- ఐస్ వాటర్"
ఉమాదేవి ఇప్పుడు విసురుగా తిరిగి చూసింది.
"తెచ్చిస్తావా?" అన్నాడు.
ఆమె విసురుగానే వెళ్ళి ఫ్రిజ్ తెరచి ఐస్ వాటర్ సీసా, బల్లమీంచి ఖాళీ గ్లాసు తెచ్చి అతని ముందు పెట్టింది. ఎ ఫణి సీసా మూత తెరిచి గ్లాసులోకి విస్కీ వొంపి ఐస్ వాటర్ కలుపుకుంటూన్నాడు. ఆ కలిపే నీళ్ళ శబ్దం కూడా ఆమెను కలవర పెడుతోంది. ద్రవం, ఉపద్రవం తోడవుతున్నాయి. ఏం జరుగుతుందో? ఫణి తాగడం మొదలెట్టాడు.
ఉమాదేవిలో క్రమేపీ ఏదో ఆలోచన నిశ్చయానికొస్తోంది. అతను మరోసారి సిప్ చేసి, సిగరెట్ తీసి నోట్లో పెట్టుకుని అగ్గిపెట్టె కోసం జేబులు తడుముకున్నాడు. సిగరెట్ నోట్లోంచి తీసి పట్టుకుని, "చూడు ఉమా"
"ఎందుకొచ్చావ్ చెప్పు?" గట్టిగా, సూటిగా అడిగింది. ఫణి ఒక్కక్షణం ఆగి, చూసి మెట్టు మీద మెట్టుగా నవ్వుతూ ఒక్కసారి పెద్దపెట్టున నవ్వేడు.
ఉమాదేవి చూపు మార్చలేదు.
ఫణి నవ్వు ఆపి, "ముందు అగ్గిపెట్టె యివ్వు" అన్నాడు. ఇస్తే ఆ రహస్యమేదో చెబుతానన్నట్టు, ఆమె వెళ్ళి తెచ్చి ఇచ్చింది. అతను సిగరెట్టు వెలిగించుకుని ఒక దమ్ములాగి తీరిగ్గా పొగవదుల్తూ, "కూర్చో" అన్నాడు.
ఆమె కూర్చోలేదు. నా ప్రశ్నకి సమాధానం కావాలి అన్నట్లు స్థిరంగా అతని కళ్ళలోకే చూస్తోంది. ఫణి మళ్ళీ జేబులు వెదుక్కుని ఓ కాగితం వెతికి తీసి ప్రారంభించాడు.

"ఎప్పట్నించో కలుద్దాం అనుకుంటూ కలవలేకపోతున్నాం. నా ప్రాణమిత్రుడివి నువ్వొక్కడివేరా. కనీసం ఒక రోజేనా సరదాగా గడుపుదాం. పైగా నీ మీద బెంగతో రోజూ మా ఆవిడతో నేను నీ గురించే మాట్లాడేస్తున్నాను. నీ ఫొటో అయినా చూసుకుంటూ దానికి చూపిద్దామంటే నా దగ్గర లేదు. నువ్వు మగాడివైనా, మా ఆవిడ నిన్ను 'పెళ్లయినా మరువలేని నా పాత ప్రేయసి" అంటూ జోక్ చేస్తోంది. దానిది చాలా మంచి మనసు. నేను ప్రాణంగా ప్రేమిస్తే నన్ను ప్రాణాధికంగా ప్రేమిస్తుంది. మాది చింతలు లేని కుటుంబం. ఒకసారి వచ్చి చూచిన నీవే సంతసింతువు. మైకంలో మంచి మిత్రుణ్ణి మరవకు దేవదా! నీ పారు."

ఉత్తరం ఆమె చేతికిచ్చి మరో గుక్క మింగేడు. ఆమె అందుకుని అందులోకి చూసింది. అద్దంలాంటి తెల్లకాగితం తెల్లబోయింది. తేరుకుంది. తీక్షణంగా చూసింది.

తను తీరుబాటుగా నవ్వుతూ చెప్పేడు- "ఉత్తరం నాతో తేవడం అనవసరం అనుకున్నా, అంచేత..." ఆగి అన్నాడు. "అలాగే రాశాడు. అగి వద్దామనుకున్నా, అనుకున్న ఆఫీసు పని కాన్సిల్ అయింది. అంచేత తొరగా వచ్చేశా. మీ ఆయన సెలవు పెట్టి రావడానికి లేటవుతుందేమో. నేను ఒకసారలా వెళ్ళొస్తా!" సీసా ఖాళీ చేసి లేచేడు ఫణి.

"భోజనానికి ఉండమన్నారు."

"రాత్రికి కూడా ఉంటా" ఖాళీ సీసాకేసి చూస్తూ "తొందర్లోనే వస్తా". మరో సీసా తెచ్చుకునే ఉద్దేశం ప్రకటించినట్టుగా చెప్పి కదిలేడు.

కారు కదిలి వెళ్ళిపోతున్న శబ్దం ఫేడ్ అవుతూంటే ఆమె తన గతంలోకి జారిపోతున్నట్టుగా ఫీల్ అయింది.

వాలు కుర్చీ కిటికీ పక్కనే ఉంది. ఉమాదేవి అందులో కూర్చుని, పూచల మధ్యకి చూస్తోంది. వాకిట్లో గన్నేరు చెట్టు కన్నీరు చెట్టులా కనపడుతోంది. ఆకులు టపటపలాడుతూ వానికి మిగిలి నిలిచిన నీటి బిందువుల్ని రాలుస్తున్నాయి. ఉమాదేవి రెప్పలు రెపరెపలాడుతూ కన్నీటి బిందువులు రాల్చాయి.

కిటికీ ఫ్రేములో గతాన్ని చూడటం మొదలెట్టింది.

బీచ్లో వెన్నెల్లో ఫణీ, తనూ దగ్గరగా కూచున్నారు. చేయి వేసి దగ్గరగా తీసుకోబోయాడు. తను తప్పించుకుంటూ అంది- "పెళ్ళయేదాకా మనం హద్దులు మీరవద్దు. మనసుల్ని కాస్త హద్దులో ఉంచుకుందాం."

ఫణి - "మన ప్రేమ మనసు హద్దులు దాటి నా వొళ్ళంతా ఆక్రమించింది. అనుభవానికి ఆత్రుతపడుతోంది."

"నువ్వు మరీ ఉండబట్టలేకపోతున్నావు ఫణీ. కాస్త ఉండు."

"మగాణ్ణి, నిన్ను అర్థం చేసుకున్నవాణ్ణి. అర్థం చేసుకున్న వాళ్ళు అనుభవానికి అర్హులు" మళ్ళీ చెయ్యి వెయ్యబోయాడు.

"నాక్కోపం వస్తుంది."

"నాకు రాదు."

"నాది కేవలం ఆరాధన కాదు. మనసునీ, శరీరాన్నీ సమానంగా ప్రేమించే సామాజిక దృష్టి గల ప్రేమవాదిని."

"నవల్సు చదివే పిచ్చి కాస్త తగ్గించు. అక్కడికి నాది సెన్సారు బలి అయిన ప్రేమయినట్టు" లేచి నిలబడింది.

"అప్పుడే లేచావేం?"

"ఇవాళ పౌర్ణమి. కెరటాలు చూడు. ఎలా ముందుకొస్తున్నాయో, ప్రేమలో ఇలాగే మునిగి కూర్చుంటే, కాళ్ళకి చుట్టుకుని లాక్కుపోతాయి." అంటుండగానే పెద్ద కెరటం ఒకటి పెద్ద హోరుతో ఉవ్వెత్తున లేచి దగ్గరికంటా వస్తోంది. తను అడుగు వెనక్కివేసింది.

ఆ కెరటం కిటికీ ఫ్రేమంతా ఆక్రమించి పెద్ద శబ్దంతో మీద పడినట్టయి ఉమాదేవి త్రుళ్ళిపడింది.

ఫణి కోపంగా అంటున్నాడు. "నువ్వు నాకు చేస్తున్నది నేనెక్కడా నిరూపించుకోలేని అన్యాయం. ఉమా! తప్పు చేస్తున్నావు. తప్పటడుగు వేస్తున్నావు. నా జీవితాన్ని నాశనం చేస్తున్నావు."

"నా పరిస్థితి అర్థం చేసుకో. అన్యాయం అయితే ఇలా సంజాయిషీ చెప్పుకోవాల్సిన అవసరం లేదు. నాన్న వాళ్ళకి మాటిచ్చాడు. నాకు జన్మనిచ్చాడు. నా అన్నవాళ్ళకి దూరం కాలేను."

"నిస్సహాయత వల్ల ప్రేమికుణ్ణి బాధగా వదలిపోవాల్సి వస్తోందని చెప్పడానికేగా. మోసమూ చేయాలి. నిర్దోషిగానూ బ్రతకాలి. ఉమా! ప్రేమకి ప్రేమే కారణం కావాలి. కారణాల్లో కదిలేది ప్రేమ కాదు. నీది నిజమైన ప్రేమ అయితే మీ నాన్నగారితో నేను మాట్లాడుతా."

"లాభం లేదు. ఆయన నా మాటే చెవిని పెట్టలేదు. కోపిష్టి మాటలు మిగిలితే నువ్వు సహించలేవు. నేను భరించలేను."

"నన్ను వదిలి బ్రతకడం భరించగలవు".

“.”
“అవును ఉమా! త్రాసులో చెరో ప్రక్కా నువ్వూ, నేనూ కూర్చుంటే మన ప్రేమ సరితూగేది. కాని ఓ పళ్ళెంలో నన్ను కూర్చోబెట్టి మరో పళ్ళెంలో ఎవరినో కూర్చోబెట్టావు. ఆ వ్యక్తి గెలిచి తూగాడు. నేను తేలిపోయాను. తేలికైపోయాను.
“ఫణీ యొక మాటల్తో నన్ను వేధించకు. నేనింక నీకు చెప్పలేను. దయచేసి నన్ను మర్చిపో.” చాలాసేపు మౌనం.
“ఉమా! నేను నిన్ను తప్ప ఏదీ కోరను. నువ్వూ లభించలేదు. నీ నిశ్చయం యిక మారదు. వెళ్తాను. దూరంగానే వెళ్తాను. నీ ఆలోచనకందనంత దూరం కాదు. నా ఆలోచనకందనంత. అదీ కాదు. నా పరిస్థితిలాగే మాటలు తలక్రిందులవుతున్నాయి. సరే, పోనీ, నీ జీవితానికి అడ్డురాను. విడిపోయే ముందు నాదొక్కటే కోరిక.”
“ ?”
“.”
“”
“మనం స్నేహితులుగా విడిపోదాం.”
“నన్ను చాలా నీచంగా అంచనా వేస్తున్నావ్ ఫణీ!”
“అంతేనా?”
“నాన్నగారు నా కోసం ఎదురుచూస్తూ ఉంటారు” తను అతనికి దూరంగా కదలసాగింది.
వెనుకనుంచి ఫణి గట్టిగా మాట్లాడుతున్నాడు – “ఉమా! నా ప్రేమని ఉరితీశావు. నా జీవితం నాశనం చేశావు. ఉమా! నేను పిరికివాడిలా చచ్చిపోను. నిన్ను మర్చిపోను. నువ్ చేసిందీ మర్చిపోను. జీవితంలో ఎక్కడో ఎప్పుడో నాకు తారసపడకపోవు. నువ్వు నాకు చేసిన మోసానికి నా బాధ ఎలాంటిదో నీ చేత అనుభవింపచేసి తీరతాను ఉమా! అప్పుడు ఎందుకూ పనికిరాని పశ్చాత్తాపం నిన్ను నిలువునా దహిస్తుంది. నీ చివరిదాకా నిన్ను పగలూ, రాత్రి క్షోభ పెడుతుంది. పగ”
ఒక్కసారి వీచిన గాలికి వూగిన గన్నేరుకొమ్మ ఫ్లాష్ బ్యాక్ ని వైప్ చేసేసింది.
“ఆ వెధవింకా రాలేదా?” అంటూ పార్థసారథి ప్రవేశించాడు.
“ఆ..” అని నిద్రలోంచి లేచినట్టు లేచి “యిప్పుడే వస్తానని వెళ్ళాడు” అంది.
“కూర్చోమని చెప్పకపోయావా?”
“చెప్పా. అయినా వచ్చేస్తా” అని వెళ్ళారు.
పార్థసారథి టై విప్పుతూ అడిగేడు– “యివాళ ఏవిటి స్పెషల్స్?”
ఉమాదేవికి అప్పటిగ్గానీ గుర్తు రాలేదు. వంట చెయ్యడం మరచినట్టు. “వస్తున్నా” అంటూ పరాగ్గా అని గబగబా కిచెన్ లోకి పరుగుపెట్టింది.
మధ్యాహ్నం ఫణి కాస్త ఆలస్యంగానే వచ్చేడు.
యిద్దరికీ భోజనాలు వడ్డించింది. “నువ్ కూడా కూర్చో” అన్నాడు పార్థసారథి. “మీరు కానివ్వండి. వంటింట్లో పని మిగిలింది. తర్వాత తింటాను”
అనేసింది ఆమె.
వాళ్ళిద్దరూ భోజనాలు ముగించి అదేపనిగా కబుర్లు కలబోసుకుంటున్నారు.
ఉమాదేవికి అన్నం హితవుగా లేదు. ఎలాగో అయిందనిపించి పక్కగదిలోకి వెళ్ళి నడుం వాల్చింది. నిద్రనీడలో సేద తీర్చుకుందామనుకుంది. కాని నిద్ర నీడివ్వలేదు. వాళ్ళ కబుర్లే చెవులు రిక్కించి వింటోంది.
ఫణి తన పాతకథ ఎప్పుడు చెప్పేస్తాడా? అని భయంగా ఉంది. తప్పకుండా తన జీవితం సర్వనాశనం చేసే వెళ్తాడు. అన్నమాట ఆచరిస్తాడు. అయినా వినకతప్పదు. ఆయన ఫణి మాటకి ఎంత విలువిస్తారో యిన్నాళ్ళూ భర్త మాటల్లో బాగా అర్థం చేసుకుంది. యింకా చెప్పడం లేదు. తను వింటాదని తెలుసనుకుంటా. అసలే వేటగాడు. పొంచి చూసి బాణం విసురుతాడు. అది తన గుండెల్లో సూటిగా గుచ్చుకుపోతుంది. భగవాన్! ఈ రోజు గట్టెక్కించు. ఎలా? ఈ ప్రమాదాన్ని ఆపేదెలా?” ఎంత ఆలోచించినా అతన్ని విడిగా కలిసి అన్నీ ఒప్పుకొని కాళ్ళా వేళ్ళా పడటం తప్ప మార్గం కనబడటం లేదు. కనికరిస్తాడా? అసలే ఫణి. ఆదిశేషువులా ఆదుకుంటాడో? కాలసర్పంలా కాటువేస్తాడో? కోరిక మన్నిస్తాడో! తన కోరిక మన్నించగోర్తాడో, ఏమైనా సరే కాపురం నిలబెట్టుకోవాలి. దానికోసం దేనికైనా సిద్ధపడాలి. లేకపోతే చావే శరణ్యం అవుతుంది. తనకి చావాలని లేదు. ఆయన కావాలని ఉంది. ఏం చేసేది? ఫణి ఒక్కడూ విడిగా దొరకడం లేదు. ప్రొద్దుట వచ్చినప్పుడు దొరికిన అవకాశాన్ని తెలివితక్కువగా ప్రవర్తించి పాడుచేసుకున్నా–
ఆలోచనలు అలా భయపెడుతుంటే ఉమాదేవికి మెదడంతా ఘనీభవించిపోతున్నట్టుంది. రాత్రి పదిదాకా కొండచిలువలా పాకిందారోజు. స్నేహితులిద్దరూ అంతవరకూ స్నేహాన్ని స్కాచి వడబోసుకున్నారు.

భర్తకి, ఫణికి వరండాలో పక్కలు వేయమంటే వేసింది. ఇద్దరూ ఇంకా కబుర్లు చెప్పుకుంటారు. ఫణి ఒంటరిగా పడుకుంటే, రాత్రి భర్త బాగా నిద్రపోయాక వెళ్ళి వేడుకుందామనుకుంది. కానీ తన ప్రాణానికి కబుర్లు వచ్చిపడి తన క్లయిమాక్సు సంగతి తేల్చేస్తామంటున్నాయి. వాళ్ళిద్దరూ వరండాలో మంచాలెక్కారు. వాళ్ళ మాటలు వినేందుకు తను భయం వంక చెప్పి, హాల్లో పక్కేసుకుంది.

అన్నీ అక్కర్లేని మాటలే మాట్లాడుకుంటున్నారు. ఆయనకి కాస్త ఎక్కువైనట్లుంది. మాట రేడియో డిస్టర్బెన్స్ లా వస్తోంది. ఫణి అదుపులోనే ఉన్నాడు. కానీ ఇంకా చెప్తాదనుకున్నది చెప్పడం లేదు. తనకి నిద్ర యివాళ పట్టదనీ, తను వాళ్ళ మాటలు వింటున్నాననీ తెలిసిపోయుంటుంది.

ఉమాదేవి మనసు అలసిపోతోంది. గడియారం రెండు కొట్టింది.

తనకి నిద్ర రాలేదు. తన పాత కథ, నిద్రపోయే వరకూ రాదు. ఫణి కూడా నిద్రపోడు. అనుకున్నది చేసేవరకూ అలోచనలు అతన్ని నిద్రపోనీయవు.

ప్రొద్దుట తన పనిలో ఉండగా ఏ కాఫీ కలిపేటప్పుడోనన్నా చెప్పక మానడు. లాభం లేదు ఆలస్యం చేస్తే అమృతం లాంటి బ్రతుకు విషం అవుతుంది. భర్త గురక వినిపిస్తోంది. ఆయన నిద్ర తనకి బాగా తెలుసు. తన భర్త ప్రాణానికి ఈశ్వరుడు, నిద్రకి బ్రహ్మ.

ఉమాదేవి నిశ్చయినికొచ్చేసింది. మెల్లగా లేచింది... నెమ్మదిగా తలుపుతీసింది..

వరండాలో చీకటి చిక్కగా ఉంది. భర్త పార్థసారథి గాఢనిద్రలో ఉన్నాడు. తను మెల్లగా ఫణి చక్రవర్తి మంచం దగ్గరకి నడిచింది. మోకాళ్ళ మీద కూర్చుని అతని తల దగ్గరకి వంగింది. విస్కీ వాసన గుప్పుమంటోంది.

"ఏయ్! ఫణీ!" రహస్యంగా పిలిచింది. గుండె కొట్టుకుంటోంది. "ఊ.." అన్నాడు వెంటనే. తన ఊహ నిజమే. తనూ నిద్రపోవటం లేదు. మెలకువగానే ఉన్నాడు.

"లేవకు. అలాగే- ఒక్కసారి నే చెప్పేది శ్రద్ధగా విను. ఇప్పుడే వినాలి ప్లీజ్ ఏయ్ వింటున్నావా?" అంది.

'ఊ.." అన్నాడు ఫాలో అవుతున్నట్టు. తాగడం వల్లేమో కంఠం తేడాగా అదోలా వినిపించింది.

ఉమాదేవి ఉద్వేగంగా చెప్పింది.

"ఫణీ! నేను - నేను ఓడిపోయాను" ఆగి ఆగి మాటలు కూడదీసుకుంటూ అంటోంది. "నీ మనసు నా మనసు కంటే చాలా గొప్పది. నన్ను క్షమించగలవు. ఇప్పుడు నా బ్రతుకు నీ చేతుల్లో ఉంది. నన్ను రక్షించి నా కాపురం నిలబెట్టు.. -ఫణీ! ఎటు చూసినా నాకు ఒకటే దిక్కు ఆయనొక్కడే దిక్కు నన్ను దిక్కులేని దాన్ని చెయ్యకు" ఉమాదేవి దుఃఖం కట్టలు తెగింది. వెక్కి వెక్కి నిశ్శబ్దంగా ఏడవడం ప్రారంభించింది. మళ్ళా అంతలోనే అదుపులోకి తెచ్చుకుంటూ అంది. "ఫణీ! ఆయన కోసం, నా కోసం" ఏడుపు ఆగడం లేదు. "అంతా నువ్ చెప్పినట్టే- మనం స్నేహితులుగా విడిపోదాం, కాదు. స్నేహితులుగా కలుద్దాం' అతని వొంటి మీద చెయ్యి వేసింది. "ప్లీజ్ మాట్లాడవూ! నా రహస్యాలు భద్రంగా కాపాడవూ!" ఆమె గొంతు బొంగురుపోయింది.

అతను కదిలేదు. ఉమాదేవిని పసిపాపలా మంచం మీదికి దగ్గరకి తీసుకున్నాడు. ఆమె కన్నీరు తుడిచేడు. ముంగురులు సవరించేడు. వీపు మీద చేయి వేస్తూ- 'డోంట్ వర్రీ! యువర్ సీక్రెట్స్ ఆర్ సేఫ్ విత్ మి ఉమా!" అంటూ ఇంకా దగ్గరకు తీసుకుని గుండెలకి హత్తుకున్నాడు ఉమాదేవిని ఆమె భర్త పార్థసారథి.

అవతలి మంచం మీద ఫణి చక్రవర్తి గురక వారి అన్యోన్యతకి బేక్రౌండ్ మ్యూజిక్ లా వినబడుతోంది.

# Celebrating 20 YEARS OF TAL

## A Legacy of Dedication to the Community for the Community



**B. Rama Naidu**

(Writer was TAL's first General Socretary & first Chair)

As we commemorate TAL's 20th anniversary, we take immense pride in celebrating a remarkable journey of service, dedication, and unity. This milestone stands as a testament to our collective commitment to community service and the enduring mission that has shaped TAL into what it is today.

### **The Foundation of TAL**

TAL's success story began with a group of visionary individuals who came together with strategic thinking, organizational expertise, and, above all, a shared commitment to the Telugu community. What started as a simple idea blossomed into a vibrant organization serving thousands.

In December 2004, several Telugu professionals working at the Indian High Commission in London discovered that senior diplomat Dr Nagendra Prasad, a fellow Telugu, was concluding his assignment. Inspired to organize a farewell event with community participation, Dr Ramulu Dasoju, Sridhar Vanam, Pavankumar Badakal, and Mahesh Kumar Chadalavada collaborated to host a grand Sankranthi celebration alongside the farewell. The overwhelming response—nearly 400 attendees at Bharatiya Vidya Bhavan, West Kensington, on January 13, 2005—marked the inception of TAL.

The success of this event sparked discussions on forming a dedicated Telugu organisation to support the growing immigrant community, ultimately leading to the formal establishment of TAL.

A workshop with Community Charity Advisor Mr Deepak Naik provided crucial insights into establishing a long-term charity, helping shape TAL's guiding motto: ***"Unite, Cherish, and Share Telugu Culture."***

From its inception, TAL has upheld transparency, democratic decision-making, and a strong foundational framework. ***The Annual General Body Meeting (AGM)*** serves as a key monitoring authority, ensuring accountability and organisational efficiency. Successive leadership teams have refined its operations while expanding its impact. With two women serving as chairs and multiple women trustees, TAL has also championed inclusive leadership.

### **Achievements and Community Contributions**

Over the years, TAL has evolved into a dynamic organisation with a wide array of initiatives. From Telugu Cultural Centres and sports activities for men and women to children's programs and flagship events like TPL, Children's Day, and Ugadi, TAL has consistently upheld the rich cultural heritage of the Telugu community. Representing Telugus at the Mayor of London's Diwali celebrations in Trafalgar Square and hosting literary discussions further highlight TAL's prominence.

One of TAL's most significant contributions is the identification, renovation, and ongoing maintenance of C.P. Brown's burial site at Kensal Green Cemetery, London—an effort initiated over a decade ago and a continued source of immense pride.

Former Chair Satyendra Pagadala aptly describes TAL as the largest, most well-connected, and distinguished Telugu charity in the UK and Europe in terms of activities, membership, and volunteer engagement.

### **Honoring Our Visionaries**

As we celebrate this milestone, we pay tribute to Dr Ramulu Dasoju, Mr Sridhar Vanam, and many others for their monumental contributions. Their unwavering dedication, alongside the commitment of countless volunteers, has been instrumental in shaping TAL's legacy.

Collaborating with exceptional individuals and forging lifelong friendships has been an enriching experience for all involved. As we look to the future, let us reaffirm our commitment to TAL's mission and continue serving our community with passion and dedication.

This souvenir marks a proud chapter in TAL's history—a celebration of our journey, achievements, and the enduring spirit of the Telugu community. Here's to many more years of success!

# 2005

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక
















# గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక


























# 2009

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక














# 2010

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక






























## 2011

# గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక



























# 2012

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక






































# 2014

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక














## 2015

## గత 20 సం౹౹ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక













# 2016

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక

























# 2017

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక













# 2018

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక























# 2019

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక



























# 2020

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక























**2021**

# గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక
































# 2022

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక






















# 2023

## గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక


























**2024**

# గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక


























# గత 20 సం॥ల నుండి తాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమముల దృశ్యమాలిక



























Dear TAL Family,

First of all, I wish you and your families a very happy Vishwavasu Nama Samvatsara Ugadi. I pray to Lord Venkateshwara Swamy for blessings of good health and happiness throughout the year.

It's incredible to see that the Telugu Association of London (TAL) is celebrating 20 years of serving our community during this Ugadi celebration. Twenty years ago, when we started, many members of our community were arriving in London, facing challenging times and uncertainty about what to expect. Like-minded individuals came together to form this association with the aim of helping and supporting one another.

I was approached to be part of this initiative due to my experience working with other organizations, and I readily agreed, as I have always been willing to assist and support our community.

Since TAL's inception, we have recognized the importance of following proper protocols and procedures to ensure our continued success and growth for years to come. We have conducted workshops at my surgery in West Ealing, collaborating with like-minded devotees, created a name and mission statement, and established Articles of Association, along with a structure to coordinate our work.

Throughout the TAL journey, many celebrities have attended our programs, helping spread the word about the services we provide in London to those back home. Their support has been instrumental in motivating our team and volunteers who work hard, providing selfless service to our communities.

It is admirable that TAL is, as far as I know, the only organization that conducts community activities throughout the year. We celebrate festivals, hold children's events, run cultural centers in both the East and West, and organize annual cricket and badminton games, both indoor and outdoor, involving local communities. Our motto has always been to preserve our traditions and culture while promoting the use of Telugu at home, all while working with the host community.

I am delighted to see that most children now speak Telugu and actively participate in cultural activities, ensuring our legacy continues for generations to come. The vision of TAL has paid off despite the challenges we've faced along the way. The credit goes to all the trustees, executive committee members, and many volunteers since our inception. Without their continued dedication and service, we would not have been able to achieve our objectives. Many of them have provided financial support and made significant sacrifices, despite their busy lives and families.

Finally, I would like to thank each and every founding member, trustee, and volunteer, especially Ramanaidu Garu and Sridhar Vanam, for their love, affection, and support throughout this journey. I feel truly fortunate to have such wonderful family and friends.

Together, we have built a strong foundation for the association, ensuring its successful future. I look forward to continuing this journey with all of you.

Unite! Cherish! Share Telugu Culture!

Thank you all once again.

Kind regards,

**Dr. Ramulu Dasoju**

Founding Committee President, 2008-10



Celebrating 20 Years of Unity, Language, Culture, and Community

As we mark the 20th anniversary of TAL, my heart is filled with immense pride and deep gratitude. Over the past two decades, TAL has blossomed into a vibrant and thriving community - a true reflection of unity, culture, and shared values.

Together, we've not only celebrated cherished socio-cultural events like Ugadi, Sankranti, Children's Day, and Diwali, but have also built lasting bonds through spirited TPL cricket, volleyball, Chess, throwball and badminton etc., tournaments. Our three Telugu Cultural Centres (TCCs) have become sanctuaries of heritage - spaces where the younger generation proudly connects with their roots, learning classical dance, music, and the Telugu language.

This incredible journey would not have been possible without the unwavering dedication of our founding members, trustees, committee members, volunteers, friends, true supporters, and most importantly, our dedicated sponsors, who have stood by us through the years. To each and every one of you who has contributed to this legacy - thank you is a small word, but it comes from the bottom of my heart. In fact, no words can truly express the gratitude we feel for those who have served selflessly, without expectation. Hats off to all our 'Aluperagani Veera Sevakulu'

TAL has always encouraged the formation of new organizations and associations in their areas to serve the Telugu community locally. We believe in nurturing independent growth wherever there's a genuine need. One shining example of this spirit is the formation of TELUGU YOUTH in the UK. Although TAL had a youth wing, we recognized the need for a more autonomous platform. TAL took the initiative - supported and guided the youth in creating their own independent organization with a vision tailored to their future.

As we celebrate this milestone, we must also look forward. There is still more to achieve. To take TAL to the next level and secure a lasting legacy, it's time to envision a permanent shelter:

C.P. Brown Telugu Bhavan – or at the very least, TAL Bhavan –

A cultural landmark in London.

A home for all Telugu people in the UK.

A space to preserve and promote our culture, traditions, and language for generations to come.

This dream isn't new. TAL has always kept this vision close to its heart. As early as 7th April 2012, TAL took a significant step by initiating and organizing the Telugu Maha Sabhalu, a landmark event that led to the formal handover of C.P. Brown's legacy to the C.P. Brown Telugu Foundation (CPBTF). This occasion also marked the formation of a National Memorial Committee in the UK to promote and preserve the traditions of Telugu people.

That moment laid the groundwork for what we continue to strive toward today - a lasting institution that symbolizes Telugu pride and unity across generations.

When we accomplish this, it will give deeper meaning to the countless hours of time, effort, and energy we've all invested over the years. It will be a true dream come true for everyone who has been part of this journey.

To bring this vision to life, TAL is actively seeking passionate, committed individuals - driven by community spirit and integrity - to join us in writing this next chapter. Together, let's build something extraordinary. A space that serves today's community and inspires the generations of tomorrow.

May TAL continue to grow from strength to strength, uniting hearts and generations for many more years to come.

With warmest regards,

**Sreedhar Vanam**

Founding Committee Treasurer and Ex. Chairman 2010-12



నాయకత్వ బృందాలు, వందలాది వాలంటీర్లు, వారి కుటుంబ సభ్యుల సమిష్టి కృషితో నిర్మించుకున్న ఇల్లు మన తాల్ (తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్)

బి. రామా నాయుడు
Founding General Secretary
and First Chairman 2008-10



20 ఏళ్ళ సేవా ప్రస్థానంలో వతృభాషను పరిరక్షిస్తూ... సంస్కృతి మరియు పరంపరలను అద్భుతంగా ప్రతిబింబించిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (TAL) మన హృదయాలను కలిపే " సాంస్కృతిక - సాంఘిక ఆత్మ బంధం"

భవిష్యత్ తరాలకు మన సంప్రదాయాల వారసత్వాన్ని అందించడంలో తెలుగువారు ఒక కుటుంబంగా ప్రతి అడుగులో Unite, Cherish and Share Telugu Culture అనే మన సంస్థ నినాదంని స్మరిస్తూ ముందుకు సాగాలని... ఈ సంస్థ పునాదిలో నా గుండెను పెట్టి పనిచేసిన వాడిగా కోరకుంటున్నాను.

ప్రేమతో ... మీ
మహేష్ కుమార్
Founding committee Cultural Secretary
and Vice Chairman 2005-2012



2 decades ago, alongside a small group of founders, the Telugu Association of London(TAL) began with humble roots. Today, TAL demonstrates prestige and a sense of connection among the telugu community. It was a profound honor to have been a part of TAL as its founder, vice president, and to have contributed to laying the foundational pillars of this organization.

I also commend the work of our successors in taking forward TAL and making it what it is today. We sincerely hope that TAL continues to serve this community in a meaningful and impactful way.

Thank you,
Pavan Kumar Badhakal
Founding committee Vice President 2005-2008



20వ వార్షికోత్సవం జరుపుకుంటున్న తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)కు ముందుగా నా అభినందనలు. ఈ ప్రత్యేక సందర్భంలో ఈ సంఘాన్ని స్థాపించిన వారిలో ఒకరిగా నన్ను గుర్తించి, సంఘసేవ చేసే అవకాశాన్ని ఇచ్చినందుకు నేను హృదయ పూర్వకకృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

తాల్ ప్రీమియర్ క్రికెట్ లీగ్‌ను ప్రారంభించడం, ఇంటి వద్ద పిల్లల దినోత్సవాన్ని ప్రారంభించడం తెలుగు భాషా పాఠశాల స్థాపనలో క్రియాశీలగా పాల్గొనడం, మరియు క్యాన్సర్ ఛారిటీకి నిధులు సేకరించడంలో ప్రధానపాత్ర పోషించడం - ఇవన్నీ నాకు ఇచ్చిన గొప్ప అవకాశాలు. ఈ ప్రయాణం ఎంతో గర్వకారణంగా ఉంది. మన తెలుగు ప్రజలు చూపిన మద్దతు, ప్రేమ మరియు ఐక్యత వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయి.

తాల్‌లో నేను ఒక వాలంటీర్‌గా ప్రయాణం ప్రారంభించి, ఛైర్మన్ స్థాయికి ఎదగడానికి తోడ్పడిన తాల్ స్థాపకులు, కోర్ సభ్యులు, పెద్దలందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు.

తాల్ మరిన్న సేవలు చేస్తూ తదుపరి 100 సంవత్సరాలు కూడా తెలుగు ప్రజలకు సేవచేస్తూ కొనసాగాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

గత 20 సంవత్సరాలు ఈ సేవ చేయడానికి నాకు సహకరించిన నా భార్యకు ప్రత్యేక ధన్యవాదాలు, బాబా ఆశీస్సులతో.. కృతజ్ఞతలతో ... మీ

సంజయ్ బైర్రాజు
Chairman 2013-14



I was a TAL Chairperson a decade ago. It was a unique organisation at that time because it was all run by the Telugu people for the Telugu people on a Charity basis.

I am sure now it has grown by three folds in memberships and its activities like sports & cultural activities.

I am so proud and fortunate to join such an organisation.

Wish you all good luck.

**Dharmavathi Nistala**
Chairman 2014-2015



తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ ప్రత్యేక సందర్భములో నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఇలాంటి ఘనమైన ప్రయాణంలో భాగమవ్వడం నా జీవితంలోని గౌరవకారమైన క్షణం.

మన సంస్కృతి, భాష, సంప్రదాయాలను విదేశాల్లో వెలుగులోకి తేవడంలో తాల్ కీలకపాత్ర పోషించింది.

గత నాయకుల కృషి, ప్రస్తుత సభ్యుల ఉత్తమ సేవలతో ఈ సంస్థ మరింత ఉన్నత స్థాయికి చేరాలి.

ఇప్పటి తరాలకూ, రాబోయే తరాలకూ ఇది స్ఫూర్తి దాయకంగా నిలవాలని ఆశిస్తున్నాను.

కృతజ్ఞతలతో ... మీ
**సత్యేంద్ర పగడాల**
Chairman 2015-17



గౌరవనీయులైన తెలుగు సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక నమస్కారాలు!
తాల్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించడం నా జీవితంలో గర్వకారణం.
ఈ పదవిలో కొనసాగిన కాలంలో మీరు చూపిన మద్దతు, ప్రేమ ఎప్పటికీ మరచిపోలేను.
తెలుగు సంస్కృతిని ప్రోత్సహిస్తూ తాల్ చేస్తున్న సేవాకార్యక్రమాలకు నా శుభాకాంక్షలు.
ఈ ప్రయాణంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు.
తాల్‌ను ఎప్పటిలాగే ప్రేమించండి... ప్రోత్సహించండి...

కృతజ్ఞతలతో ... మీ భవదీయుడు
**శ్రీధర్ మేడిశెట్టి**
Chairman 2017-19



తాల్ 20వ వార్షికోత్సవాని జరుపుకుంటున్న శుభసందర్భముగా అందరికీ నా హృదయ పూర్వక అభినందనలు. ఈ స్థాయికి తాల్ చేరేందుకు ఎంతోమంది స్వచ్ఛంద సేవకులు సహాయపడ్డారు అన్నది నిజంగా గర్వకారణం. వారి అంకితభావం, సమయం, శ్రమ వల్లే ఈ ప్రయాణం విజయవంతంగా కొనసాగింది.

తాల్ భవిష్యత్తులో మరింత ఎదిగి, తెలుగువారి కోసం విశేషంగా సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాను. దయచేసి మీ పిల్లలను తాల్ సాంస్కృతిక కేంద్రం (తాల్ కల్చరల్ సెంటర్)లో చేర్పించండి.

తెలగు ప్రజల ఐక్యతకు, అభివృద్ధికి, మరియు మన సంస్కృతిని కొనసాగించేందుకు తాల్‌కు తోడ్పాటుగా నిలవాలని కోరుకుంటున్నాను.

ధన్యవాదములు...

కృతజ్ఞతలతో ... మీ

**శ్రీధర్ సోమిశెట్టి**

Chairman 2019-20



తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నందుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

20 సంవత్సరాల కాలంలో తాల్, తెలుగు సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతిని మరింత సమీపం తీసుకువచ్చింది. మన సంస్కృతిని గొప్పగా ప్రదర్శిస్తూ, ప్రతి తెలుగు వ్యక్తిని ఒకటిగా కట్టేందుకు మరియు మన సంప్రదాయాలను కొనసాగించేందుకు తాల్ ప్రత్యేకమైన పాత్రను పోషిస్తోంది.

ఈ అద్భుతమైన ప్రయాణంలో నేను భాగస్వామిగా ఉండడం నాకు పెద్ద గౌరవం. గత నాయకుల సృజనాత్మకత, ప్రస్తుత సభ్యుల అంకితభావం, మరియు వారి అవిశ్రాంతమైన కృషి తాల్ ను మరింత అభివృద్ధి చెందించి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును పొందిన సంస్థగా నిలిపింది.

తాల్ మన సంస్కృతిని పరిరక్షిస్తూ, ప్రతి ఒక్కరికీ గౌరవంతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో ముందడుగు వేసింది. ఈ అసోసియేషన్, తెలుగు ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ, రాబోయే తరాలకూ స్ఫూర్తి ప్రసాదిస్తుందని ఆశిస్తున్నాను.

కృతజ్ఞతలతో ... మీ

**భారతి కందుకూరి**

Chairman 2021-24




# పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారు

అవధాన సరస్వతి , మహాకవి , బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ **పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారికి** భారత ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ  పురస్కారమును ప్రకటించడం జరిగినది.

వారికి **తెలుగు అసోసియేషన్ అఫ్ లండన్ తాల్** తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ప్రతిభా పాటవములను మరొక్కసారి మననం చేసుకుందాము.

1990 వ దశకంలో , దూరదర్శన్ లో అవధాన కార్యక్రమం అని పిల్లలందరిని నలుపు తెలుపు టీవీ ముందర కూర్చోపెట్టారు.

అప్పట్లో మన ప్రధాని పీవీ నరసింహారావు గారు వచ్చి పక్కన కూర్చుని అవధాన కార్యక్రమాన్ని నడిపిస్తుంటే, విద్వత్తేజంతో  వెలుగుతున్న అవధాని మాడుగుల వారు చెపుతున్న పద్యాలను అర్థం అయ్యీకాని వయసులో అబ్బురంగా విన్నాము. ఈ సంఘటన చెప్పడం ఎందు కంటే అయన అవధానంలో ఎప్పటివారు అని గుర్తుచేయడానికి. అప్పటికే అయన సహస్రావధాని, దేశమంతా సుప్రసిద్ధులు.

13వ ఏట కవిత్వం , 14 వ ఏట అష్టావధానం తో పరిమళించడం మొదలుపెట్టిన ఈ అవధాన సరస్వతీ ప్రాభవం ఇప్పటికి 2000కు పైగా అష్టావధానాలు, 27 శతావధానాలు, 100 కు పైగా భారత, భాగవత సప్తాహాలు, 1000 కి మించి సంగీత సారస్వత ఆధ్యాత్మిక ప్రసంగాలు, 2000 కి మించి సంస్కృతాంధ్రాలలో పాటలు, 1000కి పైగా స్తోత్రకీర్తనలు, ప్రత్యేకించి సంగీతావధానములు ఇలా గత 52 సంవత్సరాలుగా వెలుగుతూనే ఉన్నది. ఈ కార్యక్రమాల వలన తెలుగు భాషకు జరిగిన మేలదెంతయో చెప్పనలవికాదు.

మహాశతావధానం, ద్విశతావధానం, శాస్త్రీయ సంగీతావధానం, మహాసహస్రావధానం, బృహత్ ద్విసహస్రావధానం ఇలా అనేక విధాలైన అవధానాలను, సంపూర్ణ సంఖ్యా పృచ్ఛకులతో సంస్కృతాంధ్రాలలో చేసిన ఏకైక అవధాని గా పేరుగడించారు. అవధానంలో అంశములైన దత్తపది వలె, వీరు స్వరపది, నృత్యపది అను క్రొత్త అంశములను సృజన చేసి ప్రదర్శించారు.

కాళిదాసు కావ్యములపై సంస్కృతములో డాక్టరేట్ పొంది, టి.టి.డి ధర్మప్రచార పరిషత్ అదనపు కార్యదర్శిగా,  అధికార భాషా సంఘం అధ్యక్షులుగా తెలుగు భాషకు , సంస్కృతికి విశిష్ట సేవలందించారు. స్వర్ణకంకణ, గండపెండేర , గజారోహణ, ఆందోళికా భోగ సత్కారములు వంటి అనేక సత్కారములతోపాటు, అవధానయుగ కర్త , అవధాన శకపురుష , అవధాన బ్రహ్మ వంటి అనేక బిరుదములతో పాటు , నేడు కేంద్రప్రభుత్వ సత్కారమైన పద్మశ్రీ వారి కీర్తి కిరీటంలో చేరడం , ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి సంతోష కారణం.

**పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ గారికి**
**తాల్** తరపున అభినందన సుమాంజలి.

తెలుగు భాషకు సేవచేస్తున్న వారిని సత్కరించడంలో , అభినందించడంలో ముందుండే **తాల్** కోసం తమ ప్రత్యేక సందేశాన్ని పంపించినందుకు కృతజ్ఞతలు.

పాలకొల్లు వంశీకృష్ణ.



# లండన్‌లో... 100 శతావధానం

తాల్ వారితో కలిసి అభినవ శుక ,సహస్రావధాని, ప్రణవ పీఠాధిపతి బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ వారు లండన్‌లో మొదటిసారిగా నిర్వహించిన శతావధానము 13 జులై 2024న , లాంప్టన్ స్కూల్, హౌన్స్ లో లండన్ నందు దిగ్విజయముగా జరిగినది.

- పాలకొల్లు వంశీకృష్ణ

ప్రణవ పీఠాధిపతిగా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధులైన బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు , అనేకానేక దేశాల్లో ప్రవచనాలు, అవధానాలు చేసియున్నారు. వారి అవధానప్రతిభను , భాషా వైదుషీ వైభవాన్ని చాటిచెప్పే విధంగా, లండన్ నగరంలో మొట్టమొదటిసారిగా ఈ అవధానప్రక్రియను నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమం తాల్ ద్వారా జరగడం ఎంతో ఆనందదాయకం.
25 పూరణలు , 25 దత్తపదులు , 25 వర్ణనలు , 25 ఆశువులతో కూడిన సమస్యలను పృచ్ఛకులు అవధాని వారికి అందించగా, అవధానిగారు వారికి మాత్రమే సాధ్యమైన వేగంతో , శ్రావ్యమైన కంఠం తో ఆయా సమస్యలను పూరించి, ఆ పద్యాలను గానంచేసి అద్భుతరీతి లో అవధానాన్ని పూర్తిచేశారు. పాల్గొన్న శ్రోతలు, పృచ్ఛకులు తెలుగు భాషకు మాత్రమే సొంతమైన ఈ అవధానాన్ని తిలకించి, పులకితులయ్యారు. విదేశాల్లో ఇటువంటి భాషాకార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం రావడమే అదృష్టమని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో , పృచ్ఛకులు ఇచ్చిన సమస్యలలో భాగంగా , ఆణిముత్యాల వంటి పద్యములు అవధాని గారి నోటివెంట జాలువారాయి.

ఉదాహరణకు:
దక్షిణామూర్తి గురించి వర్ణిస్తూ :

చిత్రము వట మూలమ్మున
చిత్రమ్ముగ తరుణుడగుచు శ్రీగురుడే ధీ
క్షేత్రమున కాననయ్యెడి
సూత్రిత దాక్షిణ్య మూర్తి సొరిదిన్ గొలుతున్!

తెలుగుభాష గొప్పదనాన్ని చాటిచెప్పే అవధాన ప్రక్రియలో భాగం అయినందుకు, అవధాని వారి ప్రతిభా పాటవాలను లోకానికి చాటిచెప్పినందులకు, తాల్ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ , సహస్రావధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారికి చక్కని సన్మాన పత్రము, అవధాన మురారి అన్న బిరుదమును అంకితము చేస్తూ సత్కరించి వారి ఆశీర్వచనములను పొందడం జరిగినది.

చక్కని తెలుగు పద్యములు , తోటి తెలుగు వారి సహచర్యము, చక్కటి తెలుగు భోజనము, గురువు గారి ఆశీస్సులు వెరసి లండన్ తెలుగు వారి మదిలో ఒక ఆహ్లాదకరమైన రోజుగా మిగిలినది. పాల్గొన్నవారిలో లండన్లో జన్మించి పెరిగిన పిల్లలు, యువత తెలుగు భాషా సౌందర్యాన్ని , గొప్ప తనాన్ని తెలియజేసినందుకు గురువుగారికి అనేక నమస్సులు తెలియజేశారు.



"అవధాన మురారి"
బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు
త్రిభాషా సహస్రావధానులు

# విద్యార్థి విజయ శతకము




- వంశీకృష్ణ పాలకొల్లు

లండన్, యునైటెడ్ కింగ్‌డమ్

యూరప్ ఖండము, ఇంగ్లండు నుండి మొదటి తెలుగు శతక కర్త

రచనలు - జయగణనాధ శతకము, విద్యార్థి విజయ శతకము






విద్యార్థులు వారి
రోజువారీ జీవితంలో
మరియు పరీక్షల సమయంలో
ఎదుర్కునే అనేక భయాలను ఎలా
అధిగమించాలో
పద్యరూపంలో తేటగీతి ఛందస్సులో
**"విద్యార్థి విజయ శతకము"**
రాయడం జరిగింది.
అందులో నుండి
కొన్ని పద్యములు

తలుపవలదోయి కాలము తక్కువనుచు
కాదు మనవలన మనసిక నిలువదని
వీలుపడినమేర చదువ విజయమదియె
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

ఎంత కఠినమైన వదలనెంచరాదు
నేటి పాఠమెల్ల చదువునేడు, నిత్య
మున్ జదువుటయే మేధకు మూలధనము
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

కాలమహిమ నొకపరి నీకంత కలసి
రాక కలలు కల్లలగును రాదు గెలుపు
మరల యత్నమొకటె నీకు మార్గమగును
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

స్నేహధర్మంబు నీ యొక్క శ్రేయమేను
వెనుక చెప్పెడు మాటలు వినుట గాదు
విడువుమా తగని మిత్రుల వెక్కిరింత
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

చెడుకు లొంగితిమేయని చింతమాని
తిరిగి ధైర్యమునంది కీర్తింపబడుము
తనను తాను గెలుచుటయే ఘనతయగును
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

లెక్కలందు తక్కువయని లేమి వలదు
లెక్కలేనన్ని గంటలు లెక్కవేయి
లెక్కతప్పుదు పలుమార్లు లెక్కజేయ
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

కాలుకదపకుండ కనులు కదుపుచుండు
దూరవాణియందు తలను దూర్చి యుండు
వద్దు చరవాణి చెరసాల వదిలిపెట్టు
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

మేధ కృత్రిమమైనచో మేలదనుచ
కీడుయెంచక సృష్టించి కినిసె జగము
నీదు భవిత కాపాడగ నేర్చుకొనుము
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!



ఓం!!గం!! యను బీజములుగ
సాంగంబుగు దేహమందు శక్తిగజనుచున్
రంగంబౌ జగతిన వ్యా
సంగంబులనెల్లనడుపు జయగణనాథా!

లలితమగు కావ్యరచనల,
చలితములేక పలికెడు వచస్సంపదలన్
విలువల తప్పని నడతన
ఝలముగ నీకరుణగలదు జయగణనాథా!

మకుటాయమాన ఘనతర
చకచకదింద్రాగ్నిధూమశైలతలంబున్
తకతకతాండవమాడగ
సకల జగములవిలసిల్లె జయగణనాథా!

విఫలతయన్న భయము వది
లి,ఫలమిడు నిను పరమని, పరీక్షల కష్టే
చఫలియని చదువనెల్లరు
సఫలీకృతులై మనెదరు జయగణనాథా!

స్వామిగ సకల జగతికి
క్షేమము నిచ్చెడి పరమగు క్షిప్రగణేసా
క్షామరహిత జీవికని
ష్కామసహిత శివమునిడుమ జయగణనాథా!

మిథ్యయైన మాధ్యమమున మిన్నగాను
మేలులేని పనికిరాని మెప్పు కొరకు
పరుగులేల రానియెడల వగయుటేల
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

పాటలంటెనచ్చినపుడు పాడనేర్చి
నాట్యమందు సామర్థ్యమున్న సరియాడి
గెలిచి, చదువులో సహితము గరిమజూపు
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

తేటతెల్లముగా నీకు తెలియనయ్యె
తేటగీతి పద్యములలో తెలుగునందు
తెగువగలిగిన నీదు బ్రతుకు వెలుగును
భయము వీడుమో విద్యార్థి జయము నిజము!

# నాన్న

- శేఖర్ నాయుడు

నాన్న... ఉద్యోగం కోసం సొంత ఊరు వదిలి ఎక్కడికో వచ్చి పని చేసుకుంటున్న నాకు ఆ రోజు ఫాదర్స్‌డే అని ఎవరో అంటే, నాన్న కోసం కొంచెం చెప్పాలి అనిపించింది.

మా నాన్న భూస్వాముల కుటుంబంలో పుట్టారు. తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని అయినవిల్లి మండలంలో కొందుకుదురు గ్రామం మా వూరు. వాళ్ళ నాన్న, వాళ్ళ తాత ఇలా అంతా వంశపారంపర్యంగా మా ఊరికి మునసబులు. కాలక్రమంలో కుటుంబ ఆస్తులు అన్నీ కరిగిపోతూ, మా నాన్న పెరిగి పెద్ద అయ్యేటప్పటికీ మొత్తం ఆస్తి అంతా హరించుకుపోగా, మా నాన్న బతుకుతెరువు కోసం ఊరు వదిలేసి వచ్చి, రకరకాల ప్రయాత్నాల తర్వాత చివరకు చిన్న ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి ఉన్నంతలో భార్య పిల్లలను పోషించుకోవడానికి ఏమీ లోటులేకుండా చూసుకోగలిగారు. తనకు వచ్చే అతి తక్కువ జీతం ఇంటి అద్దెలు కడుతూ, స్కూలు ఫీజులు కడుతూ సరిపోకపోయినా, మళ్లీ ఊళ్ళో ఉన్న తండ్రికి కొంత డబ్బు మనీ ఆర్డర్ చేసేవారు క్రమం తప్పకుండా ప్రతినెలా, మా తాతయ్య గారు జీవించి ఉన్నంతవరకు... అంటే నేను డిగ్రీ చదివే రోజుల వరకూ...

## మా నాన్న...

రోజూ సాయంత్రం నన్ను బజారుకు తీసుకెళ్ళి సపోటా జ్యూస్ ఇప్పించి నేను ఒక్కడినే తాగుతుంటే తను చూసేవాడు. తాను మాత్రం ఎప్పుడూ తాగేవాడు కాదు. తనకు జ్యూస్ అంటే ఇష్టం ఉండదేమో అనుకునేవాడిని.

హోటల్‌కి తీసుకెళ్ళి నాకు దోస ఆర్డర్ చేసి తాను టీ తాగేవాడు. తాను మాత్రం ఎప్పుడూ హోటల్‌లో దోస తినలేదు. తనకి దోస అంటే ఇష్టం ఉండదేమో అనుకునేవాణ్ణి.

చికెన్ నేను సాయంత్రం తినను. పిల్లలకు మొత్తం పెట్టెయ్యి అని అమ్మతో మద్యాహ్నామే చెప్పేవాడు. తనకు సాయంత్రం చికెన్ తినడం ఇష్టం ఉండదేమో అనుకున్నాను.

రోడ్ల మీద వేడుకలకు బాణాసంచా కాలుస్తుంటే భయంతో నేను నా రెండు చేతులతో చెవులు మూసుకుంటే, దానిపైన మళ్ళీ తన చేతులు కూడా పెట్టి నా చెవులు మూసేవాడు. తనను ఆ శబ్దం ఏమీ చేయదేమో అనుకున్నాను.

నాన్‌వెజ్ వండినప్పుడు, స్కూల్‌కి లంచ్ బాక్స్ పట్టుకెళ్ళనివ్వకుండా, ఇంటికి వచ్చి తినేసి వెళ్లు అంటుంటే, ఇంటిదగ్గరైతే బాగా తింటానని అలా చెప్తున్నాడు అని నాకు అర్థం అవలేదు.



స్కూల్‌లో అంతా బండోడా అని ఎగతాళి చేస్తుంటే, ఈయనేమో, ఏంట్రా రోజురోజుకీ చిక్కిపోతున్నావు, దుమ్ములు బయటకు కనబడుతున్నాయి. సరిగ్గా తినడం లేదా అని అడుగుతుంటే ఆశ్చర్యం వేసేది.
టీనేజ్‌లోకి వచ్చాక, స్కూటర్ ఎప్పుడూ నన్నే నడపమని, తాను ఎప్పుడూ వెనకే కూర్చుంటే, తనకు స్కూటర్ నడపడం ఇష్టం ఉండదేమో అనుకునేవాడిని.

చదువు అయ్యి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నప్పుడు, ఫోన్ చేసినప్పుడల్లా, ఉద్యోగం రాకపోయినా పర్లేదు. వెనక్కి వచ్చేయి. ఏదైనా వ్యాపారం పెట్టుకుందాం అంటుంటే, నేను డీలా పడుతున్నానేమో అని అలా ధైర్యం చెప్తున్నాడని అప్పుడు నాకు అర్థం కాలేదు.

పెళ్ళి అయ్యాక అత్తగారింటికి వెళ్లి అక్కడనుండి, మొదటిసారి నా భార్యతో సినిమాకి వెళ్తుంటే, ఎవరి ద్వారానో విషయం తెలుసుకుని, పరుగు పరుగున సినిమా థియేటర్ వరకూ వచ్చి మమ్మల్ని ఇద్దరినీ ఆలా చూసి సంతోషంతో భావోద్వేగానికి గురవుతూ కోడలికి, కొడుకుని జాగ్రత్తగా చూసుకో అని చెప్తూ ఉంటే ఆశ్చర్యం వేసింది...

ఇలా రకరకాల సందర్భాల్లో మా నాన్న ఇలా ఎందుకు ప్రవర్తించారు అన్నది, నాకు నా కూతురు పుట్టి నేను నాన్న అయ్యాకనే అర్థం అయింది...



# నిర్ణయం



- సుమలత దేశ్పాండే

"చెప్పినట్టు విని, ప్రేమా గీమా అంటూ పిచ్చి పిచ్చి వేశాలేయకుండా అశోక్ సంబంధానికి ఒప్పుకో." ముందు హాల్లోంచి మురళి లయ పై అరిచే అరుపులు కఠినంగా చెవిని తాకాయి వంటింట్లో ఉన్న గీతకి.

"అయాం సారీ డాడీ... కానీ... రంజిత్ లేకుండా నేను జీవించలేను. " లయ గొంతు కాస్త వణికినా దృఢంగా ఉంది.

"అయితే నీకు ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న అమ్మానాన్నలకన్నా ఆ కులం తక్కువ వాడే ఎక్కువయ్యాడన్న మాట."

"ఐ లవ్ హిం డాడీ."

"లవ్ అట లవ్. అసలు ప్రేమ గురించి మీ తరానికేం తెలుసని? లస్ట్ నే లవ్ అనుకుంటారు."

"...!"

"ఈ చెత్త లవ్వు గివ్వు కన్నా జీవితంలో ఎన్నో ముఖ్యమయిన విషయాలున్నాయి తెలుసా? నువ్వనుకునే ఆ 'లవ్' గురించి ఇంత తెలిసినదానివయితే, నిన్ను పెంచిన మా ప్రేమనేమంటావు?" మురళి గొంతులో ఉద్రుతం,

" మేమెంత నిన్ను ప్రేమిస్తున్నామో ఎందుకు అర్థం చేసుకోలేక పోతున్నావు?"

"తెలుసు డాడీ... అయి లవ్ యూ టూ డాడీ.. కానీ..., " లయ కంఠంలో కన్నీటి జీర.

"మరయితే మేము నీ మంచికోరేవాళ్ళమే అని తెలుసుకదా? అలాంటప్పుడు మేము అన్ని విధాలా అలోచించి తెచ్చిన లక్షణమయిన సంబంధం ఎందుకు కాదంటున్నావు? ఎందుకు మన కుటుంబాన్ని వర్ణ సంకరం చేయాలనుకుంటున్నావు? మా పరువు గంగలో కలుపుతున్నావనే ఆలోచన కూడా లేదా నీకు?"

'అర్థం చేసుకోండి డాడీ! నామనసుకు నచ్చని వాళ్ళను చేసుకోమ్మంటే ఎలా సాధ్యమవుతుంది? అదీగాక ఇంకా ఈరోజుల్లో జాతి మత సంకరాలు ఏంటి?

"అంటే నువ్వు ఆ రోగ్ కోసం మమ్మల్ని వదులుకోడానికి సిద్ధపడ్డావన్నమాట."

"రంజిత్ రోగ్ కాదు డాడీ. చాలా మంచివాడు. నిజానికి మనలో చాలామందిలాగా తన కులమే గొప్ప తన మతమే గొప్ప అనుకుంటూ ఇతర కులాలను కించపరచడు. అన్ని కులమతాలనూ సమానంగా గౌరవిస్తాడు."

"ఆహా ఏం ఆదర్శాలు," హేళనగా అన్నాడు మురళి

"ఒక్కసారి మీరు అతణ్ణి కలుసుకుంటే మీకే తెలుస్తుంది."

"అవసరం లేదు. నువ్వు చేసిన ఈ నిర్వాకం చాలు. రేపు మీకు పిల్లలు పుడితే వాళ్ళ కులం ఏదని చెపుతావు?"

"ఉన్న నిజమే చెపుతాను. వాళ్ళది మానవ కులమని."

"నాన్సెన్స్... రబ్బిష్...మతి చెడి మాట్లాడుతున్నావు," మురళి కోపంతో ఊగిపోయాడు.

ఇక గీత వినలేకపోయింది. పని మధ్యలోనే వదిలేసి, త్వరత్వరగా చేతులు కడుక్కుని ముందు రూం లోకి పరుగెత్తింది. లయ బయటికి వెళ్ళడానికి రెడీ అయి, తన హాండ్ బాగ్ ను గట్టిగా, ఏదో ఆధారంలాగా పట్టుకుని గది మధ్యలో నిలబడి ఉంది. రెండు చేతులు కట్టుకుని తలుపుకడ్డంగా నిలబడి ఉన్నాడు మురళి. అతని ముఖం కోపంతో జేవురించి ఉంది. గీత ను చూడగానే లయ కళ్ళల్లో ఏదో ఆశ. "మమ్మీ..." అంటూ ఏదో చెప్పబోయి ఆగిపొయింది. కూతురు కళ్ళల్లో నీళ్ళు చూడలేక, మురళి చూపుల్లోని తీక్షణతను భరించలేక తల దించుకుంది గీత. ఒక్క క్షణం అసౌఖ్యమయిన నిశ్శబ్దం ఆవరించింది.

ఇంతలో, పక్కగది తలుపులు తెరుచుకుని చేతికర్ర టకటకలాడించుకుంటూ అత్తగారు రాజ్యం రావడం గమనించింది. గీతకర్థమయిపోయింది ఇందాకట్నించీ జరిగిన తండ్రీకూతుళ్ళ సంభాషణ ఆమెకూడా విందని.

"ఎంత ధైర్యమే నీకు నా కొడుకుకు ఎదురు చెప్పడానికి?" మనమరాలినుద్దేశించి అంటూ బరువుగా నడుచుకుంటూ వచ్చి సోఫాలో కూలబడింది రాజ్యం. "ఇప్పుడేమనుకుని ఏం లాభం రా మురళి, చేతులు కాలాక ఆకులు పట్టుకుంటున్నావు." చేతులూపుతూ గదంతా ప్రతిధ్వనించేలా గోలపెట్టింది. "నీభార్యనవాలి అసలు. గారాబం చేసి పిల్లను పాడుచేసింది."

గీతకు తెలుసు అతను రాజ్యం మాటలు పూర్తిగా విశ్వసిస్తున్నాడని. "నీకప్పుడే చెప్పానుకదరా, ఆ డిగ్రీలూ గట్రా చదివిన్చకముందే ఆ అశోక్ కిచ్చి పెళ్ళి చేయమని లేకుంటే ఇది ఏ కులం తక్కువ వాణ్ణి, జాతి తక్కువ వాణ్ణి తెచ్చి కొంప ముంచుతుందని. అంతగా కావాలంటే ఆ పక్కింటి పిల్లలాగా పెళ్ళైంతర్వాత చదువుకోలేకపోయిందా? అప్పుడు నామాట పెడచెవిని పెట్టి, నీ భార్య మాట విన్నావు. ఇప్పుడు చూడు ఏం జరిగిందో, ఉద్యోగం కూడా వెలగబెట్టి ఊళ్ళేలుతా అంటూ బయల్దేరి, ఏకు మేకై ఆ అప్రాచ్యపు వాడిని తప్ప చేసుకోనని భీష్మించుకుని కూర్చుంది. చేసుకున్న వారికి చేసుకున్నంత... అనుభవించండి"

ఒక్కక్షణం కళ్ళెత్తిన గీతకు అత్తగారి చూపులు నిప్పు సెగలా తాకాయి. మురళి కూడా విసురుగా వచ్చి తల్లి పక్కన సోఫాలో కూర్చుని తనవేపు విసిరిన అసహనమయిన చూపుల్లో ఏదో "గీతా...," ఉరిమాడు మురళి "నీ కూతుర్ని తీసికెళ్ళి ఆ స్టోర్ రూం లో పడేసి లాక్ చేయి."

'నీకూతురు... తనకిష్టమయినప్పుడు తన కూతురు, లేకపోతే నీ కూతురు... లయ పుట్టినప్పట్నించీ ఇది వింటూనే ఉంది.

"గీతా... వినిపించడం లేదా?"

ఉలిక్కిపడింది. ".... స్టోర్ రూం...?"

"అవును. చెప్పానుకదా? ."

తల వంచుకుంది గీత.

చిన్నప్పట్నించీ లయ అల్లరి చేసినా, తనకిష్టం లేని పని చేసినా శిక్ష, కిటికీల్లేని ఆ బందిఖానా లాంటి గదిలో పడేసి, టివి చూడకుండా, స్నేహితులను కలవకుండా కట్టుదిట్టాలు చేసేవాడు మురళి. కానీ ఎప్పుడయితే ఆ అమ్మాయి డిగ్రీ కాలేజ్ లో అడుగుపెట్టిందో అప్పట్నించీ అలా చేయడానికి అవకాశం ఇవ్వలేదు లయ. కానీ ఇప్పుడు లయ చిన్నపిల్ల కాదు. ఇలాంటి ఆంక్షలు విధించడం మంచిది కాదు, గీత మనసు అంగీకరించలేకపోతూంది. మురళి ఇలా క్రూరంగా ప్రవర్తించడం సబబుగాలేదు.

"అసలు నీకు చెప్పడం నా బుద్ధి తక్కువ," మౌనంగా నిలబడిన గీతను ఎవగింపుగా చూస్తూ లేదాడు మురళి, "నేనే తీసుకెళ్తాను రా," లయ వేపు అడుగులు వేసాడు. "డాడీ... నేను నాలుగేళ్ళ పాపను కాను, ఇరవయినాలుగేళ్ళ స్త్రీని," అతని చెయ్యి విదిలించింది లయ. కానీ అతని పట్టు ఏమాత్రం సడలలేదు.

"డాడీ!" అరిచింది లయ.

కానీ వినకుండా ఆమె చెయ్యి పట్టి లాక్కెళ్ళాడు మురళి . అచేతనంగా నిలబడిపోయిన గీత మనసు బాధగా మూలిగింది. కొన్ని నిముషాల్లో వినిపించిన స్టోర్ రూం తలుపు తాళం వేసిన శబ్దం ఆమె హృదయాన్ని బ్రద్దలు చేసింది. మూడురోజులు భారంగా గడిచిపోయాయి. మురళి కానీ, అతని తల్లి రాజ్యం కానీ ఏమాత్రం కరగలేదు. ఆ రూం లోకి ఆహారం తీసికెళ్ళడానికి మాత్రమే గీతకు అనుమతి ఇచ్చారు. అదీ టైం ప్రకారం మాత్రమే అత్తగారి దగ్గర దాచిన తాళంచేతులు ఇస్తుంది. మళ్ళీ తెచ్చివ్వడానికి ఏ కొంచెం ఆలస్యం అయినా అరుస్తుంది.

"లయా, నీకు తెలుసు మీ నాన్నకు ఎంత పట్టుదలో. ఈ యుద్ధాలన్నీ ఎందుకు? దయచేసి నీ మనసు ఎలాగయినా మార్చుకో. అశోక్ చాలా మంచి అబ్బాయి....,"

అనునయించబోయింది గీత. "మమ్మీ! నువ్వు కూడానా?" ఆశ్చర్యంగా చూసింది లయ. "నాకసలు ఆ అశోక్ ఎవరో కూడా తెలియదు. ఎలా అంటున్నావు మమ్మీ?"

నా మాట విను తల్లీ, ఆ అబ్బాయిది చాలా మంచి ఉద్యోగం."

"నేను చెప్పేది విను. నీకు తెలుసు మీ నాన్న, బామ్మ ఒప్పుకోరని.

"అవును ఎంతసేపూ మీ నాన్న మీ బామ్మ, అసలు నీకు సొంత ఆలోచనలు రావా? నువ్వు నా కన్న తల్లివికదా, నువ్వు చెప్పు నేను సంతోషంగా ఉండాలా లేక నీలాగా ఆత్మాభిమానం చంపుకుని పడిఉండాలా?"

"లయా...! ఏం మాట్లాడుతున్నావు?"

"అవునమ్మా చిన్నప్పటినించీ చూస్తున్నాను. నాన్న, బామ్మ నిన్నెంత రాచిరంపాన పెట్టినా భరించుకుంటూ,

ఒక్కమాటకూడా ఎదురుచెప్పకుండా పడి ఉంటున్నావంటే మరేమనమంటావు?"

"నీ అంత ఓపిక నాకు లేదు. నా మనసుకు విరుద్ధంగా నేనేపనీ చెయ్యలేను."

"అదికాదు లయా, అందరూ నాన్నలాగా, బామ్మలాగా ఉండరుకదా. ఈఅబ్బాయి నిన్నర్థంచేసుకునే కి మంచిమనసున్నవాడు అయిఉండొచ్చు కద?" నచ్చచెప్పడానికి ప్రయత్నించింది గీత.

"అమ్మా, ఇంకా ఈ ఇరవయిఒక్క శతాబ్దంలో కూడా, చదువుకున్నదానివి నువ్వె ఇలా మాట్లాడితే ఎలా? గంగిరెద్దులా తలూపి మనసులేని పెళ్ళిచేసుకోలేను.

"పెళ్ళికన్నా ముందు కాదు, పెళ్ళి అయింతర్వాత పుడుతుంది ప్రేమ. తర్వాత ఒకరిని ఒకరు మీరే అర్థం చేసుకుంటారు. మన సంస్కృతిలో అన్ని పెళ్ళిల్లూ అలాగే జరుగుతాయి. తరతరాలనుంచీ మేం చేసుకోలేదా?" విచిత్రంగా చూసింది లయ, 'ఓ మర్చిపోయా మీది పెద్దలు కుదిర్చిన పెళ్ళే కదూ!" వ్యంగ్యంగా అంది. "లయా! నాకెందుకో నమ్మకం అశోక్ నిన్ను బాగా చూసుకుంటాడని." వినిపించుకోనట్లుగా అంది గీత.

"బాగా అంటే? నాన్న నిన్ను చూసినట్టుగానా?"

"నిజం చెప్పు మమ్మీ నువ్వు సంతోషంగా ఉన్నావా? మనసిచ్చిపుచ్చుకోవడం అంటే ఏంటో తెలుసా? అసలు ప్రేమ, అవగాహన ఉన్నాయా మీ ఇద్దరి మధ్యా ?"

ఆ ప్రశ్నలు గుండెలమీద సమ్మెటపోటులా తాకాయి. సమాధానం చెప్పలేక కొన్నిక్షణాలు అలాగే ఉండిపోయింది గీత. "లయా...," తడబడింది ఆమె గొంతు.

ఆరాత్రి గీత కంతకూ నిద్ర పట్టలేదు. లయ మాటలు పదేపదే ఆమె చెవుల్లో గింగురుమంటున్నాయి. 'ప్రేమా...? తనకు తెలుసా ప్రేమ గురించి? పేలవంగా నవ్వుకుంది. ఆమె మనసు ఇరవయి అయిదేళ్ళ వెనక్కి వెళ్ళింది.

ఒక చాకులాంటి అబ్బాయి కళ్ళముందు మెదిలాడు. "శరత్," ఆమె పెదవులు కూడబలుక్కున్నాయి. శరత్, డిగ్రీ కాలేజ్లో తన క్లాస్ మేట్. చాలా తెలివయినవాడు. తనెప్పుడూ అతని నోట్స్ అడిగి తీసుకునేది. ఎన్నోసార్లు కాలేజ్ ఫంక్షన్లలో యుగళగీతాలు పాడారు. ఫైనలియర్ లోకి వచ్చేసరికి తామిద్దరికీ తెలుసు ఆ స్నేహం అలా పెరిగి ప్రేమగా మారుతూందని. చివరికి శరత్ తన మనసు విప్పి చెప్పాడు కానీ తనకు తెలుసు కులాంతర వివాహం తన తల్లిదండ్రులు ఒప్పుకోరని. వాళ్ళను బాధపెట్టడం ఇష్టం లేక, తన ప్రేమను బాహాటంగా వెల్లడించలేకపోయింది. చివరికి శరత్ కు కూడా. ఈలోపల తన వివాహం మురళి తో నిశ్చయించారు. శరత్ కోసం మనసు ఎంత ఆక్రోశించినా, తన ప్రేమను చంపుకుని తల్లిదండ్రుల ఆదేశానుసారం మురళిని పెళ్ళి చేసుకుంది. అప్పట్నించీ ఇప్పటివరకూ ఒకరి ఆదేశానుసారం నడుచుకోవడమే తనకలవాటయి పోయింది.

"అప్పుడు ఇరవై ఏళ్ళ వయసులో ఎవరికీ ఎదురు చెప్పలేక నీ సంతోశాన్ని, ప్రేమను ఫణంగా పెట్టావు. కానీ ఇప్పుడు, ఈ నలబై అయిదేళ్ళ వయసులో కూడా, నీ భర్తకు ఎదురుచెప్పలేక నీ కూతురి జీవితంలొ చీకటి నింపుతావా? ఒక్కసారి, కనీసం ఒక్కసారి నీవు నీ స్వంత నిర్ణయం తీసుకోలేవా? అతను చేసేది తప్పని తెలిసి కూడా, జీవితంలో ఒక్కసారి ఎదిరించలేవా? కనీసం నీ సర్వస్వమూ అయిన లయ కోసమయినా?" అంతరాత్మ నిలదీసి అడుగుతూంది.

"కానీ ఎలా? నా ఇంట్లో నాకే స్వతంత్రం లేదు, అధికారం అసలే లేదు."

"నీ ఇల్లా?" నవ్వింది అంతరాత్మ. "ఇది నీ ఇల్లని ఎలా అనుకుంటున్నావు? నువ్వు కేవలం ఒక భార్యవు, కోడలివి మాత్రమే. ఇల్లాలివి కావు. నీ భర్త, అత్తగారు దయతలిచి ఉండనిస్తే ఉంటున్నావు ఈ ఇంట్లో."

ఉదయాన్నే టీ తీసుకుని వెళ్ళింది గీత. లయ దాప పై అడ్డదిడ్డంగా పడుకుని ఉంది. ఎప్పటిలాగే రాత్రి భోజనం ముట్టుకోలేదని నిండుగా ఉన్న ప్లేట్ చెపుతూంది. నాలుగు రోజులనుంచీ కనీసం నీళ్ళు కూడా తాగలేదు. నిజానికి లయ కి బలవంతంగా ఇష్టం లేని పెళ్ళి చెయ్యాలని తనకు లేదు. ఈరోజుల్లో అంతటా జరుగుతున్నాయి ప్రేమ వివాహాలు. ఈ ఇరవయ్యొక్క శతాబ్దంలో, హైటెక్ సిటీలున్న హైదరాబాద్ లాంటి నగరంలో లో ఉంటూ కూడా తన భర్తలాగా, అత్తగారిలాగా, మన పద్ధతులు, మన ఆచారవ్యవహారాలు, మన సంస్కృతి అంటూ దొంగ ముసుగేసుకుని, కాలంతోపాటు మారకుండా తమ నమ్మకాలను, బూజుపట్టిన భావాలనూ నిరంకుశంగా, వాళ్ళ ఇష్టాఇష్టాలతో పనిలేకుండా పిల్లల మీద రుద్దుతూ వాళ్ళ జీవితాల్లో ఆనందం లేకుండా చేస్తున్నారు. ఇంట్లో పాత పద్ధతి,

బయట మరో పద్ధతి. ఇంట్లో ఒకరకమయిన బోధలు, బయట ప్రపంచం మరో రకం. రెండు విభిన్న సంస్కృతుల మధ్యనున్న ఇరుకు దారిలో, ఎటువేపు గోడకు కొట్టుకుని పడిపోతారో తెలియకుండా పరుగులు తీస్తున్న యువత. ఏదీ పూర్తిగా అన్వయించుకోలేక, సందిగ్ధావస్త, సంఘర్షణ ల్లో పడి కొట్టుమిట్టాడుతూ, పెద్దలు కుదిర్చిన వివాహాలు చేసుకోలేక, తమంత తాము చూసుకోలేక, మనసులు చంపుకుని బ్రతుకుతున్న తనకు తెలిసినవాళ్ళే కొందరున్నారు.

ఆలోచనలు మస్తిష్కాన్ని దొలిచేస్తూంటే చివరికి ఒక నిర్ణయానికొచ్చింది గీత.

ఆ మరునాడు, మురళి ఆఫీసుకు వెళ్ళిన తర్వాత, అత్తగారిని ఎప్పటిలాగే దగ్గర్లో ఉన్న శివాలయంలో భజన చేసుకోడానికి దింపి వచ్చి, స్టోర్ రూం లోకెళ్ళింది గీత.

లయ అసహనంగా కదిలింది.

"లయా ..." మృదువుగా పిలిచింది, దాప అంచుల్లో కూర్చుంటూ.

దూరంగా జరిగింది లయ.

కొంచెం ముందుకు జరిగి కూతురు ముంగురులు సవరించింది గీత.

ఆమె చేయి నెట్టేసింది లయ

"లయా, మనసివ్వడం అంటే ఏమిటో నాకూ తెలుసు. బయటికి రా. రంజిత్ నీ కోసం ఎదురుచూస్తున్నాడు." ఒక్క క్షణం మాట్లాడకపోయినా, మరుక్షణం అర్థమయి ఒక్క ఉదుటున లేచి కూర్చుని నమ్మలేనట్టుగా చూసింది లయ.

"అవును..." కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ చిరునవ్వుతో తలూపింది గీత, "నిజంగా లయా."

"నాకు తెలుసు నా చిన్న పాప ఇప్పుడు ఎంతో ఎదిగిపోయిందని. నీకేం కావాలో సరిగా ఆలోచించి నిర్ణయించుకునే తెలివి, నమ్మకం నీమీద నీకున్నాయి, అనే నా నమ్మకం కూడా. ప్రేమించడం అంటే ఏమిటో అర్ధం చేసుకోగలను." "అమ్మా...." ఎంతో భావోద్వేగం లోపలినించి పెల్లుబికితే గానీ అలా తెలుగులో 'అమ్మా' అని పిలవదు లయ . తనను చుట్టుకుపోయిన కూతురు తల నిమురుతూ ఒక్క క్షణం అలాగే ఉండిపోయింది గీత. తను ధైర్యం చేసిన ఈ ముందడుగు వేసేముందు, రంజిత్ ను కలుసుకుని మాట్లాడి విచారణ జరిపింది. ఆ రెండు గంటలు మాట్లాడిన మాటల్లోనే తెలిసింది అతనిలో ఎంత పరిపక్వత ఉందో, సంస్కారముందో, ముఖ్యంగా లయ ని ఎంత ఆరాధిస్తున్నాడో. ఆ అమ్మాయి అన్నీ ఆలోచించి తనకు తగినవాడినే ఎన్నుకుందని అనిపించింది. తన కూతురు చేయి రంజిత్ చేతిలో పెడుతున్నప్పుడు అతని ముఖంలో వికసించిన ఆనందం చూసి అనుకుంది తను ఇలా ధైర్యం చేయడం సరైనదేనని.

'నీకు పెట్టిన పరీక్షలో నెగ్గావు. మా అమ్మాయికి తగిన వరుడువి నీవే, అన్నట్టుగా చిరునవ్వు నవ్వింది గీత. "సారీ రంజిత్ నిన్ను యక్ష ప్రశ్నలు వేసి వేదించాను. మరి నా ప్రియమయిన కూతురికి తగినవాడివో కాదో అని చూడాలికదా..." సరదాగా అంది గీత. "ఆంటీ, మీకు ఎలా ధన్యవాదాలు చెప్పాలో తెలియడం లేదు. మేము కోరుకున్న జీవితాన్ని మాకు ప్రసాదించారు మీరు. మీకు సర్వదా ఋణపడి ఉంటాము," పాదాభివందనం చేసాడు రంజిత్.

"అమ్మా..." లయ గొంతులో కృతజ్ఞతాపూర్వక మార్దవం, ప్రేమ. గట్టిగా హృదయానికి హత్తుకుంది తన కూతురుని గీత.

"అమ్మా..., నాన్నకు తెలియకుండా ఈ నిర్ణయం తీసుకున్నావంటే ఎంత ధైర్యం చేసావో తెలుసమ్మా. నీకు ప్రేమంటే ఏమిటో తెలియదని, మరెన్నో మాటలతో నిన్ను బాధపెట్టాను. క్షమించమ్మా.... " కన్నీళ్ళు పెట్టుకుంది లయ. "నీ ప్రేమకు ఎల్లలు లేవని, కండిషన్లు లేవని తెలిసిపోయిందమ్మా. నాకోసం నువ్వింత ధైర్యం చేసావు కానీ నాన్న బామ్మ నిన్నెంత చిత్రవధ చేస్తారో అని భయంగా ఉంది. " కదలకుండా నిల్చున్న లయ కళ్ళల్లో తల్లిని గురించిన ఆందోళన.

"వాళ్ళు ఇప్పుడు నన్నేం చేయలేరు లయా. ఎప్పుడో తీసుకోవాల్సిన నిర్ణయం ఇది.

"అంటే?"

లయ కళ్ళల్లో ప్రశ్నకు జవాబుగా చేతిలోని అపాయింట్మెంట్ ఆర్డర్ చూపించింది. నా చిన్నప్పటి ఫ్రెండ్ శోభ గురించి ఎప్పుడూ చెపుతాను కదూ. తను వాళ్ళ కంపెనీలో నాకో చిన్న ఉద్యోగం ఇప్పించింది. ఈరోజే వరంగల్ వెళ్తున్నాను.

"అమ్మా... నిజమా?" సంభ్రమంగా అడిగింది లయ.

"అవునమ్మా, నీదగ్గరే నేర్చుకున్నాను స్వతంత్రంగా ఆలోచించడం. ఎలాంటివాడయినా సరే భర్తే ప్రత్యక్ష దైవం అనే పాత నానుడి నమ్మి స్త్రీ తన అస్తిత్వాన్ని కోల్పోకూడదని నమ్ముతున్నాను."

"అయాం ప్రౌడ్ ఆఫ్ యు అమ్మా!"

"సరే సరే ఇక చాలు, ఆలస్యం చేయకుండా వెళ్ళండి," అంటూ ఇద్దరి చేతులూ పట్టుకుని నవ్వుతూ ద్వారం వేపు చూపించింది.

ఆ కొత్త జంట అలా చేయీ చేయీ పట్టుకుని, కొత్త జీవితం లోకి, కొత్త అడుగులు వేస్తూ వెళుతుంటే, కనుమరుగయేంతవరకూ చూసి కళ్ళు తుడుచుకుంది గీత.











# ADIVI BAPIRAJU

# అడివి బాపిరాజు

**- By Surya Enjam**

**Adivi Bapiraju garu** (1895-1952) remains an unparalleled literary and artistic figure in the Telugu cultural landscape. A novelist, poet, playwright, editor, lawyer, art director, and above all, a patriot—Bapiraju did not merely exist within these roles; he lived and breathed them. His words painted images as vividly as his brushstrokes, and his literature resonated as powerfully as his nationalist ideals.

### The Literary Mastery of Bapiraju

Bapiraju's literary contributions straddle two distinct realms—social narratives and historical fiction. His novels like Narayana Rao, Thoofan, and Jajimalli explore themes of contemporary society, exposing class struggles and human emotions with an unflinching gaze. He did not hesitate to depict the lives of the underrepresented, making his fiction a mirror to social realities.

On the other hand, his historical novels—Himabindu, Gona Ganna Reddy, and Amshumathi— transport readers to different epochs, breathing life into characters that history had nearly forgotten. His narrative style fused historical accuracy with poetic imagination, making his works both educational and emotionally immersive. Though he left Madhuravani and other works incomplete, its existing portions still testify to his commitment to blending strong storytelling with historical depth.

Recognition came early and unequivocally. In 1934, Andhra University honored Narayana Rao novel with the first prize, alongside Veyi Padagalu by Viswanatha Satyanarayana. This was not mere recognition—it was an acknowledgment of his place among literary greats. His novels transcended linguistic boundaries, finding readers across Tamil, Kannada, Malayalam, Punjabi, Hindi, and even Russian. His influence extended beyond the Telugu-speaking populace, proving that his themes were universal, his storytelling timeless.

# ADIVI BAPIRAJU






# అడివి బాపిరాజు

### Poetry that Speaks to the Soul

Bapiraju did not confine himself to one genre or subject. His poetry explored the delicate nuances of romance, the grandeur of nature, the fervour of patriotism, and the depth of devotion. His verses did not just describe emotions; they evoked them. His words moved like waves, surging with passion when needed and retreating into introspection when called for.

Not limited to poetry and fiction, he penned thought-provoking essays and articles in both Telugu and English. His intellectual curiosity, coupled with his expressive power, made him a voice that scholars engaged with in their academic pursuits. Many researchers have examined his narratives in their doctoral theses, further cementing his legacy in literary circles.

### The Artist's Brush and the Nationalist's Vision

Beyond literature, Bapiraju wielded his paintbrush with equal mastery. Trained under Oswald J Couldrey and Pramod K Chatterjee, he developed the exquisite 'Andhra School' of painting, a unique blend of traditional themes and modern techniques. His paintings spoke of elegance and precision, capturing the essence of Telugu heritage. The great Viswanatha Satyanarayana himself acknowledged, *"Bapiraju is the greatest creative; no one can match his skill, not even me."* Such a tribute from a stalwart only underscores the depth of Bapiraju's artistic genius.

His nationalism did not rest in words alone; he lived it. An ardent Gandhian, he infused his ideals into his works, inspiring generations to rethink their roles in society. He did not merely observe history— he shaped it through his art, literature, and activism.

### A Legacy That Endures

Adivi Bapiraju's contributions remain imprinted in Telugu literature, art, and intellectual thought. His novels continue to be read, his poetry still resonates, and his paintings stand as testaments to an era that blended tradition with modernity. He was not just a writer or a painter—he was a visionary who believed in the power of expression to ignite change.

As we remember Bapiraju today, we do not just recall a man of many talents; we celebrate a force that transformed Telugu literature and art forever. His legacy is not one of mere remembrance but of continued inspiration, urging us to create, to think, and to dream.

This article wouldn't have been possible without the books by Dr. Velamala Simmanna, the article by Sri Ramakrishna Prasad, and the continuous support of Sri Kiran Prabha.

Picture by
Satya Srinivas Kumar from Behance.

Article By :
**Surya Enjam**



- నరేంద్ర మధురాంతకం

# యెడింబరో

నేడు మరణించి మూడు శతాబ్దాల క్రితం పుట్టడం లాంటిది
యెడింబరో అనుభవం. శాంతములేని లోకమంత అమరమైన
శ్మశానమాల అంటుంది యెడింబరో
పెక్కింతలుగా తానే పగలగొట్టేసిన కవితగుల్ల పక్కన పెద్దనత్తలా
పడివుంది యెడింబరో. కావ్యపు కొన్ని కోణాలపైనా అందుకోలేని
కన్ని టెంటికళ్ళ ఆక్టోపస్‌లా దిగాలుపడివుంది యెడింబరో.
కవితగా వొదగలేని, కావ్యంలా యెదగలేని కావ్యం యెడింబరో.
కాలపు గాజు కుప్పెలో, హేమంతద్రవంలో యీదులాడుతున్న
వెయ్యికాళ్ళ యెంద్రకాయ యెడింబరో. తెలుగు ఆరు రుతువులనూ
ఇంగ్లీషు నాలుగు రుతువులనూ యెగతాళి చేస్తూ యెడింబరోలో
రెండే రుతువులు రాజ్యం చేస్తాయి.
చలికాలమూ, పండు చలికాలమూ!
సూర్యుడీవూరికి వెన్నుచూపెట్టి పారిపోయాడు. చంద్రుడీవూరిని
చూడలేక మబ్బుల వెనుక దాక్కున్నాడు. వీళ్ళు సీమెట్రీల హీటర్లతో
చలికాచుకుంటూ రాత్రుల్ని పగళ్ళుగా వెలిగించుకుంటారు.
కెతెద్రళ్ళ తలుపుల వురికొయ్యలకానుకుని
బాగ్‌పైపర్ పాటల విషాదజీరలకు
పరవశంగా తలలూపుతారు.
కోతినుంచీ మనిషి పుట్టాడని తెలుసుకునేందుకు యెడింబరో
కోటనుంచీ కొత్త అసెంబ్లీ వరకూ రాయల్ మైల్లో నడిస్తే చాలు.
జాన్ నాక్స్ 1 యింటి పక్క, యెడింబరో విశ్వవిద్యాలయ గోడల
కానుకున్న మశీదు మతాల మర్మమేదో హెజాయిస్తుంది.
కాథలిక్కులూ, ప్రొటెస్టంట్ల కురుక్షేత్రంలో హిందూమందిరం
భగవద్గీత భోదిస్తుంది. సెటిలైట్ గ్రామాల అభద్రతకూ, నడి
వీధుల తెంపరితనానికీ యూనివర్సిటీ లైబ్రరీ పబ్బులో సంధి
కుదురుతోంది. శివార్ల కవతలి మైదానాల్లోని గొర్రెల మందల
వెనకెళ్ళిపోయిన రాబర్ట్ బర్న్స్ కోసం రీజెంట్ రోడ్ మాన్యుమెంట్
గొంతెత్తి పిలుస్తోంది. వూరిమధ్యలో వాల్టర్‌స్కాట్‌ను కాల్పనిక
సాలెగూడు బంధించేసింది. పాత యెడింబరో సందుల్లో కానన్
దయల్ యింకా షెర్లక్ హోం కోసం గాలిస్తూనే వున్నాడు.
గమ్యాలు లేని నిరంతర యాత్రికులతో ప్రిన్సెస్ స్ట్రీట్
ప్రపంచపు నమూనాల బతికిన కాలేజీగా తయారయింది.
చలికి గడ్డకట్టుకుపోయిన యిండ్లను విస్కీ ఫ్యాక్టరీల వేడిగాలులు
కరిగిస్తున్నాయి. ట్రంకుపెట్టెతో వచ్చిన బారిష్టరు పార్వతీశం
కోసం వెతికేవాళ్ళకు హోండెలివరీ డబ్బాలతో సైకిళ్ళ పైన తిరిగే
తెలుగు కుర్రాళ్ళే కనబడతారు. తెలుగు రాష్ట్రాలు లోతియన్ బస్సుల
కంపెనీని తమ ఆర్టీసీలను లీజుకు తీసుకోమని కోరుతున్నాయి.
యెడింబరో కౌన్సిల్లో పునస్చరణ తరగతులకు వెళ్ళక తప్పదని
ఫెయిలయినవాళ్ళను హైలాండ్ మీదుగా గ్రీన్‌లాండ్‌కు తరలిస్తారని
భారతదేశపు బడా రాజకీయనాయకులు భయపడుతున్నారు.
మిష్టర్‌హైడ్ సమాధిపైన డాక్టర్ జెకిల్ రాసిన అబిచ్యూరీ గీతం
యెడింబరో షేక్స్‌పియర్ రాయడం మరిచిపోయిన అబ్సర్డ్‌డ్రామా
లండన్

జాన్ నాక్స్ - 16వ శతాబ్దానికి చెందిన కరుడు కట్టిన ప్రొటెస్టంట్ మతాధికారి అప్పటి స్కాట్లాండ్ రాణి కాతలిక్కు మేరీస్టువర్ట్‌తో ఢీకొని ఆమెకు మరణశిక్ష పడేవరకూ నిద్రపోనివాడు.

రాబర్ట్ బర్న్స్ - ఇంగ్లీషు రొమాంటిక్ యుగానికి ఆద్యుడుగా గుర్తించే 18వ శతాబ్దపు రాబర్ట్‌బర్న్స్‌ను స్కాట్లాండ్ ప్రజలిప్పటికీ తన జాతీయ కవిగా గౌరవిస్తారు.

సర్ వాల్టర్ స్కాట్ - 18వ శతాబ్దపు వాడైన స్కాట్‌ను స్కాట్లాండ్ వాళ్ళంతా తమ మహోన్నత సాహిత్యకారుడిగా గౌరవిస్తారు. చారిత్రక నవలారచనకు మూలపురుషుడైన స్కాట్‌కు యెడింబరో నగరపు ప్రధాన కూడలిలో అతిపెద్ద జ్ఞాపకమందిరం కట్టారు. ఆయన మరణించిన ఐదు ఏళ్ళతర్వాత స్కాట్లాండ్‌లోని మరో ప్రధాననగరం గ్లాస్కోలో 80అడుగుల స్థంబంపైన ఆయన పెద్ద విగ్రహాన్ని ప్రతిష్టించారు.

సర్ ఆర్థర్ కానన్ దయల్ - 20వ శతాబ్దపు కానన్ దయల్ డిటెక్టివ్ నవలా రచయితగా ప్రపంచ ప్రసిద్ధి పొందాడు. ఆయన సృష్టించిన షెర్లక్ హోంస్ పాత్ర అజరామరమైంది. ఆయన యెడింబరోలోనే పుట్టి పెరిగాడు.

బారిష్టరు పార్వతీశం - మొక్కపాటి నరసింహశాస్త్రి గారి బారిష్టరు పార్వతీశం యెడింబరో కొచ్చి యూనివర్సిటీలో మూడేళ్ళు చదువుకుని బారిష్టరు డిగ్రీ తెచ్చుకుని తిరిగ ఇండియా కెళ్తాడు. అది దాదాపుగా శతాబ్దం కింద జరిగిన సంగతి.

డాక్టర్ జెకిల్ అండ్ మిస్టర్ హైడ్ - పగటిపూట సాత్వికుడైన డాక్టర్ జెకిల్ రాత్రుల్లో ఆర్ యల్ స్టీవెన్సన్ 19వ శతాబ్దంలో యెడింబరోలో పుట్టిన యీ మహారచయిత మరో నవల ట్రెజర్ ఐలాండ్ కూడా ప్రసిద్ధమైనదే.

టొబియాస్ స్మొలెట్ - 18వ శతాబ్దపు తొలి దశాబ్దాల్లో యెడింబరో దగ్గరి చిన్న గ్రామంలో పుట్టిన స్మొలెట్ నవలా ప్రక్రియకు స్థిరత్వాన్ని చేకూర్చిన మహా నవలాకారులు నల్గురిలో ఒకడు. ఆయన రాసిన రొడరిక్ రాండాం, హంఫ్రీ క్లింకెర్, పెడిగ్రీ పికెల్ మొదలైన పికరెస్క్ నవలలు కొత్తదారుల్ని వేశాయి.

పికరో అంటే అనాథ అని అర్థం. అమాయకులూ, నిర్ధనులూ అయిన మామూలు వ్యక్తుల అనుభవాల్ని, హాస్యవ్యంగభరితంగా చెప్పేవే పికరెస్క్ నవలలు.

# TAL
## ఉగాది వేడుకలు


London (TAL)


TELUGU ASSOCIATION OF LONDON (TAL)
తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్
2024


sponsored by
FOOD LORDS
JK ACCOUNTANTS
incepteo


TELUGU ASSOCIATION OF LONDON (TAL)
Sathyam







# TAL

## ఉగాది వేడుకలు

TAL 20 Years of Service 2005-2025

















# TAL
## ఉగాది వేడుకలు


TELUGU ASSOCIATION OF LONDON (TAL)


TELUGU ASSOCIATION OF LONDON (TAL)
తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)














TELUGU ASSOCIATION OF LONDON (TAL)
తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)
శ్రీ క్రోధి ఉగాది వేడుకలు - 2024

# TPL

# TAL PREMIER LEAGUE

Telugu Association of London (TAL) successfully conducted its flagship sporting Event.

LEO Global TAL Premier League (TPL-2024 The Mega Final matches were grandly held at Slough Cricket Club, Langley, England, on Sunday, 11th August 2024.

Over 14 exciting weeks, 10 franchises, 200 players, five committee members, three advisory board members, and five disciplinary committee members came together to make TPL-2024 a grand success. The event featured games and entertainment programs for children and adults, creating a vibrant and joyful atmosphere. It was a pleasure to enjoy this fun-filled day with our Telugu families and celebrate the spirit of community and sportsmanship

## LEO TPL 2024

**Runners** 2 — COOL CRUISERS
Captain **Dhanunjay Maddukuri**
Franchise Owner **Sarath Putta**

**Champions** 1 — IT TREE WARRIORS
Captain **Dhanunjay Maddukuri**
Franchise Owner **Vikas Parre**

**3rd Place** 3 — DJ WARRIORS
Captain **Dhanunjay Maddukuri**
Franchise Owner **Srinivas Cheruku**

- Man of the Series: Akash Bhandari (IT Tree Warriors)
- Best Bowler: Sai Parasuram (Cool Cruisers)
- Best Batsman: Akash Bhandari (IT Tree Warriors)


TELUGU ASSOCIATION OF LONDON (TAL)
TPL 2024
LEO
CHAMPION
2024
£3000.00















# TPL 2024


TELUGU ASSOCIATION OF LONDON (TAL)




TELUGU ASSOCIATION OF LONDON (TAL)
TELUGU ASSOCIATION OF LONDON
£1500.00


TELUGU ASSOCIATION OF LONDON (TAL)




LEO TPL 2024





# TPL 2024










TELUGU ASSOCIATION OF LONDON (TAL)


TELUGU ASSOCIATION OF LONDON (TAL)





# TPL WOMEN 2024

# LEO TPL 2024

The **TAL-WPL Women's Premier League** T10 Cricket Tournament, organised by TAL, was a remarkable initiative to encourage women in sports, especially cricket. This year's tournament was held in an exciting T10 format, featuring four dynamic teams: **IT Tree Warriors, Vikings, Telugu Tigress, and Galaxy Girls.** In a special gesture during the event, Chairman **Ravi Sabba** on behalf of TAL raised funds and generously donated funds for the purchase of an archery kit and extended his support to **Shanmukhi Nagasai,** a talented young athlete from Vijayawada who is making her mark at the national level in archery




Chairman **Ravi Sabba** congratulated the tournament's winners and runners-up and extended heartfelt thanks to all the franchises, players, and supporters for making the **LEO Global TPL** a grand success. As the largest **T20 Cricket League** organised by a Telugu community organisation in Europe, **TPL** continues to unite and connect Telugu families across the UK through the spirit of sport.

**Satya Peddireddi,** in Charge of Sports and **TPL**, and the entire **TPL** Committee were especially appreciated for their outstanding efforts in organizing and executing the tournament successfully.

# TPL WOMEN 2024





















# TPL WOMEN 2024



















# Volley Ball 2024





















# TAL
## దీపావళి వేడుకలు











# TAL
## క్రిస్మస్ వేడుకలు
















# TAL

## Children's Day





















# TAL
## Children's Day


















# TAL
# సంక్రాంతి సంబరాలు
## EAST LONDON













ముగ్గుల పోటీలు





బొమ్మల కొలువు

# TAL
# సంక్రాంతి సంబరాలు
## EAST LONDON












# TAL
## సంక్రాంతి సంబరాలు
### EAST LONDON










# TAL
## సంక్రాంతి సంబరాలు
WEST LONDON








# TAL
## సంక్రాంతి సంబరాలు
WEST LONDON











# TAL
## సంక్రాంతి సంబరాలు
WEST LONDON

















# TAL AGM


TELUGU ASSOCIATION OF LONDON (TAL)
తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)
OCIATION OF LONDON (TAL)


TELUGU ASSOCIATION OF LONDON (TAL)
తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)
TELUGU ASSOCIATION OF LONDON (TAL)
తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్)



# TAL
## స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు












# TAL
# శతావధానం

















# with our Proud Sponsors









# ఇంగ్లీష్ రివియేరా

# English RIVIYERA

- డా॥నిమ్మగడ్డ శేషగిరిరావు, జయశ్రీ అట్లూరి

సముద్రంలో తేలుతున్న వెన్న ముద్దలాంటి ఇంగ్లీషు దేశానికి తీర రేఖ ఏమి తక్కువ? కాకపోతే ఆర్కిటిక్ సర్కిల్ కు చేరువలో ఉండే శీతల దేశం కాబట్టి, సెప్టెంబరు నుండి మార్చ్ వరకు ఇక్కడ చలి వణికిస్తుంది. జీవన విధానమంతా చలికి తగ్గట్టు మార్చుకోవలసిందే. ఇక అప్పుడు తీర రేఖ ఎంత ఉండి ఏమి లాభం? కాని ఇందుకేనేమో, చలి తక్కువగా ఉండే ఆరు నెలలు, అంటే మార్చ్ నెల మధ్య నుండి, సెప్టెంబర్ మధ్య వరకు మాత్రం ఈ దేశం ఉత్సవవాతావరణంతో వెలిగి పోతుంది. మొదటిగా, తొలి చివుళ్ళు లేత ఎరుపులో పొటమరించటంతో, దేశం బద్దకం వదిలించుకుని వేసవి సందడికి సన్నద్ధమవటం మొదలు పెడుతుంది. నవ నవలాడే నవ పత్ర హరిత హర్షావిష్కారాలు, మంచు స్నానాలతో పునీతమైన మరి కొన్ని వృక్షాల అతిశయం, పచ్చని పరకలమీద తుషార తునకల వజ్రపు మెరుపులతో వసంతం వెల్లి విరుస్తుంది. వసంతోత్సవ ఉత్సాహం ప్రజల మనసులలో క్రొత్త ఆశలు రేకెత్తిస్తుంది. రంగురంగుల పూలు తెస్తుంది. ఇదే వాతావరణం సంవత్సరం పొడుగునా ఉంటే ఇక్కడి ప్రజలను పట్టి ఉంచటం కష్టమేమోనని నాలాంటివారికి అనిపిస్తుంది. ఈ కాలంలో, సూర్యుడి ప్రతాపం పెరిగిన కొద్దీ, సముద్ర తీర రేఖా ప్రాంతాలలో నిత్యసంబరం అంబరాన్నంటుతూ ఉంటుంది. ఎండాకాలం వారాంతాలలో సముద్ర తీరం వైపు సాగే రోడ్ల మీద కార్ల మీద చిన్న బోట్లు వేసుకుని, కార్ల నిండా పిల్లా జెల్లా తో సాగిపోయే వాళ్ళెందరో కనపడతారు.

ఎన్నో పర్యావరణ కారణాల వలన, బ్రిటిష్ సముద్ర తీరం ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా ఉంటుంది. కొన్ని చోట్ల బురదగా ఉంటే, కొన్ని చోట్ల గుండ్రటి గుండ్రాయిలతో నిండి ఉంటుంది. కొన్ని చోట్ల గులక రాళ్ళతోనూ, మరి కొన్ని చోట్ల రంగు రంగుల పూసల మాదిరిగా ఉన్న ఇసుక ఉంటుంది. కొద్ది చోట్ల మాత్రమే, వేళ్ళ సందుల్లో నుండి జారి పోయే వెచ్చని స్వచ్ఛమైన ఇసుక కనపడుతుంది. పిల్లలకు, అటువంటి చోట్ల పిల్లలై పోయే పెద్దవాళ్ళకు సైకత శిఖరాలు, ప్రాకారాలు, కోటల నిర్మాణ చాతుర్యాలను చాటుకోవటానికి ఈ ఇసుక నిండిన తీర ప్రాంతాలు రోజుల తరబడి చక్కని హాయిని అందిస్తాయి. మంచి వేసవి కాలంలో అక్కడికి వెళ్ళటం అందరూ ఎదురు చూసే తరుణం. కోవిడ్ కాలంలో ఒంటరితనపు కోరలలో చిక్కుకున్ననాకు, ఒక మంచి తీర ప్రాంతానికి పిల్లలతో వెళ్ళాలనిపించింది. కాని, ఎక్కడకు వెళ్ళటం??

22 సం. క్రిందట, వృత్తి పరంగా ఉన్నతిని వెతుక్కుంటూ బ్రిటన్ లో అడుగు పెట్టిన నేను , తూర్పు యోర్క్ షైర్ లో శిక్షణ పొందుతున్నప్పుడు, అప్పట్లో నాకు దిశా నిర్దేశం చేసిన డాక్టర్ డేవిడ్ రయన్, ప్రతి సంవత్సరం వేసవిలో తన కుటుంబాన్ని డెవన్ సముద్ర తీరానికి తీసుకెళతానని చెప్పేవాడు. ప్రతి సారీ అక్కడకే వెళుతున్నా తన పిల్లలకు విసుగు ఉండదని ఆయన చెప్పేవాడు. పైగా ఆయన చిన్న తనంలో తన తల్లిదండ్రులతో కలసి తను కూడ డెవన్ వెళ్ళేవాడినని, ఎంతో పారవశ్యంతో చెప్పేవాడు. అన్ని తరాలను, అన్ని సంవత్సరాల పాటు అలరించిన డెవన్ ప్రత్యేకత ఏమిటో నేను కూడా ప్రత్యక్షంగా చవి చూడాలని అప్పట్లో అనుకునే వాడిని. అంటే ఒక విధంగా ఇది నా చిరకాల వాంఛ.

ఇంగ్లాండ్ లో 'డెవన్' అనే పేరు కొందరికి 'దేవలోకం' లా వినిపిస్తుంది. ముఖ్యంగా, వెచ్చటి ఎండ, మెత్తటి ఇసుక, నీలాకాశం ఉంటే చాలనుకునే వారికి. డెవన్, కార్న్ వాల్ రెండూ బ్రిటన్ కు నైరుతి మూలగా ఉంటాయి. ఇంగ్లీష్ ఛానెల్ తీర ప్రాంతం ఇది. వాతావరణం బాగున్న రోజు, కొన్ని చోట్ల ఇంగ్లీష్ ఛానెల్ కు అవతలి వైపున ఉన్న ఫ్రెంచి తీరం కనపడుతుందంటారు. అంటే ఫ్రాన్స్ ఈ ప్రాంతానికి పొరుగు అన్న మాట. డెవన్, కార్న్ వాల్ రెండూ బ్రిటన్ లో స్థానిక పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన 84 కౌంటీలలో ఉన్నాయి. నైసర్గికంగా ఈ రెండూ ఆహ్లాదకరమైన ప్రాంతాలైనా, డెవన్ ముఖ్యంగా రెండు తీర ప్రాంతాలతో, వెచ్చని వాతావరణం, ఇంకా రకరకాల ఆల్చిప్పలు, శంఖువులు దొరికే శుభ్రమైన మెత్తని ఇసుకతో విశేషంగా ఆకర్షిస్తుంది. వీటితో పాటుగా, మిగిలిన సాగర్ తీరపు పట్టణాలైన బ్లాక్ పూల్, స్కార్ బరా, టెన్ బీ, మార్గేట్, బోర్న్ మత్, బ్రయిటన్ మొదలైనవి కూడ వేసవి శలవుల తావులుగా ప్రాచుర్యంలో ఉన్నా, వీటి ఘనత వీటిదే.

2021 ఆగస్టు నెల మొదట్లో, వారాంతానికి బాంక్ హాలిడే తోడౌతుంది. ఆ మూడు రోజులు, డెవన్ లోని ఇంగ్లీషు రివియేరాలో గడపాలనుకున్నాము. ఇటాలియన్ భాషలో రివియేరా అంటే తీర ప్రాంతమని. కాని ఫ్రెంచ్ రివియేరా, ఇంగ్లీష్ రివియేరా అని

2021 ఆగస్టు నెల మొదట్లో, వారాంతానికి బాంక్ హాలిడే తోడౌతుంది. ఆ మూడు రోజులు, డెవన్ లోని ఇంగ్లీషు రివియేరాలో గడపాలనుకున్నాము. ఇటాలియన్ భాషలో రివియేరా అంటే తీర ప్రాంతమని. కాని ఫ్రెంచ్ రివియేరా, ఇంగ్లీష్ రివియేరా అని మనం అంటున్నప్పుడు, ఆ పదం ఇంకా చాలా అర్ధాన్ని మూట కడుతుంది. సమ శీతోష్ణ వాతావరణం, ఇసుక నిండిన సముద్ర తీరం, నీలాకాశానికి అద్దం పడుతున్నట్లుండే ఉన్మత్త సాగరం, వీటన్నిటితో జత కట్టిన చెట్టూ చేమా ఇవన్నీ కలిస్తేనే రివియేరా. వీటన్నిటినీ కలిపి మనకందించేదే ఇంగ్లీషు రివియేరా.

డెవన్ ప్రాంతపు దక్షిణ తీరమంతా 22 మైళ్ళ పొడవున విస్తరించి ఉన్నదే ఇంగ్లీషు రివియేరా. దీని మీద టోర్కీ, పెయిన్టన్, బ్రిక్సామ్ అనే ముచ్చటైన మూడు పట్టణాలు చూడదగినవి. మేము బయలుదేరిన రోజు, అదృష్టవశాత్తూ వాతావరణం చాలా బాగుంది. బ్రిటన్ లో ఎటువంటి విలాస యాత్రకైనా ఇది చాలా ముఖ్యం. నేనుండే బర్క్ షైర్ నుండి ఇంగ్లీష్ రివియేరా చేరుకోవాలంటే మూడు గంటల ప్రయాణం. లండన్ నుండి బ్రిస్టల్ వరకు వెళ్ళే M 4 జాతీయ రహదారి మీదగా బ్రిస్టల్ చేరుకుని అక్కడ నుండి దక్షిణ దిశగా సాగిన M 5 ఎక్కాము. ఎక్సిటర్ అనే పట్టణం దాటి తీరం వైపుకు సాగిన కొద్ది సేపట్లోనే, "ఇంగ్లీష్ రివియేరాకు సుస్వాగతం" అనే బోర్డు దాటి సాగిపోతుండగానే రోడ్డు పక్కన, తాటి, ఈత, పోక చెట్ల సంతతికి చెందిన పామ్ చెట్లు, బ్రహ్మజెముడు మొక్కలు కనిపించ సాగాయి. వీటిని చూడటంతోనే, చల్లని బ్రిటన్ వదలి సమశీతోష్ణ ప్రాంతం చేరుకున్న వెచ్చని భావం కలిగింది మాకందరికీ. త్వరలోనే మా గమ్యం, టోర్కీ పట్టణం చేరి పోయాము.

టోర్కీ పట్టణం:

టోర్కీ సాగర తీరంలో, అందులో నుండి ఉద్భవించినట్లున్న కొండలమీద పరచుకుని ఉంది. ఇసుక నిండిన తీరం, చక్కని పూలతోటలు, తీరం వెంబడి సాగిపోయే రోడ్డు సముద్రాన్ని పట్టణంతో కలుపుతున్నాయి. సముద్రానికి అభిముఖంగా జనావాసపు సందడితో షాపులు, రెస్టారెంట్లు, వందలకొద్దీ పడవలు నిలిచిన రేవు చాలా చాలా దూరం పాటు కొలువు తీరి ఉన్నాయి. మా బస, టి.ఎల్.హెచ్. కార్ల్ టన్ రిసార్ట్ లో ఏర్పాటు చేసుకున్నాము. ఇక్కడున్న వారిలో చాలా మంది అరవైలు దాటిన వారే. బ్రిటన్ నలు మూలలనుండి ప్రత్యేకంగా నిర్వహించబడే టూర్ బస్సులలో ఇక్కడికి చాలా మంది వస్తారట. కుటుంబంతో పాటు కలసి ఉండటానికి అవసరమైన సదుపాయాలన్నీ ఇక్కడ చక్కగా ఉన్నాయి. ఇక్కడకు చేరుకోగానే, ఒక చక్కని సాగరతీరపు 'హాలిడే' కు వచ్చిన ఆనందం మొదలయింది.

అపరాధ పరిశోధన/హత్యానేర సాహిత్యానికి నేపథ్యం:

హాలిడే అనుకోగానే పిల్లలు, పెద్దవాళ్ళం అందరమూ ఆ ప్రాంతం గురించి రిసెర్చ్ మొదలు పెట్టేస్తాము. ఇందులో భాగంగా తెలుసుకున్నదేమిటంటే, 1999లో లండన్ వెస్టెండ్ ( ప్రపంచ ప్రఖ్యాత నాటక రంగపు, విశ్వ విఖ్యాత వేదికలుండే చోటు) లోని, సెయింట్ మార్టిన్ థియేటర్లో మేము చూసిన నాటకం, "ది మౌస్ ట్రాప్" రచయిత్రి, అగథా క్రిస్టీ, సొంతూరు టోర్కీ అని. ఆమె సృష్టించిన బెల్జియన్ గూఢచారి(డిటెక్టివ్), ఎర్క్యూల్ ప్రోరో (33 పుస్తకాలు), మిస్ మార్పుల్ (12 నవలలు, 20 కథలు), నిత్య నూతనంగా బ్రిటిష్ వారి హృదయాల్లో నిలిచి పోయారు. సినిమా కైతే జనం చూస్తేనూ, పుస్తకానికైతే జనం చదివితేనూ విజయవంతమైనట్లనుకుంటే అగథా క్రిస్టీ అత్యంత విజయవంతమైన రచయిత్రి. ఆమె రచనల (85 పుస్తకాలు) అమ్మకాల స్థాయి రెండు బిలియన్లకు పైనే. ఇంతటి అమ్మకాల స్థాయిని చేరుకున్న మరొక రచయిత విలియమ్ షేక్ స్పియర్ మాత్రమే.

19 వ శతాబ్దపు చివరి దశకంలో టోర్కీ లో జన్మించిన అగథా క్రిస్టీ, 86 ఏళ్ళ పండు వయసులో 1976 లో మరణించింది. ఒక విధంగా అగథా, టోర్కీ కి గారాబు పట్టి. ఇక్కడ అడుగడుగునా ఆమె జాడలను సగర్వంగా పట్టి యాత్రికులకు చూపించు కుంటారు టోర్కీ ప్రజలు. వాటిలో కొన్ని మర్డర్ మిస్టరీ టూర్లు ఉన్నాయి. మేము మాత్రం ఆమె పుస్తకాల్లో తరచూ చోటు చేసుకునే గ్రాండ్ హోటల్, ఇంపీరియల్ హోటళ్ళ మధ్య ఉండే మైలు దూరపు నడక దారి (అగథా క్రిస్టీ మైల్) ని ఎంచుకున్నాము. ఈ దోవ పొడవునా ఆమె పుస్తకాలలో పాత్రలకు సంబంధించిన ప్రదేశాల ప్రత్యక్ష వీక్షణం కలిగింది. మర్డర్ ఆన్ ది ఓరియంట్ ఎక్స్ ప్రెస్, ది డెత్ ఆన్ ది నైల్ లాంటి, నాకు పరిచయమున్న రచనలను మననం చేసుకుంటూ, వాటి గురించి మాట్లాడుకుంటూ నడుస్తున్నప్పుడు..మౌస్ ట్రాప్ నాటకం చూడటానికి లండన్ కు తీసుకెళతానన్నానని మా పిల్లలు నాకు గుర్తు చేశారు.

బ్రిటన్లో సమర్థులైన వంటవాళ్ళను కళాకారులంతగా గౌరవిస్తారు. అటువంటి కళాకోవిదుడైన 'సైమన్ హాల్ స్టన్' నడిపే రెస్టారెంటు టోర్కీ లో ఉంది. దాని పేరు, 'ది ఎలిఫెంట్'. ఈ రెస్టారెంటు లోకి ప్రవేశం దొరకటం దుర్లభంగా కనిపించింది. వచ్చే రెండు నెలల వరకు ఖాళీ లేదట. ఆఖరు నిముషంలో మారిన పరిస్థితుల వలన, మాకు ప్రవేశం దొరికింది. ఇక్కడ మెనూ లో 'మాస్టర్ షెఫ్' టివి షో లో చూపించే తరహాగా, కంటికి ఇంపుగా కూడా ఉండే వంటకాలు కొన్ని ఉన్నాయి. ఇవి వంటగాళ్ళ ఊహా లోకంలో జనించినవై ఉంటాయట. వాటి సంబంధించిన అన్ని అంశాలను వారు ఎంతో కాలంగా మనసులో మననం చేసుకుంటూ ఉంటారన్న మాట. అనుకున్నట్లే పెద్ద బిల్లు వచ్చింది. కాని కుటుంబం కోసం అప్పుడప్పుడూ ఆ మాత్రం తప్పదనుకున్నాను.

అప్పుడే కోవిద్ నిబంధనలను సడలిస్తూ ఉండటంతో, టోర్కీ యాత్రికులతో సందడిగా కళకళలాడుతూ ఉంది. వీరిలో ఎక్కువ మంది, ప్రపంచ యుద్ధాలు ముగిసిన కాలంలో, వాళ్ళ చిన్నతనంలో తల్లిదండ్రులతో కలసి ఇక్కడకు వచ్చిన వారై ఉంటారు. బాల్యపు అనుభవాలను వెతుక్కుంటూ వెళ్ళటం మానవ నైజమేమో. సాయంత్రమంతా అక్కడి ఇసుక బీచ్ లోనూ, గార్డెన్లలోనూ గడిపేశాము. సాయంత్రపు విశేషం ఇక్కడి, "ఫిష్ అండ్ ఛిప్స్". ఒక విధంగా దేశమంతా అర్రులు చాచే బ్రిటిష్ ఆహారం ఇదే. కాని ఇక్కడ మాత్రం, అక్కడి సముద్రంలో ఆ రోజు పట్టిన చేపలను, తాజాగా వండి మనకందించటంతో వాటి రుచి మరీ బాగుంది. మెరుస్తున్న సాయంత్రపు ఎండలో, అక్కడున్న సీ ఫుడ్ రెస్టారెంట్లు , పియర్ పాయింట్ల లో ఫిష్ అండ్ ఛిప్స్", నోట్లో ఇట్టే కరగిపోయిన "బ్రిక్సామ్ స్కాలప్స్" తో ఇంగ్లీషు రివియేరాలో మా మొదటి రోజు ముగిసింది.

రివియేరాలో రెండవ రోజు:

బ్రిటిష్ రివియేరాలో మా రెండవ రోజు, రెస్టారెంట్ బ్రేక్ ఫాస్ట్ తో మొదలయింది. ఒక మంచి సమతులాహారంగా అందించబడే ఈ బ్రేక్ ఫాస్ట్ లో మాంసకృత్తుల నిష్పత్తి ఎక్కువగా ఉండటంతో, చాలా సేపు ఆకలిని దరి చేరనీయదు. నా వరకు నాకు, ఇంగ్లీషు బ్రేక్ ఫాస్ట్ చాలా నచ్చుతుంది. తరువాత, హొటల్ నుండి బీచ్ వైపు నడుస్తుండగా దోవలో 'తోర్ అబీ' అనే కట్టడం కనిపించింది. దాదాపు **800** సంవత్సరాల నాటి పురాతన క్రైస్తవ మత కేంద్రం (మొనాస్టరీ) ఇది. దీనినిఆర్ట్ గ్యాలరీగా మార్చారు. దీని ప్రాంగణంలోనే స్పానిష్ బార్న్ అనే మరొక భవనం ఉంది. దాని ముందున్న బోర్డు మీదున్న సమాచారం ప్రకారం, **1588** లో బ్రిటిష్ సైన్యం, స్పానిష్ ఆర్మడా ( మిలిటరీ నౌకాదళం) ను ఓడించిన తరువాత, చెరపట్టిన ఖైదీలను ఇక్కడ ఉంచారట. ఇక్కడే "ది పొటెంట్ ప్లాంట్ గార్డెన్" ఉంది. దీని విశేషాలు అగథా క్రిస్టీ అభిమానులకు తెలిసే ఉంటాయి. ఆమె క్రైమ్ నవలల్లో వృక్ష సంబంధమైన రకరకాల విష పదార్థాలు, వాటి విరుగుడు గురించిన ప్రస్తావన ఉంటుంది. ఇక్కడ అటువంటి విషపు మొక్కలు, విరుగుడు మొక్కలు ఉన్నాయి. అంటే ఆమె నవలలో వ్రాసిన విషయాలు, ఈ విషయం మీద అవగాహనతో వ్రాసినవని తెలిశాక, అగథా అంటే గౌరవం మరింత పెరిగింది.

తోర్ అబీ నుండి కొంత దూరంలో, సముద్రపుటొడ్డున ప్రిన్సెస్ గార్డెన్స్ ఉన్నాయి. అక్కడ ఎడ్వర్డియన్ **(1901-1914)** శైలిలో నిర్మించబడిన ఒక పెవిలియన్ ఉంది. ఈ రెండు కూడ అగథా క్రిస్టీ, "ది ఎ బి సి ఆఫ్ మర్డర్స్' లో చోటు చేసుకున్నాయి. మా అమ్మాయిలు, ప్రిన్సెస్ గార్డెన్స్ లో జయింట్ వీల్ ఎక్కాలని ముచ్చట పడ్డారు. మనసులో గాబరా పడుతూనే వారితో కూడ వెళ్ళాను. అయితే అది నేను ఊహించుకున్నంత భయంకర అనుభవం కాదు. ఆ మహా చక్రం నెమ్మదిగా మమ్మల్ని పైకి తీసుకెళ్ళి, టోర్కీ చుట్టు పక్కల ప్రాంతాన్ని మొత్తంగా చూపించింది.

టోర్కీలో తిరిగి చూస్తున్నప్పుడు రెజినా హొటల్ ముందు, నీలం రంగు బోర్డు మీద, "ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్: **1806-1861**: పొయట్: లివ్డ్ హియర్ **1838-1841**" అని కనిపించింది. నాకు ఆ పేరు తెలియదు. ఈమె బానిస వ్యాపారంలో సంపన్నులైన బారెట్ కుటుంబానికి చెందినదని, తన జీవిత కాలంలో ఎన్నో కవితలు వ్రాసినా, బాల కార్మికుల విముక్తి కోసం ఆమె రచించిన కవితలు, ఆమె మరణానంతర కాలంలో ముఖ్యంగా అమెరికాలో ప్రాచుర్యం పొందాయని మాకు తరువాత తెలిసింది. ప్రముఖ రచయిత్రి వర్జీనియా వూల్ఫ్, కవి టెన్నిసన్ ల సమకాలీకురాలు ఈమె. ప్రముఖ ఇంగ్లీషు కవి రాబర్ట్ బ్రౌనింగ్ ను వివాహ మాడిందని వినికిడి. కేవలం మూడు సంవత్సరాల పాటు మాత్రమే ఈ భవనంలో నివసించిన ఈ కవయిత్రి జ్ఞాపకాలను శాశ్వతం చేసుకున్న స్థానికులు గొప్పవారనిపించింది.

ఆఫ్టర్ నూన్ టీ:

బ్రిటన్ 'టీ' ని ఆస్వాదించే దేశం. ముఖ్యంగా 'ఆఫ్టర్ నూన్ టీ' తీసుకోకుండా డెవన్ ట్రిప్పు పూర్తి కాదంటారు. సాగరాభిముఖంగా, ఒక కొండ కొమ్ము మీద ఉన్న ఇంపీరియల్ హోటల్ లో 'టీ' తీసుకోవాలనుకున్నాము. ఈ హోటల్ కూడ అగథా రచనలలో మనకు పదే పదే కనపడుతుంది. గతకాలం తాలూకు వైభవపు చిహ్నాలు ఇక్కడ చాలా కనిపిస్తున్నాయి.

మధ్యాహ్నం 2-5 గం.ల మధ్య, టీ తో పాటు రకరకాల తినుబండారాలెన్నిటినో తీసుకునే ఈ ఆచారాన్ని, విక్టోరియన్ టైమ్ (1837-1901) లో, 7వ బెడ్ ఫోర్డ్ డచ్చెస్, ఆనా ప్రవేశ పెట్టిందట. ఆ కాలంలో రాత్రి భోజనం కోసం ఎనిమిది గంటల వరకు ఆగలేక, మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో టీ తో పాటు, కేకు, బ్రెడ్ శాండ్ విచ్ లను పురమాయించేదట. డచ్చెస్ ఆనా, క్వీన్ విక్టోరియాకు మంచి స్నేహితురాలు కూడ. రాను రాను, విక్టోరియన్ సామ్రాజ్యంలో..రాజ వంశీయులు, చక్కని దుస్తులు ధరించి ఒక్కొక్క సారి ఒక్కొక్కరింట్లో టీ సమయం లో కలుసుకోవటం, ఒక ముఖ్యమైన సాంఘిక ప్రక్రియగా మారింది.

ముఖ్యంగా, డెవన్, కార్న్ వాల్ కౌంటీలు, గడ్డ కట్టిన మీగడ, జామ్ లు పూసిన స్కోన్ లను ఆఫ్టర్ నూన్ టీలో ముఖ్యమైన భాగంగా చేర్చాయి. స్కోన్, గోధుమ పిండితో తయారు చేసే తినుబండారం, ఏ విధంగా చూసినా, 'కేక్' అంత ఘనంగా ఉండదు. కొంచెం పొడి పొడిలాడుతూ, గట్టిగా ఉంటుంది. దీనిని మధ్యకు కోసి, పై భాగాన్ని క్రింది భాగాన్ని వేరు చేస్తారు. తరువాత వీటి మీద ముందుగా క్రీమ్ పూయాలా? జామ్ ముందుగా పూయాలా అనే విషయం మీద, డెవన్, కార్న్ వాల్ జనుల మధ్య వాగ్యుద్ధాలు ఎడతెగకుండా జరుగుతాయట. డెవన్ వారు స్కోన్ మీద, ముందుగా క్రీమ్ పూస్తే, కార్న్ వాల్ వారు ముందుగా జామ్ పూస్తారట. ఎవరికి వారే..వారిదే మంచి పద్ధతి అని చెప్పుకుంటుంటారు. ఇదెప్పటికీ తేలని సమస్య అని అందరికీ తెలుసు. పోనీ రాజ కుటుంబాలను జడ్జీలుగా తీసుకుందామా అంటే, బక్కింగ్ హామ్ ప్యాలెస్ కూడ ఈ విషయం ఇదమిత్థంగా, అధికారికంగా తేల్చి చెప్పదు. కాని, రాణీ గారి పూర్వపు ఆస్థాన వంటవాళ్ళు బయటకు చేరవేసిన విషయమేమిటంటే, అక్కడ కార్నిష్ పద్ధతిలో జామ్ ముందు, క్రీమ్ తరువాత పూసుకుంటారట. ష్ ష్, నేనేమీ చెప్పలేదు. మీరేమీ వినలేదు. ప్రస్తుతం పెద్దగా సమస్యలేమీ లేని సమాజంలో, జాతీయ సమస్యలు ఇలానే హాస్యం చిందిస్తూ ఉంటాయనుకుంటా!

రకరకాల పదార్థాలతో మా టేబుల్ నిండి పోయింది. కుకుంబర్, పొగ పెట్టిన సాల్మన్ చేప, హోమండ్ చీజ్ లతో నింపిన సాండ్ విచ్ లు, బాటన్ బర్గ్, విక్టోరియా రకాల కేకులు, మాకరూన్ లు, వెచ్చని స్కోన్ లు, వాటితో పాటు గడ్డకట్టిన మీగడ, స్ట్రా బెర్రీ జామ్ ఇలా ఒకటేమిటి అదీ నలుగురికి ఎక్కాతక్కీ సరిపోయేటన్ని ఆహార పదార్థాలను మా ముందుంచారు. చూస్తేనే సగం కడుపు నిండి పోయింది. దీని గురించి అందరూ ఎందుకంత గొప్పగా చెప్పుకుంటారో కూడ అనుభవంలోకి వచ్చింది. అంత ఆకలి మీద లేకపోతే వీటన్నిటినీ ఖాళీ చెయ్యటం కూడ మాకు కష్టమయ్యేది. అప్పటికే డెవన్, కార్న్ వాల్ ల మధ్య నడిచే స్పర్ధ గురించి మేము కూడ చర్చించుకున్నాము కాబట్టి, నిష్పాక్షిక దృష్టితో, కొన్ని స్కోన్లను కార్న్ వాల్ పద్ధతిలో జామ్ ముందు, క్రీమ్ తరువాత పూసుకుని తింటే, మరి కొన్నిటిని డెవన్ పద్ధతిలో క్రీమ్ ముందు, తరువాత జామ్ పూసుకుని తిన్నాము. మేమంతా ఏకగ్రీవంగా డెవన్ వారినే బలపరచాము.

టోర్కీలో ఉన్న రెండు రోజులు, మనఃశరీరాలు తేలికగా, ఆనందకరమైన సంతృప్తిని అనుభవించాయి. కాలగమనం గురించిన స్పృహ లేదు. వత్తిడి అంతకన్నా లేదు. నలుగురం పిల్లలమై పోయాము. పిల్లలకు ఇసుకకు అవినాభావ సంబంధముంటుందనుకుంటాను. బీచ్ లో నిదానంగా నడక, ఆల్చిప్పలు, రంగు రంగుల రాళ్ళు ఏరుకోవటం, నీలి సముద్రం మీద తేలే తెల్లని పడవలు, దూరంగా ఓడలు, నీళ్ళ మీద ఆటలాడే సాహసికులను చూడటం, మధ్య మధ్యలో అక్కడ దొరికే స్థానిక రుచులను ఆస్వాదించటం ఇదంతా మాకు 'నిర్విషీకరణ' (డి - టోక్సిఫికేషన్) లా అనిపించింది. అప్పుడే ఒకటి గమనించాను. ఇది వరకు బీచ్ లో మా పిల్లలు ఇసుకగూళ్ళు కట్టే వారు. ఈ సారి అది జరగలేదు. వాళ్ళు పెద్దవాళ్ళయ్యారనిపించింది. అంతే కాకుండా కరోనా కాలం, మన జీవితాలలో రెండు సంవత్సరాల కాలాన్ని మింగేసింది. నిశ్శబ్దంగా మా పిల్లలు, బాల్యం దాటి, 13 సంవత్సరాల వాళ్ళయారు. దానితో పాటే వాళ్ళ అభిరుచులు కూడా.

ఆ సాయంత్రం, పెయింట్టన్ పట్టణానికి బోట్ ప్రయాణం చేశాము. ఆ ఊరంతా తీర ప్రాంతానికి వచ్చిపోయే యాత్రికులకు అనుకూలంగా, రకరకాల ఆకర్షణలతో నిండి ముచ్చటగా ఉంది. ఇక్కడి నుండి చూడటంతో టోర్కీ పట్టణం పరచుకుని ఉన్న కొండ, సహజంగా జాలు వారి, సముద్రం మీదకు వాలి, ఒక శిలా తోరణం లా కనిపించింది.

బ్రిక్సామ్:

మూడవ రోజుకు, ఇంగ్లీష్ రివియేరాలా ఇక మిగిలింది బ్రిక్సామ్ పట్టణం. టోర్కీ నుండి 8-9 మైళ్ళ దూరం. ఇది పూర్వ కాలంలో ప్రధానంగా మత్స్యకారుల ప్రదేశం. బ్రిక్సామ్ ఊరు, హార్బరు చుట్టూ ఉన్న కొండల మీద నుండి, క్రింద ఉన్న హార్బరు వరకు పరచుకుని ఉంటుంది. రంగు రంగుల ఇళ్ళు కొండల వాలుకు రంగులద్దుతూ ఉన్నాయి. హార్బరు సమీపాన ఉన్న దుకాణాలు, సముద్ర జలపుష్పాల రెస్టారెంట్లకు అయస్కాంత శక్తి ఉన్నట్లు వాటి వద్ద జన సాంద్రత ఎక్కువగా ఉంది. బ్రిటన్ అంతటా బ్రిక్సామ్ పీతల గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటారు. ఇక్కడ రోడ్డు పక్కన ఉన్న చిన్న రెస్టారెంట్లలో కూడ వీటి గుజ్జుతో చేసిన స్టాండ్ విచ్ లను అమ్ముతున్నారు. పీతలను పట్టటానికి ఉపయోగించే క్రాబ్ కేజ్ లు కూడ అక్కడ కనిపించాయి.

'సర్ ఫ్రాన్సిస్ డ్రేక్' ఉపయోగించిన 'ది గోల్డెన్ హైన్డ్' నౌక నమూనా ఇక్కడి ప్రత్యేక ఆకర్షణ. ఇతను 16వ శతాబ్దానికి చెందిన నౌకాదళ అధికారి. క్వీన్ ఎలిజబెత్ కు అంతరంగికుడు. డెవన్ కౌంటీకి చెందిన వాడు. మొట్ట మొదటగా భూమిని సముద్ర మార్గాన చుట్టి వచ్చిన బ్రిటిష్ వాడు. దీనికి గాను, అతడు వాడిన నౌక పేరు 'ది పెలికాన్'. ఐతే తరువాత కాలంలో, అతనిని ప్రోత్సహించిన సర్ క్రిస్టఫర్ హాటన్ (క్వీన్ ఎలిజబెత్ కాలంలో, ఇంగ్లండుకు అప్పటి లార్డ్ ఛాన్సలర్) గౌరవార్థం, ఈ నౌక పేరు గోల్డెన్ హైన్డ్ గా మార్చాడట. అంటే అర్ధం, ఎరుపు రంగులో ఉండే ఆడ లేడి అని. హాటన్ దొరగారి రాజ చిహ్నంలో గోల్డెన్ హైన్డ్ ఉండేదట. అసలు 'గోల్డెన్ హైన్డ్' ఎప్పుడో కాలగర్భంలో కలిసిపోయింది. కొన్ని నమూనాలు మాత్రం అక్కడక్కడా ఉన్నాయి. వీటన్నిటిలో బ్రిక్సామ్ లో ఉన్నదే బాగుంటుందని ప్రతీతి.

బ్రిక్సామ్ లో ఉన్నంత సేపు, ఈ ప్రదేశం ఎంత గతాన్ని చూసిందా! అన్న ఆలోచన నన్ను విచలితుణ్ణి చేసింది. హార్బర్ నుండి అర మైలు దూరంలో బ్రిక్సామ్ హెరిటేజ్ మ్యూజియమ్, బ్రిక్సామ్ చారిత్రక ప్రాధాన్యతను, కాలం వెంబడి అక్కడ జరిగిన ఘటనలను, చక్కగా తెలియచేసింది. దీనిని స్థానికులు స్వచ్ఛందంగా నిర్వహిస్తారట. ఇక్కడ క్రొత్తగా మాకు తెలిసినదేమంటే, ఐరోపాలో ఎన్నో ప్రాంతాలను కైవసం చేసుకున్న నెపోలియన్, 19 వ శతాబ్దంలో బెల్జియమ్ లోని వాటర్లూ వద్ద బ్రిటిష్ వారి చేతిలో పరాజితుడై, వారి బందీగా ఇక్కడకు తీసుకు రాబడ్డాడట. ఇక్కడ నుండి, ప్లిమత్ కు, తరువాత సెయింట్ హెలెనా ద్వీపానికి తరలించబడి అక్కడే మరణించాడట.

1688, నవంబర్ 5, బ్రిటిష్ చరిత్రలో ముఖ్యమైన రోజు. ఆ రోజు, నెదర్లాండ్స్ ప్రిన్స్ ఆఫ్ ఆరెంజ్, బ్రిటిష్ సింహాసనాన్ని చేజిక్కించుకోవటానికి లండన్ ప్రయాణమై, సైన్యాన్ని బ్రిక్సామ్ లో దింపి ఇక్కడి నుండి లండన్ కు నడిపించాడట. బ్రిటిష్ చరిత్రలో ఈ 'గ్లోరియస్ రివల్యూషన్', తరువాతే ప్రపంచ గతిని మార్చిన ఎన్నో సామాజిక, రాజకీయ, పరిణామాలు బ్రిటిన్ పరిపాలనా పద్ధతుల్లో శాశ్వతంగా చోటు చేసుకున్నాయి. తద్వారా ఇవి ఇండియా, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజీలాండ్ లాంటి దేశాల్లో అనేక వ్యవస్థల రూపు రేఖలను కూడ మార్చివేశాయి. వీటిలో: ప్రొటెస్టెంట్ల ఆధిపత్యం, రాజ్యాంగ బద్ధమైన రాచరికం, పార్లమెంటు అధికారిక అత్యున్నత, పారదర్శక ఎన్నికలు, భావ ప్రకటనా స్వాతంత్ర్యం, మొదలైనవి మచ్చు తునకలు. ఇవన్నీ నేడు మనం చూసే వెస్ట్ మినిస్టర్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏర్పడటానికి దోహదం చేశాయి. బ్రిక్సామ్ లో ప్రిన్స్ విలియం ఆఫ్ ఆరెంజ్ కాలిడిన ప్రదేశంలో అతని కాంస్య విగ్రహం భారీగా కనపడుతూ ఉంది. సాగరాలమీద సాగిన జాతి చరిత్రలో బ్రిక్సామ్ ఎంతో పాత్ర వహించింది.

అక్కడి మ్యూజియమ్ నిర్వాహకులు, మా పిల్లలిద్దరికీ ఒక క్విజ్ షీట్ ఇచ్చారు. దానిలో ఉన్న ప్రశ్నలకు సమాధానాలు, మ్యూజియమ్ లోనే, శ్రద్ధగా చూస్తే దొరుకుతాయి. 90% సమాధానాలను సేకరించటంతో వాళ్ళిద్దరికీ బ్రిక్సామ్ బాడ్జ్ వచ్చింది.

పిల్లల ఆకట్టుకోవటానికి ఇదొక మంచి ప్రక్రియ అనిపించింది నాకు. బ్రిటన్ లో వందలకొలది చిన్న చిన్న మ్యూజియమ్ లు ఉంటాయి. వారసత్వ సంపదను పరిరక్షించుకోవటంలో వీరి తరువాతే ఎవరైనా. వీటిలో బ్రిక్సామ్ మ్యూజియమ్ మరొక ఆణిముత్యం.  మధ్యాహ్నానికల్లా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమయింది. అక్కడ 'బ్రిక్సామ్ ఫిష్ అండ్ ఛిప్స్' అనే బోర్డు కనపడింది. . గాలిలో వేగిన చేప తాలూకు సువాసనలు తేలి వస్తున్నాయి. ఇంత చక్కటి ఫిష్ అండ్ ఛిప్స్ మళ్ళీ ఎప్పటికి తింటామోనని, అటు మళ్ళాము. అక్కడ మాలాంటి వాళ్ళు ఎందరో!! క్యూ  'కొండవీటి చాంతాడంత' ఉంది. మాకందించిన కాడ్ ఫిష్ తినటం పూర్తి చేసిన తరువాత ఛిప్స్ కు మా పొట్టల్లో ఎక్కువ ఖాళీ మిగలలేదు.

ఇక సాయంత్రమై పోయింది. వదలి వెళ్ళాలన్న భావం మనసులోకి రాగానే, ఇంగ్లీష్ రివియేరాలో మా మూడు రోజుల పండుగ మనసులో మెదిలింది. కుటుంబమంతా కలసి, చక్కని ఎండ, నీలి సముద్రం, శుభ్రమైన ఇసుక తీరం, మంచి భోజనం, వీటన్నింటితో పాటు, ఆ ప్రదేశపు చారిత్రక ప్రాధాన్యత, మనకు ముందు అక్కడ తిరిగిన ప్రముఖులను గుర్తు చేసుకోవటం ఇవన్నీ కలవటంతో మూడు రోజుల కాలం మాకు తెలియకుండా గడచిపోయింది. కోవిద్ కాలంలో మనసును ఆవరించిన తెలియని బరువు ఈ మూడు రోజుల్లో తొలగిపోయినట్లనిపించింది. మనఃశ్శరీరాల పునరుజ్జీవనం కలిగించిన యాత్రలన్నీ చేయవలసినవే. బ్రిక్సామ్ లో బయలు దేరి, ఎక్సిటర్, బ్రిస్టల్ లాంటి పట్టణాలు దాటుకుంటూ, మళ్ళీ మా పని, స్కూళ్ళు వగైరాల దైనందిన జీవితం వైపు ఇనుమడించిన ఉత్సాహంతో దూసుకుపోయాము.

ఇంగ్లీషు మూలం: డా. నిమ్మగడ్డ శేషగిరి రావు (ఇంగ్లండ్)

అనువాదం: శ్రీమతి జయశ్రీ అట్లూరి (ఇంగ్లండ్)




## *Saving Diabetic Feet and the UK India Diabetic Foot Foundation!*

People with diabetes develop some degree of nerve damage (peripheral neuropathy) and impaired circulation (peripheral vascular disease) in their feet within a few years of diagnosis. Good sugar control delays the onset of these complications. Most patients with diabetes don't recognise these complications until they develop serious foot problems. These complications can lead to foot ulceration, foot deformities, infections and gangrene ultimately a leg amputation in a few. Leg amputation in people with diabetes is considered as a life-threatening situation as most scientific studies have shown that 50-70% of those individuals die within 5 years. The modern treatment focuses on providing advanced care for people with serious diabetic foot problems and saving their legs.

Detection of the nerve damage and circulation impairment before the diabetic foot complication develops and taking appropriate measures to prevent these is called **primary prevention**. This is achieved by performing regular foot screening examination and undergoing some specific routine tests. If a patient develops a diabetic foot problem, **secondary prevention** measures can still be taken to prevent its recurrence or deterioration.

## *Essential Precautions for Primary Prevention*

- Individuals with nerve damage should inspect their feet daily.
- Regular consultations with expert doctors if they develop any concerns.
- Foot screening examinations that involve using bedside tests for detection of peripheral neuropathy and peripheral vascular disease

## *Secondary Prevention*

If diabetic foot problems occur, it is crucial to consult doctors immediately. Timely and proper treatment can get these resolved and prevent their recurrence.

## *Preventing Amputation in Severe Cases*

Severe diabetic foot problems, if not treated correctly, carry a risk of amputation. **Multi-Disciplinary Team (MDT)** approach has been shown to be highly effective in preventing amputations and is considered as the gold standard of treatment. The world's first diabetic foot MDT was established in **King's College Hospital** in London 43 years ago. **Modern surgical reconstruction techniques of diabetic foot deformities,** that are now followed in most large centres globally, have also been developed in this unit under the leadership of **Prof Venu Kavarthapu** over the past two decades. These modern surgical techniques provide the best treatment results that were not possible previously. However, in India, the MDT treatment is available only in a few hospitals, and the leg saving modern surgical reconstruction methods and equipment were not available until recently. Having recognised the urgent need for addressing this diabetic foot treatment in India, **UK India Diabetic Foot Foundation (UKIDFF)** was established 3 years ago by "Rebel Star" **Sri Krishnam Raju Uppalapati garu,** a celebrated figure in both the Telugu film industry and Indian politics, is a true pioneer with a legacy that spans cinema, public service, and philanthropy. His commitment to social causes and his relentless drive to make a difference have earned him respect and admiration in both the entertainment and political arenas. It is this visionary spirit that has led to the inception of UKIDFF along with his wife **Smt. Shyamala Devi Garu** and **Sri Kavarthapu Srinivasa Rao Garu** as the founding members. This groundbreaking initiative in diabetic foot care in India was established with the objectives of-

- Raising awareness of diabetic foot complications and providing primary and secondary prevention to those in need by conducting **mega diabetic foot health camps** in different parts of India.
- Providing **free video MDT consultation** services by a team of specialists from UK and India to any doctor in India that treats a patient with diabetic foot. An advanced **UKIDFF App** has been developed to facilitate this service.
- Providing training to interested doctors and paramedics in the area of diabetic foot care




### *Diabetic Foot mega health camps providing MDT at the doorsteps of society:*

The first mega health camp was conducted in **Mogalthuru** on 20th Jan 2024, on the birth anniversary of Rebel Star **Sri. Krishnam Raju garu** serving about 1500 patients with diabetic foot problems. The concept of providing one-stop comprehensive and structured diabetic foot specialist MDT to the local population born in India.
The second health camp was conducted in **Bhimavaram** on 20th Jan 2025 under the leadership of **Shyamala Devi Uppalapati and Praseedha Uppalapati** and a large team of volunteers. This much larger event provided even more advanced diabetic foot specialist MDT services to the local communities. The necessary specialist equipment and lab arrangements were made available at the health camp.




### *Key Highlights of Bhimavaram Health Camp*

- About 4,000 diabetic patients received free comprehensive diabetic foot screening, medical advice, medications, ulcer treatments, dressing services, and rehabilitation suggestions.
- Blood tests and xrays were performed on 1700 patients.
- Around 140 patients were provided with world-class diabetic footwear made by Pediteq, designed under the "Make in India" initiative, for the first time in India.
- Around 110 patients had ulcer cleaning procedures, application of bandages and specialist plaster casts.
- Prof Venu Kavarthapu performed minor surgeries at local hospitals on the next day and also trained the local surgeons on these procedures. Complex surgeries were performed at Hyderabad Apollo hospital in the following week.

### *Exceptional Support from doctors and volunteers*

- 40 specialist doctors from the UK, UAE, Andhra Pradesh, and Telangana participated in the camp.
- Major hospitals partnered included Apollo Hospital, Jubilee Hills, Hyderabad coordinated by Dr Srinivas Seshabhattar; Varma group of Hospitals Bhimararam coordinated by Dr Varma; and Imperial Hospital Bhimavaram, coordinated by Dr Naresh Rayasam.
- Over 200 volunteers predominantly from movie stars fans associations coordinated the entire camp.

### *Next steps*

UKIDFF will continue to expand its work on all fronts and ensure that this essential multidisciplinary diabetic foot treatment reaches more communities, improving care accessibility and reducing the risk of diabetic foot complications in India.




## CLASSIFICATION OF DIABETIC FOOT ULCERS



# ఇది నా బాణీ..



Chaithanya Kumar
One entrepreneur's reflection

నా సొంత కలల .. ఆకాంక్షల బరువు ...
మోయగలనా లేనా అన్న సందిగ్ధత ..

వెను తిరుగలేనన్న నిశ్చయపు నిస్సహాయత..
చిన్న పెద్ద విజయాల ఉత్సాహపు ఒరవడి..

ఆ ఊయల ఎత్తుల మధ్య అగాధపు ..
పళ్ల బిగువు ప్రయాణపు హడావిడి ..

రేపొక సరి కొత్త అవకాశమనే స్ఫూర్తి..
నిన్నొక అమూల్య పాఠమనే నిట్టూర్పు..తొ కూడిన ఓదార్పు..

ఒక పల్లెటూరి పిల్లాడి అనంత ఆశయాల సుదీర్ఘ పరిణామమేమో..
నా భారత మాత పరిణామ క్రమ సరికొత్త అభివృద్ది తరంగం లో నేనొక చిన్న అణువునేమో..

లక్ష్యానికి తగ్గ నిష్ఠ నిబద్ధత ఉందో లేదో..
సృజనాత్మక ప్రయాణం పై ఉన్న ఉత్సాహం ఆర్థిక అభివృద్ధిపై లేదేమో..

అలజడుల జడి వాన .. మనసుని నిండా తడుపుతోంటే..
నిద్ర రాక .. కొత్త ఆలోచనేదో .. లాగుతుంటే..

మళ్లీ మొదలు ... పరుగు ..
మరొక ఉదయం పట్ల విశ్వాసం..

నా ప్రయాణపు సుడిలో అలా వత్సరాలు క్షణాలై కరుగు తుంటే..
మరోక అలజడి వల .. అంతలోనే సరికొత్త ఆలోచనల ఆశయాల అల..

ఈ రేపు నిన్నటి కంటే భిన్నమయినదని నమ్మకపు బలం..
ఓర్పు పట్టుదల సృజన, నిన్నటి జీవిత పాఠాలతో కలిసి ..

కొత్త రోజుని ఆవిష్కరిస్తుందని .. "అంతలోనే ఒక అదృశ్య వాణి.."

ఇది నా బాణీ..



# జీవన జ్యోతి

సృష్టినే సృష్టించగల
అపురూపశక్తి
నిశ్చలమైన యశస్సుతో
ఉషోదయపు ఉషస్సుతో
సుందరమైన సౌభాగ్యంతో
సువిశాల ప్రపంచంలో
విశాలమైన హృదయంతో
నమ్ముకున్న వారి కోసం
కన్నవారి కోసం కట్టుకున్న
వారికోసం విధేయతతో
విజ్ఞతతో అహర్నిశలు శ్రమించే
అనుక్షణం కంటికి రెప్పలా
కాపాడే జీవన జ్యోతి...

ఆత్మనిబ్బరంతో
కుటుంబ ఆలనా పాలనా
సహాయ ఆలంబనా
సామరస్య స్వాంతనా
స్త్రీకి పెట్టని ఆభరణాలు

మగువే... మహాశక్తి నివేదన
మగువే... మనోనిబ్బరానికి నెలవు
మగువే... మనోధైర్యానికి తెగువ
మగువే... మరో సృష్టికి కొలువు

మగువ... అపదమే అనిర్వచనీయమైన ఒక అనుభూతికి ఆవిష్కారం... మనిషి నిలువెత్తు రూపాన్ని గీసిన సృష్టికర్త అమె... కాలాలు ఎన్ని మారినా ఎవరూ విశ్లేషించలేని సరికొత్త భాష్యం... ఎప్పటికప్పుడే ఓరిమి ముంగిట్లో వెలిగే నిరంతర దీపకిరణం... త్యాగాల సంద్రంలో, అఖాతాల అంచులు చూసిన మేలిమి ముత్యపు రాశి...

మగువే...
మనుగడకు ఆనవాళం...
జీవన చీకటిలో కాంతికిరణం...
మానవ బంధాలను,
అనుబంధాలను కలుపుతూ
కదిలే కావ్యం...
వెన్నెల వెలుగులు విరజిమ్మే నేస్తం...

ఆకాశం లేకపోతే సూర్యకిరణాల మెరుపు
నక్షత్రాల తళుకు వెన్నెల సొగసు లేనట్టే
మహిళలు లేకపోతే మనుగడ లేనట్టే...

మనసుకి మమతల పందిళ్ళు
వేసి సమత అనే చమురు పోసి
ఆశా దీపాలు వెలిగించేది మహిళ...

విశ్వ వీణలను శృతి చేసి
జీవనరాగం
పలికించే మధురగాయని...
సృష్టికి, ప్రతి సృష్టి చేసే
అద్భుత శిల్పకారిని
ఓర్పుకి మారుపేరు
నేర్పుకు మరో రూపు...

మమతానురాగాల మల్లెల సుగంధమై ఆత్మీయ బందాల సౌరభాలను గుభాళింపచేస్తుంది. అడుగడుగునా తోడై నీడై నిలుస్తుంది. అనురాగం, ఆప్యాయతల కలబోతై ఆనందానికి ఆలయమై వెలుస్తుంది...

ఎన్నెన్నో బందాలు మహావృక్షమై వ్యాపించిన అనుబంధాలు...తల్లిగా, చెల్లిగా అందాలభరిణగా అపురూప లావణ్య సుందరిలా మనువాడిన మనస్వినిగా బాధ్యతలనెరిగిన బందీగా బాధని గొంతు దాటనివ్వని గరల కంఠానికి ప్రతీకగా సహనానికి సవాలుగా, దీక్షా కంకణ కవచంతో లక్ష్యం సాధిస్తుంది...

కన్నవారి కలల రూపమై మెట్టినింట దీపమై మమకారం పంచే మమతలల కోవెలై అనురాగ జల్లులతో ఆసలు చిగురింప చేస్తుంది. మహిళ ఒక చైతన్య దీప్తి.. ఒడిని బడిగా మలచి ఉపాధ్యాయిని అవుతుంది. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతుంది. విధి నిర్వహణలో విశేష ప్రతిభను చాటుతూ కీలక రంగాలలో గుర్తింపు పొంది, ప్రతిష్టాత్మక అవార్డుల విజేత అవుతుంది. దృఢ సంకల్పం అనే ఆత్మవిశ్వాసంతో, ఎన్నెన్నో అవరోధాలను అధిగమిస్తుంది. లక్ష్యసాధనలో విజయకేతనం ఎగురవేస్తుంది.

విధినిర్వహణలో విశేష ప్రతిభను చాటుతూ కీలక రంగాలలో గుర్తింపు పొంది ప్రతిష్టాత్మక అవార్డు విజేత అవుతుంది... ధృఢసంకల్పం అనే ఆత్మ విశ్వాసంతో, ఎన్నెన్నో అవరోధాలను అధిగమిస్తుంది. లక్ష్యసాధనలో విజయకేతం ఎగురవేస్తుంది.

ధైర్యంతో అడుగులేస్తూ...
జీవన సాగరాన్ని దాటుతూ
ఆటుపోట్లను లెక్కచేయని
ఆత్మస్థైర్యంతో అందమైన ఊహలన్నీ
ఆవిరి కాకుండా కుటుంబమనే
రధానికి సారధై నడిపిస్తూ
ఓర్పుకు మరో రూపమై
అంచలంచలుగా ఎదిగే తన
ప్రతిభ సాటిలేనిది.



- సుమలత దేశ్పాండే

కల చెప్పిన కథ



# కలసి ఉంటే కలదు సుఖం

- వింజమూరి విజయలక్ష్మి

అగ్నిపురాణము లో చెప్పిన బ్రహ్మ ముహూర్తము మృదంగనాదాలతో ఆసన్నమైంది.

అలలు గా వస్తున్న ఆలోచనలు, కలలు గా కనులు తెరిచి కవ్విస్తున్న వేళ

ఒక్క సూర్యుడు ఉదయించేలోపే కోటి సూర్యుల కాంతి తో ప్రత్యక్షమైన స్వప్న దేవత కి స్వాధీనమైపోయాను.

నేను:

ఏమంటారు దేవర్షి?

విశేషాలు నేను, మీకు చెప్పాలా స్వామి ?

చిద్విలాసముగా, చిందులేస్తూ, చతుర్భుజుని మాయ మృతము చిందిస్తున్న మీకు నేనేమి చెపితే విశేషమవుతుంది త్రిలోక సంచారి?

దేవర్షి:

అదేమిటయ్యా, భూలోకములో మానవులు జరిపిస్తున్న అరాచక పురాణాల ముందు మిగతా లోకాలు స్తంభించిపోయాయి.

నువ్వు అయినా ఒక సత్పురాణము చెప్పి ఈ 'కలహ ప్రియు' బిరుదాంకితునకు తృష్ణ తీర్చు.

నేను :

అయినా విదేశాలలో ఉన్న మాకు పెద్ద గా విశేషాలు ఏముంటాయి దేవర్షి? మబ్బులలా వచ్చి పోయే ఉద్యోగాలు, ఇంటి పని కోసం అస్మదీయులతో ఉద్యమాలు, తస్మదీయులతో వీధి లో తానా తందానాలు, హద్దులు లేని ఆశలు, తీర్థం చేరని కలలు, కన్నీటి సముద్రాల లో మునుగుతున్నప్పుడు ఒడ్డున పడేసే కొన్ని కాంతి కెరటాలు.

అంటూ గర్వపు గాలి తాకినప్పుడు పెద్దల ముందు వచ్చే భావసూన్యత తో మాట అన్నాను కానీ ధ్యానము మాత్రము నిన్న దేశం నుంచి అమ్మ పంపిన ఊరగాయులు పొట్లాలు పైనే కేంద్రీకృతమైంది.

దేవర్షి:

కష్టాలు,కలతలు,కన్నీళ్లు, కార్పణ్యాలు అన్ని లోకాలలో ఉన్నాయి నాయనా! ఈ సుడిగుండము లో పడవ ప్రయాణము కథ ఇంక కట్టి పెట్టి మీ లోకమునకు మాత్రమే అద్వితీయమైన విషయము వివరించు.

సౌదామిని పుత్రుని నుతి వెత్తని పలుకు నాకు కొంత గర్వ భంగము కలిగించిన మాట వాస్తవము.

నేను:

ఆజ్ఞ స్వామి,

మా భూలోకములో మాత్రమే లభ్యమయ్యే 4000 సంవత్సరాల చరిత్ర ఉన్న పురాణ ఫలం ఒకటి ఉంది, దాని గాథ చెపుతాను.

దేవర్షి:

ఇంకేమి,బహు బాగు, చెప్పు నాయన.

నేను:

దేవతా మూర్తి అయిన మామిడి ఫలము మీద మానవులు రచించిన ఆవకాయ పురాణము, విష్ణు ప్రియా

దేవర్షి:

మేళకర్త రాగాలు అన్ని జోడించి ఈ కొత్త ఆవకాయ పురాణ గీతము అన్ని లోకాలలో ప్రచారము చేస్తాను. అమరలోకం లో అమృతంలా, మీ లోకంలో మాత్రమే దొరికే మామిడి ఫల మహిమలు నీ నోట వినాలని ఉంది నరమణి.

మళ్లీ అమ్మ పంపిన ఆవకాయ పచ్చళ్ళ వంక ఆశగా చూస్తూ ఉంటే నాలుక మీద నాట్యము చేస్తున్న రసాలు, ఆవకాయ పురాణం లో పదాలు గా ఊపిరి పోసుకున్నాయి.

నేను:

అమృతము ఒకే రుచి తో ముక్కోటి దేవతలకి అమరత్వము ఇస్తే, మామిడి ఫలము ముక్కోటి రుచులతో మానవులలో మమతామృతాన్ని పంచుతుంది స్వామి !

దేవర్షి:

ఆపకుండా చెప్పు, ఆలకిస్తూ కనకాంగిలో రాగం కడతాను.

నేను:

విశ్వభరితమైన తెలుగు వారి గృహములలో కలిసి మెలిసి, నిత్య సిరులను కురిపిస్తూ ఉన్న మా శ్రీదేవీ పురాణమ్ము ఆలకించండి బ్రహ్మపుత్రా

దేవర్షి:

ఆలకిస్తున్న అవనీ పుత్రా!

నేను:

తమరు ఆనాడు పారిజాత పుష్పము నంద కుమారునికి విలాసము గా ఇచ్చిన పిదప జరిగిన యుద్ధము లో మహేంద్రవనము నుంచి తెలిసి పారిజాతము, తెలియక మామిడి ఫలము భూలోకానికి చేరాయి.

దేవర్షి:

అటులనా, ఇంతవరకు నాకు కూడా తెలియదు సుమీ.
నారాయణా నీ లీల.

నేను:
మరేమి స్వామి, మీకు తెలియకపోతే మరీ మంచిది
పురాణము ఇంకా రసవత్తరం గా చెపుతాను.
మరొక్కమారు ఆవకాయ పచ్చళ్ళ ని ప్రేమ గా తాకి, చిలిపి గా కన్ను కొట్టాను.
మీరు ఇచ్చిన పారిజాత పుష్పాన్ని ప్రియ సతికి మాత్రమే ఇచ్చి, మామిడి ఫలాన్ని మాత్రము తన పదహారు వేల కాంతలకు పంచి ఇచ్చిన లీల, మీరు ఎరుగుదురా స్వామి?

దేవర్షి:
ఎరగను, నాకు కూడా తెలియనివ్వలేదు ఆ లీలామానుషమూర్తి.

నేను:
అంత మంది భామల చేతులని తాకడము వలన, మామిడి ఫలములకు అన్ని రూపాలు,రంగులు, రుచులు ఋషీశ్వరా !
దేవర్షి కళ్ళ లోకి జాలిగ చూస్తూ మెల్లగా అన్నాను.
అయ్యో, నిత్యమూ నారాయణా అంటూ పారాయణ చేసే మీకు ఇంత చిన్న ఊసు చెపితే ఏమి పోతుంది అక్షజునకు
మనలో మన మాట, అంత నమ్మకస్తుడు మాత్రము కాదు మీ శ్రీ హరి

దేవర్షి:
కలహప్రియ నామము మాత్రమే నాది, కలహాలు పెట్టేది మాత్రము కొందరు భూలోక వాసులే అని మళ్లీ నిరూపించావు మానవ.
దేవర్షికి అనుమానము, ఆగ్రహము రాకముందే పురాణము మొదలుపెట్టాను.

నేను:
ఆవకాయ పురాణము ఆలకించండి స్వామి.
పచ్చి ఆవకాయ, మా ప్రధాన పూజిని. ఎర్రని కుంకుమ రంగుతో, తైల సముద్రము లో తేలుతూ, పచ్చి లేత మామిడి పరిమళాన్ని అందిస్తుంది మా పెద్దమ్మ తల్లి. ఎన్ని రుచులు ఉన్న మా పచ్చి ఆవకాయ ముందు దిగదుడుపే.
ఆమె అనురాగం పడితే అరుచికరమైన పదార్థాలు కూడా స్వాదిష్టము అయిపోతాయి.
రుచి తో పాటు ఎన్నో ఆరోగ్య లక్షణాలు ఉన్నాయి మా అమ్మకి

దేవర్షి:
పాల సముద్రము లో ఉన్న మా అమ్మ కమలాక్షి ని తలపించావు నరోత్తమ

నేను:
అమ్మ కి ఎన్నో ఎన్నెన్నో మాహత్తరమైన అవతారాలు ఉన్నాయి స్వామి.
ఉసిరి ఆవకాయ, ఉల్లి ఆవకాయ, అల్లం ఆవకాయ, బెల్లం ఆవకాయ, నువ్వు ఆవకాయ,పులి హోరీర ఆవకాయ ఇలా ఎన్నో రకాలుగా రసస్వాదుల రసేంద్రియాలు ఏలుతూ ప్రతి ఏటా చైత్ర వైశాఖలలో పుట్టిన రోజు జరుపుకొని, భక్తుల ఇళ్లల్లోకి గృహప్రవేశం చేస్తుంది.

నేను:
ద్వితీయ ఆవకాయ మాత, ఎండు ఆవకాయ స్వామి!

దేవర్షి:
అద్భుతము నాయన

నేను:
ద్వాపర యుగాంతమున కౌరవుల పాతకాలకి, ఆదిత్యుడి లో ఉష్ణత పెరిగి అయన ఆ తాపాన్ని తగ్గించమని అమ్మ ని వేడుకున్నాడు.
అమ్మ ఆ వేడిని హరించి కృష్ణ వర్ణముతో ఇంకొక అవతారము ఎత్తింది. అదే ఎండు ఆవకాయ.
రుచిలో పెద్దమ్మకి ఏ మాత్రమూ తీసిపోక భానుడి కిరణాల వలన రూపాంతరము చెందిన చర్మముతో, స్నిగ్ధమైన లయలతో భక్తుల ఇళ్లల్లో మంగళకరం గా కొలువుంటుంది మా ఎండు అవకాయమ్మ.
పెద్దమ్మ లాగే, అన్ని పదార్థాలతో కలిసి మెలిసి సాంప్రదాయ సిద్ధముగా భక్తుల నోట్లో నానుతూ ఆరోగ్యకరమైన రుచులు పంచుతుంది.

దేవర్షి:
శ్యామల వర్ణములో ఉన్న నారాయణి మాత తలపునకు వచ్చింది మానవమూర్తి,

నేను:
కొందరు తియ్యని భక్తుల కోసం బెల్లంతో జతకట్టి బెల్లం ఆవకాయగా కూడా కొన్ని ప్రాంతాల్లో అమ్మ అవతారము ఎత్తింది స్వామి

నేను:
త్రిదేవి పురాణము లో మా మూడవ ఆరాధ్య దేవత మాగాయ అమ్మ తల్లి.

దేవర్షి:

విస్మయకారము విప్రోత్తమా

నేను:

మామిడి టెంకనే కాదు, కనీసం మామిడి తొక్కని కూడా మొయ్యలేని సుకుమారి మా మాగాయ తల్లి

అరుణ వర్ణములో ఆహ్లాదంగా, నూనెలో పరవళ్ళు తొక్కుతూ, రవళ్లు తొక్కుతూ, అద్వితీయమైన పరిమళముతో భక్త జనానికి నెత్తిమీద యితో భక్త జనానికి నెత్తిమీద దేవత అయ్యింది మాగాయమ్మ తల్లి. పిండి ఫలహారాన్నములకు కూడా తన పుల్లని దీవెనలు కరుణతో వంటలనే కాకుండా ఫలహారాన్నముల అందిస్తుంది మా మాగాయమ్మ తల్లి.

తైలములో సున్నితమైన మా దేవత తేలుతూ ఉండడము వలన నూనె మాగాయ అన్న పేరు తో కూడా కొందరు భక్తులు స్మరిస్తూ ఉంటారు.

దేవర్షి:

త్రిదేవులకు సహకరించే ఆయుధములు ఏమైనా ఉన్నాయా మానవోత్తమా

నేను:

లేకేమి స్వామి ! మా అవకాయలు అన్ని తైలము, లవణము, ఆవాలు, మెంతులు, మిరప అనే పంచాయుధాలతో దర్శనము ఇవ్వగానే మా పంచేంద్రియాలు రుచిపారవశ్యములో పులకరించిపోతాయి.

దేవర్షి:

ఆహా, అదిశక్తిని దర్శించినట్లు ఉంది నరాత్మా. ఆవకాయ పురాణము రుచించిన భక్తులకు కలిగే సత్ఫలితాలు ఒక్క ముక్కలో చెప్పు

నేను:

లెక్కలేనన్ని మంచి ఫలితాలు ఉన్నాయి స్వామి. క్లుప్తముగా చెప్పాలంటే ఎన్నో పోషణాధారములుతో మిళితమైన ఈఆవకాయ ఉదరానికి,గుండెకాయకి చాలా మంచిది.

రోగనిరోధకశక్తిని పెంచడమే కాక చక్కర వ్యాధిని కూడా కొంత నియంత్రిస్తుంది.

దేవర్షి:

రుచితో పాటు ఆరోగ్య లక్షణాలు ఉన్న ఆవకాయ మానవ లోకములో తప్ప ఏ ఇతర లోకాలలో లేదు.

ఈ త్రిమాతలు కలిసి ఉన్న గృహము నందు కలదు సుఖము.

ఈ ఆవకాయ పురాణమును కన్నా, తిన్నా, విన్నా, పంచినా భక్తులకు సర్వకాల సర్వావస్థల యందు ఆరోగ్యసంపద, రుచిసంపద, ధనసంపద కలుగునని దీవిస్తూ, అన్ని లోకాలకూ నేను దివ్యముగా గానామృతము చేస్తాను. శుభమస్తు

నేను:

నారాయణ ! నారాయణ!

భానుడి మౌన కిరణాలకి జగత్తు అంతా నిద్దుర లేచిందేమో కానీ, నాకు మాత్రము తారాస్థాయిలో అర్ధాంగి అనురాగముతో ఆలపించిన నటభైరవి రాగముతో మెలకువ వచ్చింది.

నా కల సత్యమా లేక కరిగిపోయే సుగంధ కర్పూరపు పరిమళమా?

ముహూర్తము నేటికి ముగిసింది.

సాష్టాంగముతో స్వాదప్రియుల నిర్ణయాన్ని గౌరవిస్తూ నిష్క్రమిస్తున్నాను.



# ఉన్నది నేనే...

ఎంత చక్కటి వనమిది!
పలురకాల పరిమళాలు పట్టపగ్గాలు త్రెంచుకుని
పోటీపడుతూ పడుతూ లేస్తూ
నాల్గు దిక్కుల తమ ఉనికిని తెలుపుతూ
తూగుతున్న ఉపవనమిది
పూగుత్తులు సున్నితంగా రాచుకుంటూ
ముసిముసి నవ్వుల గుగుసలాడుతున్నాయి
కొంటె గాలి పొంచి ఉండి
వాటి ముచ్చట్లని మూటగట్టి
వనమంతా పరుగెట్టి
నలుదిక్కుల వెదజల్లుతున్నాయి
ఇవాలకించిన తరువుల తలలూపుడులు
కొమ్మల రెమ్మల గలగల నవ్వులు!
.... పంచుకున్న గుసగుసలు
పదిమంది విన్నారని గులాబి చెక్కిళ్ళు ఎర్రబారి
మల్లెల మోములు తెల్లబోయె...

ఇంతచక్కటి నందనంలో... ఏదో చిన్న అలికిడి
అలికిడి కాదు! చిన్న కూత! ఊళ!
అవును!
సరైన స్వరాలాపనలో సరిపడని సంగతిలా!
దారి తప్పిన దరువులా
వసంతంలో హేమంతంలా...
వడివడి అడుగులతో వెదికాను నేను !

కూత కాదు! ఇది సన్నటి మూలుగు!
ఎవరిది? ఎంత బాధ ఆ మూలుగులో...
పొదలలో తొంగిచూచి
తీగలని కదిపి చూసి
గజిబిజి అడుగులతో గాలించాను నేను
అది మూలుగు కాదే!
ఎదని చీల్చుకుని దుముకుతున్న
వికృతమైన ఆక్రందన!
ఆవేదన! విలపిత రాగంలో ఆలాపన!

ఎవ్వరూ లేరు! ఉన్నది నేనే!
ఉలిక్కిపడి వింటే
ఉబికి ఉబికి నాలోంచే వస్తోంది...
పట్టరాని దుఃఖం
కట్టలు తెంచుకున్న ఖేదం!
కన్నీటి ప్రవాహం!



అరవిందరావు
(యుకె)

# భజగోవిందం

శ్రీమచ్ఛంకర భగవత్పాద విరచిత భజగోవిందమ్
నామ స్తోత్రమున కాంధ్రానువాద కందమాకందములు:

కొలు గోవిందుం గుమతీ
కొలు గోవిందుం గదసిన ఘోరాంతమ్మే
లులనల్ గావవు నిన్నిలఁ
కొలుగోవిందున్ సతమ్ము కొలుగోవిందున్!

చంచలము తామరాకున
నుంచిన జలమవ్విధంబ యుండును బ్రతుకుల్
మించిన వ్యాధులు గర్వము
ముంచు నరుల వగపున కొలుగోవిందున్!

కోరికలణంగు సుజనుల
జేరిన మోహమడగును నశింపగ గోర్కుల్
మూరు స్థిరత మోహమణగ
గూరు స్థిరత వలన ముక్తి కొలుగోవిందున్!

రేలు పవళ్ళును ఋతువులు
కాలంబాడుచునేయుండు గలకాలమ్మున్
వేలయమగు నాయువులే
కూలదే యాశానిలమ్ము కొలుగోవిందున్!

కొలుగోవిందుం గుమతీ
కొలుగోవిందుం దరింప ఘోరభవమ్ముల
గలదే నామస్మరణం
బిలనొక్కటిగాక ఇతర మెన్నగనెందున్!



రచయిత:
పోచిరాజు కామేశ్వరరావు
బి. దొడ్డవరము , తూర్పుగోదావరి జిల్లా.

ఇతర శతకములు:
పోచిరాజు శతకము
రామచంద్ర శతకము
వేంకటేశ్వర శతకము
శ్రీమన్నారాయణ శతకము



# కళ్ళజోడు



- దర్భశయనం శ్రీనివాసాచార్య

ఆ అర్ధరాత్రి తుపాన్ ధాటికి
కాలం వానలో ఒత్తుగా తడుస్తూ
గాలి ఉరవడికి ఒరగిపోతున్నపుడు
ఒంటరిగా నిల్చున్న బస్టాండులో
ఒంటరిగా నిల్చున్న నేను
అటుగా వచ్చిన అతని రిక్షా ఎక్కాను
ఇంటికి...

వయసు వాలిపోయిన రిక్షా
వయసు వాలిపోయిన అతను
గాలికీ వానకూ చలికీ ఎదురొడ్డుతూ
అతను సత్తువనంతా పాదాల్లో పెట్టి
ఆపసోపాలు పడి తొక్కుతుంటే

రిక్షా సైతం ఆపసోపాలు పడుతున్నది
అప్పటికే తడిసి ముద్దయిన నా శరీరం
మనసూ తడిసి ముద్దయిపోయి
నిస్సహాయపు కోతకు చితికిపోయింది
చీకటి కబళించిన దారికి గుడ్డితనం
గాలి కబళించిన చెట్లకు
ఒంటరి వణుకు

మరే మనిషి కానరాని అలికిడి వినరాని
వెలితి ఖాళీతనం
అపుడు నాకు అతనొకడే భరోసా

తన ఇంటిని బతికించుకోవడానికి
అతను నిత్యం
దారి పొడుగుతా పెనుగులాడుతాడని
అతని శరీరం చెబుతున్నది

తడి వణుకులో అలసినా
మా ఇంటి దగ్గర నన్ను దింపి
అతను వెళ్ళిపోయాడు మళ్ళీ చికటి దారిన...
ఇంట్లోకి వెళ్ళి నేను తల తుడుచుకుంటుంటే
ఇంతలో తలుపు చప్పుడు!

తెరిస్తే ఎదురుగా అతనే, ఆ రిక్షా అతనే!
తడుస్తున్న అదే తనువుతో, అదే వణుకుతో...
నా కళ్ళజోడును నా చేతికిస్తూ
"మీరు రిక్షాలో మరిచిపోయారయ్యా
ఇందుగోండి
ఇది లేకపోతే పొద్దున్నే మీరెట్లా చూస్తారు?
ఇవ్వడానికి వచ్చానయ్యా"
అని వెళ్ళిపోయాడు, వెనక్కి చూడకుండా
క్షణమాగక

బయట దట్టమైన చీకటి, అట్టహాసపు వాన, భయపెట్టే పెనుగాలి దాడి
వెళ్ళి పడుకున్నాను
నిద్రకాదు, అతడే వచ్చాడు తలపుకు

అతదు ఇచ్చింది నా కళ్ళజోడునేనా
కాదు
నా చూపుకు కొత్త బతుకు చూపును ఇచ్చి వెళ్ళాదని
అర్ధమయ్యింది అర్ధరాత్రి...
ఆ తర్వాత వేల అర్ధరాత్రులు గడిచినా
కళ్ళజోడును ధరించినపుడల్లా అతను నాకు గుర్తుకొస్తూనే ఉన్నాడు.



## లండన్ నుండి ప్రయాగరాజ్



వంశీ మునిగంటి

# మహా కుంభమేళాకు నా ప్రయాణం



### అద్భుతం... అద్వితీయం... అనిర్వచనీయం....

విశ్వం లో దైవ శక్తి భూలోకంలో సామాన్య మానవ జాతికి ఒక అద్భుతంలా అంది వస్తే ,ఆ మహాశక్తి అమృత వర్షిణిగ మారి పుణ్య నదులను చేరి ఒక చోట కలిసి సంగమంగ అనుసంధానమై అందులో స్నానం ఆచరించన భక్త జనులు పుణ్యస్థులుగా, పునీతులుగా మారిపోవడం ఒక యాగం మహాదృష్టం.

అలాంటిదే 144 సంవత్సరాల తరువాత ఈ సంవత్సరం వచ్చిన భారత దేశంలోని ప్రయాగరాజ్ మహా కుంభమేళా, సౌర వ్యవస్థలోని గ్రహాలన్ని ఒకే సమాంతర కక్ష లో కి వచ్చి పరిభ్రమిస్తున్నప్పుడు అందులో నుండి వచ్చే అతీంద్రియ శక్తి భూమి మీద పవిత్ర నదులుగా ప్రవహిస్తున్న గంగా నది , యమునా నది , అంతర్వాహిని సరస్వతీ నది కలిసే చోటు ఆ దివ్య శక్తి నీటి రూపం తీసుకోవడం, ఆ త్రివేణి సంగమం నది ప్రవాహం శక్తి తో కూడుకున్నదై అందులో స్నానం ఆచరించిన భక్త కోటి కి పుణ్యం పరమార్ధము కలగడం తద్వారా మోక్షం , పాపనాశనం , మానసిక ప్రశాంతత, స్వీయ జ్ఞానోదయం , ఆధ్యాత్మిక చింతన కలుగుతుందని ఇది విశ్వం, ప్రకృతి, దైవం ఇచ్చే మహా ప్రసాదం వరం అని హైందవులు నమ్ముతారు.

కుంభమేళా వివరణ :

హిందూ సనాతన ధర్మం ప్రకారం ఇంద్రుడు దూర్వాస మహర్షి శాపం చేత తన దైవత్వం కోల్పోతాడు ఇత్యాది దేవతలు కూడా వారి శక్తీ కోల్పోవడం తో అసురులు రాజ్య మేలుతారు , అంత సుర బృందం మహా విష్ణువుని ఆశ్రయించగా వారిని క్షీర సాగర మథనం చేయమని అందులో నుండి లో వచ్చే అమృతం తో మరల దైవ శక్తీ వస్తుందని చెప్పగా , అసురుల సహాయం తీసుకోని సురులు అనగా దేవతలు క్షీర సాగర మథనం చేసినప్పుడు కుంభం నిండా అమృతం పుడుతుంది , ఆ కుంభ అమృతం కొరకు సుర అసుర మధ్య పన్నెండు సంవత్సరాల భీకర యుద్ధం జరుగుతుంది ,అంత మహా విష్ణువు మోహిని అవతారం లో అసురులను మాయ చేసి సురలకు అమృతం పంచుతుండగా అందులో ని నాలుగు చుక్కలు భారత దేశం లో ని హరిద్వార్ ,ప్రయాగ రాజ్ , ఉజ్జయిని , నాసిక్ ప్రాంతాలలో పడుతుంది , దీనినే ప్రతి పన్నెండు సంవత్సరాలకు కుంభ మేళ గ హిందువులు జరుపుకుంటారు , పన్నెండు కుంభమేళాల కలయికగా బృహస్పతి గ్రహం సూర్యుడు చుట్టూ తిరిగిన కాలం ప్రకారం 144 సంవత్సరాలకు వచ్చేదే మహా కుంభమేళ . అది ఈ సంవత్సరం 2025 లో జనవరి 13న మొదలై ఫిబ్రవరి 26 వరకు భారత దేశం లో ని ప్రయాగ రాజ్ లో జరిగింది.

కుంభమేళా కు నా ప్రయాణం లండన్ నుండి :

సంకల్పం బలంగా ఉంటే పంచ భూతాలు మన కార్యానికి కదలి వస్తాయని అని నేను నమ్ముతాను , కుంభమేళా మొదలైన అప్పటి నుండి భారత దేశానికి వేల మైళ్ళ దూరంలో లండన్ లో ఉన్న ప్రసార మాధ్యమాల ద్వారా ఆ మహా కార్యాన్ని వీక్షిస్తున్నపుడు తెలియని ఒక మాయ ఒక ఆలోచన నాలో మొదలైంది , నా మనసు కుంభమేళా కు ఎలాగైనా వెళ్లాలనే కోరిక బలమైంది , ఏదో తెలియని శక్తీ నన్ను అటు వైపు లాగుతున్నట్టు ప్రతి రోజు అనిపిస్తూ ఉండేది , ఇంకా ఆలస్యం చేయకుండా రోజు వారి పనులు, కుటుంబ బాధ్యతలు , ఉద్యోగ వృత్తి లో ఒత్తిడులు అన్ని వెనక్కు లాగుతున్న ఎలా ఐన వెళ్లాలనే సంకల్పం తో ప్రతి రోజు లండన్ లో మథన పడుతున్న నాకు, క్షీర సాగర మథనం లానే నా అంతర్మథనం సంకల్పం రూపం లో ఆ మహా శివయ్యకు చేరింది,ఆ దైవమె అన్ని సమకూర్చినట్టు హర హర మహాదేవ అంటూ హుటా హుటిన ఫిబ్రవరి 14న ప్రయాగరాజ్ కుంభ మేళ కు బయల్దేరాను , మూడు విమాన ప్రయాణాలు రెండు రోజులు అవిరామ ప్రయాణం చేసి చివరకు ప్రయాగ్ రాజ్ కి చేరుకున్నాను అప్పటికే రాత్రి పదకొండు ఐంది, కానీ శివయ్య మీద ధ్యానం కుంభమేళా వీక్షించాలి అనే కోరిక పుణ్య స్నానం చేయాలనే సంకల్పం ఎక్కడ నాకు అలసట, అసౌకర్యం అనిపించలేదు , వెయ్యి రేట్ల బలం వచ్చినట్టు కదిలాను

ప్రయాగ్ రాజ్ లో కొన్ని కోట్ల జనాలను అలా చూస్తూ మంత్ర ముగ్ధుడినై ఉండి పోయాను నేను ఎప్పుడు చూడని  జన ప్రవాహం అది అంత మందిలో ఎన్నో కిలోమీటర్ లు నడిచి సంగమం చేరుకున్నాను , మాఘ పౌర్ణమి మరుసటి రాత్రి త్రివేణి సంగమం లో మొత్తానికి పుణ్య స్నానం ఆచరించాను , ఒక్కసారి ఆ పుణ్య నదిలో త్రివేణి సంగమం లో మునక వేయగానే శరీరం మొత్తం ఎదో తెలియని శక్తి ఆవహించినట్టు , అలసట నీరసం అంత పోయి శరీరం  మొత్తం తేలిక అయిపోయింది సరికొత్త శక్తీ నాలో చేరినట్టు విశ్వం మొత్తం కళ్ళ ముందు సాక్షాత్కరించి నట్టు ఆ శివయ్య మహా రూపం లో కనిపించాడు , అర్ధరాత్రి పౌర్ణమి చంద్రుడి సమక్షం లో ఒక్క సారిగా హర హర మహాదేవ అంటూ మునకలు వేస్తూ ఉంటె  నాలో తెలియని తన్మయత్వం భక్తి పారవశ్యం , కొన్నివందల శతాబ్దాల చరిత్ర ఉన్న సంగమ స్నానాల్లో ఇంత శక్తీ నిగూడం అయి ఉందా? ఏమిటి ఈ మాయ? ఎందుకు నాలో  ఈ ఆధ్యాత్మిక మార్పు? ఎన్నో ప్రశ్నలు కాదు ఎన్నో సమాధానాలు ఆ పుణ్య స్నానం తో తెలిసి వచ్చాయి.

మనిషి జీవితం యొక్క విశేషణం ఎంత గొప్ప ఐన చివరగా త్యజించడం నలుగురికి పంచడం ప్రకృతి లో మమేకం అవ్వడమే ... అంత ఈశ్వరేచ్ఛ మనం మానవ మాత్రులం, భౌతిక దేహం ఆత్మకు రూపం మాత్రమే , ఆత్మ పరమాత్మ కు చెందినది సృష్టి కార్యానికే ఆ ఆత్మ భూలోకానికి వచ్చి శరీర రూపం తీసుకుంటుంది ఆ తరువాత పరమాత్మ లో నే కలిసిపోతుంది ఇదే సత్యం , సనాతన హైందవ ధర్మం ఆధ్యాత్మిక అర్థం పరమార్థం బోధిస్తుంది , కుంభ మేళ లాంటి మహా లోక కళ్యాణ వేదికలోనే ఇలాంటి సత్యం జ్ఞానం పుట్టాక మూలాలు తెలుస్తుందని అర్థం ఐంది

ఆ రోజు రాత్రి సంగమం లో పుణ్య స్నానం చేసాక తెలియని ఒక మాయ లో ఉన్న నేను తెలియకుండానే 40 కిలో మీటర్ లో మొత్తం ప్రయాగ్ రాజ్ చుట్టూ నడిచాను నాతో అక్కడి మిత్రుడు కూడా తోడు వచ్చాడు , నడుస్తున్న కొద్దీ జీవితం ఏంటో తెలుస్తుంది , ఎదో మాయ శక్తీ అక్కడ నా వెంటే వస్తున్నట్టు నాకు ఎదో చెప్తున్నట్టు ఆలా రాత్రి మొత్తం నడిచాక ఒక గంట విరామం తీసుకోని మళ్ళీ తెల్లవారు జామున సూర్యోదం అవుతున్న వేళలో యమునా నది లో పుణ్య స్నానం చేద్దామని సరస్వతి ఘాట్ కి చేరుకొని అక్కడ తెప్ప పడవ లో బయల్దేరాను , ఒక్క పక్క సూర్యోదం ఒక పక్క శాంతంగా ప్రవహిస్తున్న యమునా నది , నా లాగే సైబీరియా నుండి వలస వచ్చిన పక్షుల సమూహం ఆ నది మీదుగా వెళ్తూ అప్పుడప్పుడు మమ్మల్ని పలకరిస్తూ మేము వేసే దాణా స్వీకరిస్తూ నాకైతే నా వెంటే వస్తూ దారి చూపుతూ స్వాగతం చెప్తున్నాయా అన్న అనుభూతి కి లోనయ్యాను , గంట పడవ ప్రయాణం సంగమం మీదుగా యమునా నదికి చేరుకొని అక్కడ కూడా సూర్య నమస్కారాలతో యమునా నది లో స్నానం ఆచరించాను , నది పూజ జరిపించి అందరు చల్లగా ఉండాలి అని ఆ నదులను వేడుకున్నాను ,హర హర మహాదేవ నన్ను నడిపిస్తున్నాడు కుంభమేళా మొత్తం చూపించాడు

అన్ని వేల కోట్ల జనాల మనో సంకల్పం ఒక్కటే, బీద బిక్కు చిన్న పెద్ద ముసలి ముతక, సాధువులు , బాబా లు , గురువులు , నాగసాధువులు , సన్యాసులు, పరదేశియులు  నడవ లేని వారు ఎంతో మంది కొన్ని కోట్ల మంది ప్రయాగరాజ్ లో ఎటువంటి అసహనానికి అశాంతికి లోనవకుండా ఎవరికీ తోచిన విధంగా వారు నదుల వద్దకు చేరుకొని పుణ్య స్నానాలు చేస్తూ ఉండడం చూస్తుంటే  ఇది ఖచ్చితంగా దైవ కార్యం, ఆ  దైవం ఆ సృష్టి లయకారుడు మహా శివుడు ముందు ఉండి నడిపిస్తున్నాడు , ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ యోగి ఆదిత్య నాథ్ గారి సూచనలు అధికారిక యంత్రాగం అవిశ్రమ పనులు , లక్షలలో పనిచేస్తున్న ఆర్మీ పోలీస్ శ్రామికులు పారిశుద్ధ కార్మికులు కఠోర శ్రమ ఫలితం కుంభ మేళ విజయం . వీరందని నడిపించింది అక్కడే అందరిలో ఉన్న ఆ శివయ్య అశేష భక్త కోటి సంకల్పం మాత్రమే అనడం లో ఏమాత్రం సందేహం లేదు

మనసు అక్కడే మర్చిపోయా శరీరం మాత్రం లండన్ చేరుకుంది , ఆ మధుర అమృత ఆధ్యాత్మిక జ్ఞాపకాలు మాత్రం  నా జీవితం మొత్తం ఎప్పటికి ఒక ముద్రవేసుకొని నా మది అంతరాల్లోఉండి పోతాయి , మూడు తరాలలో ఒక్కరికి మాత్రమే లభించే వరం , 144 ఏళ్లకు వచ్చే అపురూప ఘట్టం దైవ కార్యం లో నేను భాగం అయినందుకు ఎంతో సంతోషం , సంతృప్తి లో అందరు బాగుండాలి కోరుకుంటూ సర్వ్ జన సుఖినో భవంతు , హర హర మహాదేవ , జై కుంభమేళా , జై భారత్ , జై సనాతన , జై హింద్





వంశీ మునిగంటి

# a journey of
# PA Student



Hello! I'm *Rakshitha*,

A current MSc Physician Associate student at the **University of Reading.**
My academic journey began with a BSc in Biomedical Science at **King's College London**, driven by a passion for science and research.

During my undergraduate studies, explored various scientific disciplines, from Molecular Level of Microbiology to the Immunology of Human Diseases. My interest in Immunology led me to choosing my dissertation project, which focussed on understanding the role of certain enzymes within a human cell infected with Influenza A. This five-month project provided invaluable experience working alongside expert lecturers and PhD students.

The transition from an undergraduate to a postgraduate was a well thought process and a valuable learning experience. The exposure from interacting with KCL Alumni and their journey to becoming a Physician Associate, along with the guidance of my personal tutor, played a significant role in shaping my decision to follow this path. Two aspects that encouraged me to take a step into applying for this degree were the work-life balance that Physician Associates have compared to other medical professionals. Secondly their role in the healthcare system, amongst other responsibilities they get more time for patient interaction, which is not always possible in such an environment with a high patient turnover.

In September 2023, I began my Physician Associate training. In the first academic year, the programme offered a blend of lectures, completing my research-focussed dissertation and initial clinical placements at hospital and GP settings, making it particularly challenging to balance my time and manage my scheduling effectively.

Whereas in the second academic year, I have been exposed to a variety of different placements at hospital wards and a GP setting, providing me with lots of opportunities to interact and examine a diverse range of patients from different backgrounds, and present them to senior doctors, all under strict supervision.

Moreover, being given the chance to participate in research audits with senior registrars during my placements has been insightful, as it provided a practical application of research methodologies and helped me enhance my understanding of evidence-based practice. This hands-on experience has been key in building my confidence and translating the theoretical knowledge from lectures into practical, real-world application.

Alongside my academic pursuits, weekend tutoring and Indian Classical Dance have been essential for maintaining my well-being and fostering my growth as a healthcare student. Tutoring for students between years 7-11 has provided me with experience in adapting communication styles to diverse learners, a skill directly applicable to patient interactions. Indian Classical dance, as a consistent hobby, has reinforced discipline and scheduling; in the last two years both have proven to be a vital trait for effective time management in a clinical setting. The integration of clinical practice and research during my training has been both enriching and educational. These opportunities have strengthened my understanding of patient care, enhanced my clinical and diagnostic abilities, and shaped my approach to clinical practice. These two years of my postgraduate degree, have reinforced the importance of continuous learning, with each day providing a new opportunity for professional development.

# 50 వయసు చెబుతోంది...



- పవన్ మద్దికుంట
యు.కె.

వయసు పకపకా నవ్వుతూ గుర్తు చేస్తుంది
మనకు వచ్చేసాయి యాభయ్ (50) ఏళ్ళని !
మనసు చకచకా పరుగులు తీస్తూ చెబుతుంది
నచ్చిన పని చేసుకుంటూ ముందుకు వెళ్ళమని !!
వ్యాయామం తనని నిత్యం అలవాటు చేసుకోమంది
అపుడే ఉంటుంది ఆరోగ్యమైన వొళ్ళని !
నడక తనని వదిలేయక ముందుకు సాగమంది
అపుడే అవుతాయి శక్తి వంతమైన కాళ్ళ ని !!

ఆకుకూరలు చెబుతున్నాయి అన్ని తినమని
అందమైన చూపు ఇంకొంచెం పెంచుకోమని కళ్ళని !!
పప్పు గింజలు అంటున్నాయి ఆస్వాదించమని
చిగురులని శక్తి వంతం చేయమని పళ్ళని !!

రకరకాల పళ్ళు రుచి చూడ మన్నాయి నాలుకను
పెంచుకో మన్నాయి చర్మసౌందర్వపు తళుక్కుని !!
పూటపూటకి చెబుతోంది నీరు తనను తాగాలని
దీంతో తొక్కుతోంది మనసు గోదావరి పరవళ్ళ ని !!

ఈ ప్రకృతి పలకరించి తనతో కాస్త సమయం వెచ్చించమంది
అది ఉత్సాహం ఇస్తుందట మనసుకు తేడాలేకుండ రేయింబవళ్ళని ! !
మన సంస్కృతి ఇంకా చెబుతుంది ధ్యానం చేసుకోమని
అది దూరం చేస్తుందట మనుషుల గందర గోళాన్ని !!



# తెల్లకాగితం

- సూరి
లండన్

మనిషి మనసు
పుట్టినపుడు ఒక తెల్లకాగితం
ప్రపంచం దానిపై పిచ్చి గీతలు గీస్తుంటుంది
నువ్వు అవి తుడిపేసి నీ గీతలు గీస్తుంటావు
ఒకరోజు ఆ గీతలు, నీకు అజ్ఞానపు
మేఘాల్లా కనబడతాయి
నీవు గీయడం మానేస్తావు
సత్యాన్వేషణ మొదలవుతుంది
నీవు జీవించడం తెలుసుకుంటావు
తెల్లకాగితంగా మారడం కోసం
మెల్లమెల్లగా మేఘాలు చెదిరిపోతుంటాయి
కొన్ని కిరణాలు వస్తాయి,
తెల్లకాగితాన్ని వెలుగులో కలిపేయడానికి
అదే **అద్వైతం...**

# The Invisible wall

- సూరి
లండన్

నిన్ను నువ్వే కట్టేసుకుని
విడిపించాలని ఎవరికో ప్రాధేయపడతావు ఏంటి?
సంకెళ్ళు
నువ్వు వేసుకున్న చిక్కుముడులే!
అవరోధాలు
నువ్వు పెట్టుకున్న సరిహద్దులే!
కారాగారాలు
నువ్వు కట్టుకున్న గోడలే!

ఇక్కడ
కులం ఒకగోడ
మతం ఒక గోడ
నమ్మకం ఒక గోడ
బంధం ఒక గోడ
దేశం ఒక గోడ
లోకం ఒక గోడ
వీటన్నింటిని రక్షించే
అహం ఒక గోడ

మనిషికి మనసుకి మధ్య
అహం దూరి
దూరం పెరిగి
గోడలు మొలిచాయి
ఇక్కడ స్వేచ్ఛగా
స్వచ్ఛంగా ఉంది
ప్రాణం ఒక్కటే
ఇంక మిగతాదంతా
అహం అనే ఆటలో
నువ్వు వేసిన వేషాలే

అయిన
పంచభూతాల బిచ్చం రా నువ్వు
ఎందుకురా నీకు
అన్ని రంగుల ముసుగులు?

కష్టం నష్టం
పాపం పుణ్యం
సత్యం నిత్యం
...
అలా అనకు, అలాంటివేమి
నెమరువేయకు

ప్రకృతి పాఠాలు నీకు ఇంకా
అర్థం అవ్వలే అంతే!
ఇలా ఎన్నాళ్ళో!
ఇక్కడ ఉండేది యెన్నేల్లో!!
కానీ ఒకరోజు
తప్పకుండా
నీ నీడ నిన్ను
వెతుక్కుంటూ వస్తుంది
అన్ని గోడలు కుదిపేసి
ముసుగులు అన్నీ తీసేసి
అసలు నువ్వు ఎవరు అని?
అదే **అస్తిత్వ వాస్తవికత**



10 సంవత్సరాల **శ్రీదశ్రీ అలవల**, Brentwood , Essex కు చెందిన సురేంద్రనాథ్ మరియు శైలజ దంపతుల 2 వ కుమార్తె.

శ్రీద శ్రీ అలవల తన పట్టుదల, కృషి, మరియు అద్భుత ప్రతిభతో యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఆమె కల వింబుల్డన్ ఓపెన్‌లో ఆడడం, టెన్నిస్ ప్లేయర్‌గా ఎదగడంతో పాటు శాస్త్రవేత్తగా మారడం. ఈ లక్ష్యాలను చేరుకోవడానికి, ఆమె చిన్ననాటి నుండి తీవ్రంగా శ్రమిస్తూ, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను ప్రదర్శిస్తోంది.

### క్లబ్ స్థాయిలో విజయాలు మరియు వ్యక్తిగత విజయాలు:

Billericay క్లబ్ తరపున అండర్ 9 విభాగంలో క్లబ్‌కు రెండో స్థానం తెచ్చిపెట్టింది.

అండర్ 10 డివిజన్ 1 విభాగంలో ఛాంపియన్‌షిప్ గెలిపించడంలో కీలక పాత్ర పోషించింది. తనకు సంబంధించిన అన్ని సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాలలో విజయం సాధించింది.

అనేక Grade 3, Grade 4, మరియు Grade 5 అండర్ 8, 9,10 ,11 ,12 మరియు Under 14 టోర్నమెంట్లలో ఛాంపియన్‌గా నిలిచింది.

### County స్థాయిలో:

Essex County తరపున బాలికల విభాగంలో Under 10 , Under 11 మరియు Under 12 విభాగాల్లో ప్రాతినిధ్యం వహించింది , అండర్ 10 County దేశవాళీ టోర్నమెంట్లో ఫైనల్స్ కు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించింది.

Lionel Cox టోర్నమెంట్‌లో U10 ఎస్సెక్స్ జట్టుకు తన వయసు విభాగంలో మొదటి స్థానం సాధించడంలో సహాయపడింది.

జాతీయ స్థాయిలో విజయాలు : అండర్ 9 నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో గ్రేడ్ 2 బాక్స్ 2 విభాగంలో గోల్డ్ మెడల్స్ రెండు సార్లు గెలుచుకుంది.

అండర్ 10 Girls Singles విభాగంలో Consolation బహుమతి గెలుచుకుంది.

నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో, బాలికల Under 11 డబుల్స్ విభాగంలో Runner Up ( సిల్వర్ మెడల్) సాధించింది.

### అంతర్జాతీయ స్థాయిలో:

9 ఏళ్ల వయసులో Gendringen ,The Netherlands జరిగిన TEN - PRO Dutch Bowl ఇంటర్నేషనల్లో Under 11 Girls Singles విభాగంలో Bronze Medal గెలుచుకుంది.

ప్రస్తుతం 50% స్కాలర్‌షిప్‌తో Lawn Tennis Association UK ద్వారా గుర్తింపు పొంది మరియు Regional Player Development Centre లో అకాడమిక్ శిక్షణకు ఎంపికై శిక్షణ పొందుతోంది.

ఆమె శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పెంచుకోవడానికి శిక్షణ పొందుతోంది. .

తన ప్రతిభను గుర్తించిన Brentwood Tennis Club , Essex తన Club తరపున Senior మహిళల విభాగంలో ఆడటానికి ఆహ్వానించి అనేక Club లతో ఆడించారు. ఆడిన అన్ని మ్యాచ్ లలో విజయం సాధించినందుకు గాను, అద్భుతమైన ప్రదర్శనకు గుర్తుగా "Player of the Year 2024" అవార్డు అందుకుంది. మరియు Junior Senior Player గా సభ్యత్వం upgrade చేయడం జరిగింది.

### ఇతర క్రీడా మరియు నాయకత్వ నైపుణ్యాలు

తన పాఠశాల తరపున ఫుట్‌బాల్ మరియు నెట్‌బాల్ టోర్నమెంట్లలో పాల్గొని అనేకపతకాలు గెలుచుకుంది.

తన నేతృత్వ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, స్కూల్ కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నికైంది.

తన మేధస్సును, కృషిని నిరూపిస్తూ అత్యంత పోటీ ఉన్న 4 గ్రామర్ స్కూల్స్ లో ప్రవేశం అర్హత పొందింది. Chelmsford Girls Grammar School లో చేరడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఆమె చెస్ ఆడుతుంది, భారతీయ కర్ణాటక సంగీతాన్ని నేర్చుకుంటోంది, మరియు నాట్యంలో ప్రావీణ్యం సాధిస్తోంది.

### ముందు ఉన్న లక్ష్యం:

టెన్నిస్‌లో అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలనే కలతో, కఠినమైన శిక్షణ, పోటీలు, మరియు చదువులను సమర్థంగా నిర్వహిస్తూ శ్రీద శ్రీ అలవల యువ అథ్లెట్లకు నిజమైన స్ఫూర్తిగా నిలుస్తోంది. ఇంకా చాలా దూరం వెళ్లాల్సిన మార్గంలో ఆసక్తి, కృషి, మరియు పట్టుదల ఉంటే ఏ కలలైనా నిజమవుతాయని ఆమె తన ప్రయాణంతో నమ్ముతోంది.

# HUNDRED AND ONE VERSES OF VEMANA



Book Launch




**Mrs Prasanna**'s book was launched in the UK at the Art Centre in Hounslow, London on Rama Navami day.

Councillor Chandra Puvvala Garu released the book and Rajesh Toleti Garu of CP Brown foundation, presided over the function.

**Mrs Prasanna Peri** talked about the relevance of Yogi Vemana's words for both young and old, explained that her book was to bring his wit and wisdom to even people who are familiar with Telugu but comfortable in English. The message resonated with the young Telugu NRIs who are seeking their roots and the rich culture of Telugu.

She signed copies of the book and all the proceeds were donated to the **CP Brown Foundation UK**.

As many would be aware CP Brown contributed immensely to Telugu literature and grammar, and also translated the key works of Vemana from Telugu to English over a hundred years ago.





# TPL

## TAL PREMIER LEAGUE

**2025**

### COMMITTEE'S

**TPL Steering Commttee**


Anita R Nomula


Mr. Satya Peddireddi


Mr. Vasudeva Reddy Mayreddy

**TPL Core Commttee**


Mr. Sharath Putta


Harshavardhan Kagitala


Surya Karthik Pathaneni


Aditya Sanapala

**TPL Advisory Commttee**


Mr. Sanjay Bhiraju


Mr. Sridhar Medichetty


Mr. Ravinder Reddy Gummakonda


Mr. Kiran Kappeta

**TPL Disciplinary Commttee**


Mr. Sharath Jetty


Mr. Sridhar Somisetty


Mr. Vamsee Mohan Singaluri


Mrs. Bharati Kandukuri



# LONDON హైకులు

## లండన్ పికడెల్లీ సర్కస్ బిల్బోర్డు లైట్లు



గ్రీష్మ రాత్రులు
మెరిసే నక్షత్రాలు
మిణుగురులు!

(వేసవి కాలం, రాత్రి సమయం. స్థలం పికడెల్లి సర్కస్. ఇందులో మిణుగురులు వస్తువులు. ఆ చీకటి రాత్రిలో పికెడెల్లీ బిల్బోర్డు లైట్లు మిణుగురులను తలపిస్తూ, నక్షత్రాల్లా మెరుస్తూ కళకళాలాడుతున్నాయి)

## లండన్ అండర్‌గ్రౌండ్ ప్రయాణం



వసంత కాలం
సొరంగం లో సొరంగం
వేగ ప్రయాణం!

(వసంత కాలం, రాత్రి సమయం. స్థలం అండర్ గ్రౌండ్. అందులో రైలు ప్రయాణం వస్తువు. ఆ చీకటిలో లోలోపల ఉన్న సొరంగాలలో ఆ ట్యూబ్ ప్రయాణాలు, ఓ మధురానుభూతులు!)

## లండన్ థేమ్స్ నది



వర్ష వాగులు
కాగితం పడవలు
నదీ అలలు!

(వర్షా కాలం, సాయం సమయం. స్థలం థేమ్స్ నదీ తీరం. అందులో అలలు, ప్రయాణించే పడవలు వస్తువులు. నదీ తీరం నుండి చూస్తే నీటి మీద పడవల ప్రయాణం చిన్నప్పుడు ఆడుకున్న పడవ బోట్లు లాగా ఉంటాయి. ఇక ఆ నదిలో అలలు చేసే అలజడి, ఆ వర్షపు నీరు చేసే సవ్వడి చూడ ముచ్చటగా ఉంటుంది)

## లండన్ సన్న జడివాన



ముసురు సాయం
శిశిరంలో తుషారం
చిత్తడి మయం!

(చలి కాలం, సాయంకాల సమయం. స్థలం లండన్. అందులో చిత్తడి వస్తువు లండన్ లో చిత్తడి వాన సర్వసాధారణం, అలా కురుస్తూనే ఉంటుంది, అది యు కె యొక్క వాతావరణం కు ప్రత్యేకత. )

## లండన్ ఆక్స్‌ఫర్డ స్ట్రీట్ షాపింగ్



వీథిలో జనం
గ్రీష్మంలో కోలాహలం
డబ్బులు మాయం!

(వేసవి కాలం, సాయం సమయం. స్థలం లండన్ ఆక్స్‌ఫర్డ్ స్ట్రీట్. ఆ వీథ బజార్లలో షాపులు, అక్కడకు వచ్చిన వారు వస్తువులు. అక్కడ జనులు చేసే కోలాహలం చూడ ముచ్చటగా ఉంటుంది. అక్కడ షాపుల్లో దొరికేవి కొంటూ పోతే జేబుల లో ఏమీ మిగలవు ఏ మాత్రం, అది సత్యం!)

## లండన్ నాటక ప్రదేశాలు



గ్రీష్మంలో వేడి
పాత్ర సెగల వాఁడి
జనాల నాడి!

(వేసవి కాలం, నాటక ప్రదర్శనలు జరిగే సాయం సమయం. వస్తువు కళాకారులు. నాటకాలకు లండన్ ప్రసిద్ధి. షేక్స్పియర్ లాంటి మహానుభావులు అక్కడ థియేటర్ స్థాపించి నాటక ప్రదర్శనలు జరిగేలా చూసారు. వందల ఏళ్ళ నాటి గొప్ప గొప్ప థియేటర్ లలో ఎందరో కళాకారులను ప్రోత్సహించే పాత్రలతో, జనుల నాడి తెలుసుకొని మరీ అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తారు.)

## లండన్ యూనివర్శిటీ చదువులు



జోరు హుషారు
గ్రీష్మంలో కుర్రకారు
శ్రీవాణి తీరు!

(వేసవి కాలం, చదువులకు వెళ్ళే ఉదయ సమయం. చదువుకోవడానికి వచ్చిన కుర్రకారు వస్తువు. అనేక గొప్ప విద్యాపీఠాలకు లండన్ ప్రసిద్ధి. కుర్రకారు జోరుగా, హుషారుగా చదువుకోవడానికి వెడుతూ లండన్ లో కనపడుతూ ఉంటారు. వేసవి కాలంలో వెలుతురు ఎక్కువ ఉండటం మూలానా మహానగర వాతావరణాన్ని ఆవహించి, ఆస్వాదిస్తుంటారు. ఆ చదువుల తల్లి శ్రీవాణి తీరు చదువులు బోధించడమే కదా! )

## లండన్‌లో ఆకస్మిక వర్షం



శరద్రాత్రులు
తెరలుగా మబ్బులు
ఛత్రధరులు!

(చలి కాలం, రాత్రి సమయం. గొడుగు వస్తువు. అకస్మాత్తుగా మబ్బులు కమ్ముతూ, సన్నటి జడివాన కురవడం లండన్ వాసులకు కొత్తేం కాదు. అలా కురవడం మొదలవ్వ గానే పుట్టగొడుగుల్లా వీధుల్లో గొడుగులతో మనుషులు(ఛత్రధరులు) కనపడుతూ ఉంటాయి. పుట్టగొడుగు ప్రక్కన వెడుతూ ఉన్నట్లు కనపడుతుంది, కానీ మొహాలు కనపడవు, మాటలు మాత్రం వినపడతాయి.)

## లండన్‌లో బకింగ్‌హామ్ ప్యాలెస్



ఓ రాజసౌధం
వేసవిలో సోయగం
నివాస గృహం!

(వేసవి కాలం. పొద్దున్న సమయం. రాజసౌధం వస్తువు. బ్రిటన్ రాజు గారి లండన్ లోని మూడు వందల గదుల ప్యాలేసు వారి నివాస గృహం, అది ఒక సోయగం. వేసవిలో ఆ సౌధంలో కొన్ని గదులు చూడటానికి అనుమతి ఇస్తారు.)

## లండన్ పార్లమెంట్



గ్రీష్మ వేనలి
మేరు బంగారు మేని
ప్రభుత్వ గని!

(వేసవి కాలం. మధ్యాహ్న సమయం. పార్లమెంట్ బిల్డింగ్ వస్తువు. యు కె ప్రభుత్వ పార్లమెంటు వేసవి లో ఆ పొడుగాటి భవనం, మెరిసే బంగారం తో వేనలి (అల్లిన జడ) లాగా థైమ్స్ నదీ తీరంలో అద్భుతంగా కనపడుతుంది.)

## లండన్ బిగ్ బెన్



వేసవి సాయం
మలిసంజ సమయం
కాల యంత్రాంగం!

(వేసవి కాలం. సాయం సంధ్యా సమయం. ఇక్కడ గడియారం వస్తువు. లండన్ లోని బిగ్ బెన్ గడియారం ఓ అద్భుత యంత్రం. అలుపెరగక పనిచేస్తూనే ఉంటుంది. ఆ సంధ్యా సమయంలో వేసవి సూరీడి కిరణాలు పడుతూ థేమ్స్ నదీ తీరాన ఎత్తైన బిగ్ బెన్ గడియారం చాలా చూడ ముచ్చటగా ఉంటుంది. )

## 10 డౌనింగ్ స్ట్రీట్



శీతల చలి
ప్రధాని కి లోఁగిలి
ఇల్లు వాకిలి!

(శీతల కాలం. సాయం సమయం. టెన్ డౌనింగ్ స్ట్రీట్ వస్తువు. లండన్ లోని డౌనింగ్ స్ట్రీట్ లోని పదవ నెంబర్ ఇల్లు యు కె ప్రధానమంత్రి యొక్క నివాసం. లండన్ పర్యాటకులకు దర్శించే ప్రదేశం.)

- కౌండిన్య
రమేష్ కలవల



# TAL CULTURAL CENTRE - TCC

## తాల్ అనుబంధ తెలుగు సంస్కృతి, భాష, నృత్య విభాగాలు













FREEDOM
CIRCLE
MORTGAGE | INSURANCE
CALL US
07523421138
07467431083
Mortgage
Remortgage
Buy-To-Let
Life Insurance
Critical Illness Insurance
Income Protection
Home Insurance
Your home or property may be repossessed if you do not keep up repayments on your mortgage
The Financial Conduct Authority does not regulate some forms of mortgage. Freedom Circle Limited does not charge any fee. We are paid a procuration fee by the lenders. For Mortgages, Freedom Circle Limited can advise from a comprehensive panel of lenders. For Insurance, Freedom Circle Limited can advice from a range of insurers. Freedom Circle Limited is authorised and regulated by the Financial Conduct Authority (Reference 808384). Freedom Circle Limited is a registered company in England and Wales (Registration number 11323478). Freedom Circle Limited trading address is Eaton House, 1 Eaton Road, Coventry CV1 2FJ"


FREEDOM
CIRCLE
CUSTOMISING
Mortgage and Insurance
solutions for you
Mortgage
Remortgage
Buy-To-Let
Life Insurance
Critical Illness Insurance
Income Protection
Home Insurance
Get Smarter Deals by contacting us for a FREE CONSULTATION!
07523421138
07467431083
Your home or property may be repossessed if you do not keep up repayments on your mortgage
The Financial Conduct Authority does not regulate some forms of mortgage. Freedom Circle Limited does not charge any fee. We are paid a procuration fee by the lenders. For Mortgages, Freedom Circle Limited can advise from a comprehensive panel of lenders. For Insurance, Freedom Circle Limited can advice from a range of insurers. Freedom Circle Limited is authorised and regulated by the Financial Conduct Authority (Reference 808384). Freedom Circle Limited is a registered company in England and Wales (Registration number 11323478). Freedom Circle Limited trading address is Eaton House, 1 Eaton Road, Coventry CV1 2FJ


SAKTHI
CASH & CARRY
GROCERIES
Fresh and Healthy
BEST QUALITY
SHOP NOW
Opening Hours
Mon - Sun 9:00 am - 10:00 pm
Call For Delivery Orders
0203 876 7999
Sakthi Cash & Carry
245-247 High Street North
Manor Park, London E12 6SJ
Sakthi Cash & Carry
639-643 Cranbrook Road
Gants Hill London IG2 6SX